అనుదినం... జనస్వరం

ఉమ్మడి ఆదిలాబాద్

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

Happy Doctor's Day

'డాక్టర్స్ డే' ప్రత్యేక సంచిక

16 పేజీలు | సోమవారం 01 జులై 2024 | www.navatelangana.com

సర్కారు వైద్యం..పేదలకు సులభం..!

- నాలుగు జిల్లాల్లోనూ మెడికల్ కళాశాలలు ఏర్పాటు
- ఆదిలాబాద్ సూపర్ స్పెషాలిటీలోనూ ఆధునిక వైద్యం
- పల్లె.. బస్తీ దవాఖానల్లోనూ లభిస్తున్న సేవలు
- ఉమ్మడి జిల్లాలో మెరుగుపడిన మౌళిక వసతులు
- ప్రజాప్రతినిధులు, అధికారుల చొరవతో జిల్లావాసులకు మేలు

వివరాలు 14లో...



నవతెలంగాణ- ఆదిలాబాద్
ప్రాంతీయ ప్రతినిధి

గతంలో "నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు" అనే పేరుండేది..ఇప్పుడా పరిస్థితి మారింది. సర్కారు దవాఖానాల్లోనే మెరుగైన సేవలు లభిస్తాయనే నమ్మకం కుదిరింది. డబ్బులు ఖర్చు చేసుకొని ప్రయివేటు హాస్పిటల్‌లకు వెళ్లే బదులు..ఉచితంగా సేవలు లభించే సర్కార ఆసుపత్రులకే వెళ్లాలని భావిస్తున్నారు. ప్రభుత్వాలు తీసుకొచ్చిన సంస్కరణలు.. ప్రజల్లో కలుగుతున్న చైతన్యం మూలంగా ప్రభుత్వ వైద్యం ప్రజల దరికి చేరుతోంది. ఒకప్పుడు అరకొర డాక్టర్లతో సేవలు లభించగా.. ఇప్పుడా పరిస్థితి మారింది. వివిధ వ్యాధులకు స్పెషలిస్టు వైద్యులు సైతం అందుబాటులోకి వస్తున్నారు. మరోపక్క వైద్య కళాశాలలు సైతం ఏర్పాటుకావడం భవిష్యత్తులో మరింత మెరుగైన సేవలు లభించేందుకు ఆస్కారం ఏర్పడింది. ఒకప్పుడు జ్వరాలతో బాధపడే ఈ జిల్లాలో ప్రస్తుతం ఆ స్థాయి పరిస్థితి కనిపించడం లేదు. జ్వరాలు ప్రబలుతున్నా అధికారులు, వైద్యులు ప్రత్యేక చొరువ తీసుకొని ఎప్పటికప్పుడు నివారణ చర్యలు చేపడుతుండటం ప్రత్యేకత సంతరించుకుంది. సోమవారం డాక్టర్స్ డే సందర్భంగా ఉమ్మడి జిల్లాలో లభిస్తున్న వైద్య సేవలపై నవతెలంగాణ ప్రత్యేక కథనం..

కార్పొరేట్‌కు ధీటుగా సూపర్ స్పెషాలిటీ సేవలు

● అందుబాటులో అధునాతన పరికరాలు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే అతిపెద్ద ఆస్పత్రి సూపర్ స్పెషాలిటీ జిల్లా కేంద్రంలో 2022 సంవత్సరంలో ఏర్పాటైంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో 3.4 ఎకరాల విస్తీర్ణంలో రూ.150 కోట్లతో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణమైంది. ఇందులో రూ.80 కోట్లు భవనాలకు, రూ.70 కోట్లు వైద్య పరికరాలు, ఇతర అవసరాల కోసం వెచ్చించింది. ఈ స్పెషాలిటీలో వివిధ వ్యాధులకు సంబంధించి 240 పడకలు అందుబాటులో ఉన్నాయి. ఇతర రాష్ట్రాలలో ఉన్న కార్పొరేట్ ఆస్పత్రులకు ధీటుగా సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలందిస్తుంది. డాక్టర్స్‌డే సందర్భంగా రిమ్స్ సూపర్ స్పెషాలిటీపై ప్రత్యేక కథనం.

త్వరలో ఏంఆర్ఐ, క్యాథ్ ల్యాబ్, అంజియోగ్రామ్ ప్రారంభం..

ప్రస్తుతం రిమ్స్ సూపర్ స్పెషాలిటీలో 9 రకాల వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. పిడియాక్ట్రిక్, ప్లాస్టిక్ సర్జరీ, కార్డియాలజీ, న్యూరాలజీ, అంకాలజీ, యూరాలజీ, డెర్మటాలజీ, ఈఎన్టీ, సైక్రియాట్రి సేవలు అందుబాటులో ఉన్నాయి. ఇందులో ఎక్కువగా యూరాలజీ, అంకాలజీ, న్యూరాలజీ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకుంటున్నారు. త్వరలో గుండెకు సంబంధించిన క్యాథ్‌ల్యాబ్, అంజియోగ్రామ్, ప్రారంభంకానుంది. రూ.11 కోట్ల 65 లక్షలతో ఏంఆర్ఐ మిషన్ కుడా ఏర్పాటు చేయగా, ఇక ప్రారంభించుకోవడమే మిగిలి ఉంది. సూపర్ స్పెషాలిటీలో రెండు సిటీ స్కాన్‌లు, ఏంఆర్ఐ, టి హాబ్, రేడియాలజీ, మామోగ్రఫీ, కాల్పోస్కోపి, టిఫ స్కాన్, ఫాకో మిషన్, ఎక్స్ రేలు, ఆర్థోకు సంబంధించిన కీళ్ల మార్పిడి జరుగుతుంది.

రూ.24 కోట్లతో రిమ్స్‌లో క్రిటికల్ కేర్..

రిమ్స్‌లో రూ.24.25 కోట్లతో క్రిటికల్ కేర్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నారు. కంప్లికేట్ కేసులు, పాయిజన్, యాక్సిడెంట్, స్నేక్ బైట్ వంటి వాటి కోసం ప్రత్యేక వైద్యులు, టీమ్లు, పరికరాలు అందుబాటులో ఉంటాయి. ప్రస్తుతం నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. 2025 సంవత్సరంలో సేవలు అందుబాటులోకి రానున్నాయి. 14 డయాలసిస్ మెషీన్లను త్వరలో ప్రారంభించనున్నారు. క్రిటికల్ కేర్ భవనాన్ని నిర్మించేందుకు పాత ఫార్మసీని తొలగించారు. దాని స్థానంలో ఓపీ పక్కనున్న వాహనాల పార్కింగ్ స్థలంలో నిర్మించిన షెడ్డులో ఫార్మసీని ప్రారంభించారు. ప్రస్తుతం అక్కడ నుంచే రోగులకు మందులను పంపిణీ చేస్తున్నారు.

సూపర్ స్పెషాలిటీలో రోగులకు అందే ఓపీ సేవల వివరాలు

1	ఈఎన్టీ	సోమవారం నుంచి శనివారం వరకు
2	డెర్మటాలజీ	సోమవారం నుంచి శనివారం వరకు
3	సైక్రియాట్రి	సోమవారం నుంచి శనివారం వరకు
4	యూరాలజీ	మంగళవారం, బుధవారం మాత్రమే
5	న్యూరోసర్జరీ	సోమవారం, బుధవారం మాత్రమే
6	కార్డియాలజీ	మంగళవారం, బుధవారం మాత్రమే
7	అంకాలజీ	సోమవారం, గురువారం మాత్రమే
8	పిడియాక్టిక్ సర్జరీ	మంగళవారం, గురువారం మాత్రమే
9	ప్లాస్టిక్ సర్జరీ	సోమవారం, బుధవారం మాత్రమే

సూపర్ సేవలు వినియోగించుకోవాలి

జైసింగ్ రాథోడ్, రిమ్స్ సూపర్ స్పెషాలిటీ డైరెక్టర్



కార్పొరేట్‌కు ధీటుగా సూపర్ స్పెషాలిటీలో వైద్యం అందుబాటులో ఉంది. రోగులు హైదరాబాద్, నాగ్‌పూర్, యావత్మాల్ వెళ్లే అవసరం లేకుండా ఇక్కడే సూపర్ స్పెషాలిటీలో సేవలను సద్వినియోగం చేసుకోవాలి. దూర ప్రాంతాలకు వెళ్లి డబ్బులు ఖర్చు చేసుకోవద్దు. ఉమ్మడి జిల్లా ప్రజలు వినియోగించుకోవాలి. ఆధునాతన మిషన్‌లు, వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయి. సర్జన్‌లు, సిబ్బంది వైద్యులు అందుబాటులో ఉన్నారు.

పేదలకు వరం రిమ్స్

● వైద్య కళాశాలలో నాణ్యమైన విద్య



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రిమ్స్ పేదలకు వరంగా మారింది. 2008 సంవత్సరంలో 47 ఎకరాల్లో 500 పడకలతో ఏర్పడింది. నాడు 40మంది వైద్యులు ఉండగా, నేడు వారి సంఖ్య 120కు చేరింది. పడకలు నాడు 500 ఉండగా, నేడు వాటి సంఖ్య 700 వరకు చేరుకుంది. ఉమ్మడి జిల్లా ప్రజలే కాకుండా సరిహద్దున ఉన్న మహారాష్ట్ర ప్రజలు కూడా రిమ్స్‌కు వైద్యం కోసం వస్తున్నారు. డాక్టర్స్‌డే పురస్కరించుకుని రిమ్స్‌పై ప్రత్యేక కథనం.

వైద్య కళాశాల ప్రారంభం ఇలా..

రిమ్స్ స్థాపన జరిగినప్పుడే జిల్లా కేంద్రంలో రిమ్స్ వైద్య కళాశాల 2008 సంవత్సరంలో ఏర్పడింది. నేటికి 11 బ్యాచ్‌లు పూర్తిచేసుకుంది. అనుభవజ్ఞులైన అధ్యాపకులతో విద్యార్థులకు విద్య బోధన ఉంటుంది. 100 ఎంబీబీస్ సీట్లతో కళాశాల ప్రారంభమైంది. అప్పుడు పీజీ సీట్లు అందుబాటులో లేవు. 40 మంది ఫ్యాకల్టీ అందుబాటులో ఉండగా, క్రమ క్రమంగా పెరిగారు. ప్రస్తుతం ఎంబీబీస్ సీట్లు 120, పీజీ 72 సీట్లు ఉండగా, 120 మంది అధ్యాపకులతో నాణ్యమైన విద్య అందుతుంది. విద్యార్థులకు హాస్టల్ వసతి సౌకర్యంతో పాటు, ల్యాబ్‌లు, స్పోర్ట్స్, లైబ్రరీ ఇతరత్రా సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. రిమ్స్ వైద్య కళాశాలలో జిల్లాకు చెందిన వారే కాకుండా వేరే రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు కూడా ఇక్కడ విద్యను అభ్యసించి డాక్టర్‌లుగా తయారవుతున్నారు.

కొనసాగుతున్న క్రిటికల్ కేర్ నిర్మాణ పనులు..

రిమ్స్‌లో ఆధునాతన మిషన్‌లు ల్యాబ్‌లు, క్రమక్రమంగా అందుబాటులోకి వచ్చాయి. ఇటీవలే రిమ్స్‌కు రూ.24.25 కోట్లతో క్రిటికల్ కేర్ మంజూరు కాగా, ప్రస్తుతం నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. రిమ్స్‌లో అంబులెన్స్‌లు-2, ఐటీడీఏ అంబులెన్స్‌లు-2, పార్థివదేహ వాహనలు రెండు అందుబాటులో ఉన్నాయి. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఓపి సేవలు అందుబాటులో ఉన్నాయి. ఓపి సేవలు పొందే వారు చిటి తీసుకోవడానికి లైన్లలో నిల్చుండే వారు. ఇప్పుడు క్యూ ఆర్ స్కానర్ అందుబాటులోకి తెచ్చారు. ఫోన్ ద్వారా స్కాన్ చేసి టోకెన్ పొందవచ్చు.

రిమ్స్‌కు ఇంకా కావాల్సినవి..

ప్రస్తుతం రిమ్స్‌లో 20శాతం వైద్యుల కొరత ఉంది. పూర్తిస్థాయిలో వైద్యుల నియామకాలు ప్రభుత్వం చేపట్టాలి. రిమ్స్ నుంచి సూపర్ స్పెషాలిటీకి ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి. రిమ్స్ చుట్టూ మొత్తం భద్రత కోసం కాంపౌండ్ వాల్ నిర్మాణం జరగాలి. రిమ్స్‌లో ఇంటర్నల్ సీసీ రోడ్లు కావాలి. ఇంకా వైద్య కళాశాలకు ఎంబీబీస్ పీజీ సీట్లు పెంచాలి. అయితే వీటి కోసం రిమ్స్ డైరెక్టర్ ప్రతిపాదనలు పెట్టారు. రిమ్స్‌లో చిన్న చిన్న సమస్యలు ఉన్నాయి.

రిమ్స్ సేవలు వినియోగించుకోవాలి

జైసింగ్ రాథోడ్, రిమ్స్ డైరెక్టర్, ఆదిలాబాద్



రిమ్స్‌లో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయి. ప్రజలు ప్రభుత్వాస్పత్రి సేవలను వినియోగించుకోవాలి. రిమ్స్‌కు వచ్చేవారు పరిశుభ్రత పాటించాలి. మన ఆస్పత్రి అనే భావనతో కలిగి ఉండాలి. మెరుగైన వైద్య సేవలను అందించేందుకు కృషి చేస్తున్నాం. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు పలు జాగ్రత్తలు పాటిస్తూ వ్యాధుల బారిన పడకుండా ఉండాలి.



సేవల్లో మేటి..రోగులకు వరం..!

- ఉత్తమ సేవలతో పలు అవార్డులు సొంతం
- ఆదర్శంగా నిలుస్తున్న భీంపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం



ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సేవల్లో మేటిగా నిలుస్తోంది. చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలందిస్తూ అందరి మన్ననలు పొందుతోంది. ఈ పీహెచ్‌సీ అందిస్తున్న సేవలకు గాను పలు అవార్డులు సైతం సొంతం చేసుకుంది. ఇందులో పనిచేసే వైద్యులు, సిబ్బంది సైతం ఉత్తమ ప్రశంసపత్రాలు అందుకున్నారు. క్రమం తప్పకుండా వైద్య సేవలు అందిస్తూ గర్భిణీలతో పాటు సాధారణ వ్యక్తులకు ఆరోగ్య వర ప్రదాయిణిగా మారుతోంది.

నవతెలంగాణ - తాంసి

భీంపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా చుట్టుపక్కల ప్రజలకు వైద్య సేవలందిస్తోంది. గర్భిణీలు, బాలింతలతో పాటు వివిధ రకాల జ్వరాల భారినపడిన వారికి చికిత్సలు అందిస్తూ వారి ఆరోగ్యాన్ని పరిరక్షిస్తోంది. ప్రస్తుత వైద్యులతో పాటు గతంలో ఇక్కడ పనిచేసిన వారు సైతం అత్యుత్తమ సేవలందించడం కారణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి పలు అవార్డులు సైతం సొంతం చేసుకుంది. కిందటేడాది ఎన్‌క్వాస్ అవార్డుతో పాటు 2017 నుంచి ఈ ఏడాది వరకు ప్రతి ఏటా అవార్డు అందుకోవడం విశేషం. ఈ ఆరోగ్య కేంద్రం పరిధిలో ఆరు సబ్ సెంటర్లు ఉండగా వీటి పరిధిలో 38మంది ఆశా కార్యకర్తలు పనిచేస్తున్నారు. ఈ ఆరోగ్య కేంద్రంలో జరిగిన ప్రసవాలకు గుర్తింపుగా రాష్ట్ర స్థాయిలో గుర్తింపు లభించింది. ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎక్కువ శాతం గిరిజనులు నివసిస్తున్నారు. ఇప్పటివరకు దాదాపు 100కు పైగా సాధారణ ప్రసవాలు జరిగాయి. ప్రతివారం ఆరోగ్య ఉప కేంద్రానికి సంబంధించిన గర్భిణీలకు రక్త పరీక్షలతో పాటు స్కానింగ్ తదితర అన్ని రకాల పరీక్షలు నిర్వహిస్తున్నారు. గర్భిణీలు అత్యవసర పరిస్థితులోనూ ఈ పీహెచ్‌సీకి తీసుకొచ్చేందుకు అంబులెన్సు సౌకర్యం కూడా ఉంది.

ఆరోగ్యం పట్ల అవగాహన కల్పిస్తున్నాం

డాక్టర్ నిఖిల్ రాజ్



ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎక్కువ మొత్తంలో గిరిజన గ్రామాలున్నాయి. ప్రతి గ్రామంలో మా సిబ్బంది ఎప్పటికప్పుడు ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు వారికి వైద్య సేవలు లభించేలా చర్యలు తీసుకుంటున్నాం. గర్భిణీలకు ప్రతి వారం అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నాం. వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎప్పటికప్పుడు వివరిస్తున్నాం. అందరి సహకారంతోనే ఆరోగ్య కేంద్రం సేవల్లో మేటిగా రాణిస్తోంది.

ఆరోగ్యపరమైన సూచనలు అందిస్తాం

డాక్టర్ జమీర్ ఖాన్

నవతెలంగాణ-కెరమెరి



నాలుగేండ్లుగా మండల కేంద్రంలో ప్రథమ చికిత్స కేంద్రం ద్వారా సేవలను అందిస్తున్నాం. ప్రమాదాలు జరిగినప్పుడు, అత్యవసర సమయాల్లో రోగులు, క్షతగ్రతులకు ప్రథమ చికిత్స అందించేందుకు సేవా భావంతో పని చేస్తున్నాం. ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండి పేద ప్రజలకు సలహాలు సూచనలు చేస్తున్నాం. ముఖ్యంగా ఇక్కడి ప్రజల ఆహార అలవాట్లపై ఎక్కువగా అవగాహన కల్పించి రోజు వారీగా సరైన పోషక పదార్థాలు తీసుకొనే విధంగా తమ వంతు కృషి చేస్తున్నాం. డాక్టర్ డే సందర్భంగా మండల ప్రజలకు తోటి ఆర్ఎంపీ మిత్రులకు శుభాకాంక్షలు తెలిపారు.

అత్యవసర పరిస్థితుల్లో ప్రథమ చికిత్స

జాదవ్ విఠల్ పిఎంపి

నవతెలంగాణ-కెరమెరి



గ్రామీణ వైద్యులు ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో ప్రథమ చికిత్స అందించడమే కాకుండా పలు సామాజిక సేవా కార్యక్రమంలో సహితం పాల్గొంటున్నారు. దీంతో ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తున్నారు. అలాగే ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రోగులకు డాక్టర్స్ డే సందర్భంగా పండ్లు పంపిణీ చేయడం. గ్రామాల్లో డాక్టర్లతో ఆరోగ్య వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నారు. ఆధునిక వైద్య సేవలు అందించడంలో భాగంగా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారికి స్థానికంగానే నిపుణులతో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా చికిత్స అందిస్తున్నారు.

ప్రథమ చిత్సలు అందించడంలోనే ఆనందం

నవతెలంగాణ-కెరమెరి



అమాయక, నిరుపేద ప్రజలకు ప్రథమ చికిత్స అందించడంలోనే ఆనందం ఉందని ఆర్ఎంపీ అభిజిత్ అన్నారు. డాక్టర్ డే సందర్భంగా తన అభిప్రాయాలను నవతెలంగాణతో పంచుకున్నారు. తమ వద్దకు వచ్చే ప్రజలకు ప్రథమ చికిత్స చేయడంతో పాటు పలు వ్యాధులతో బాధపడుతున్న గ్రామస్తులకు ఉన్నత వైద్యం కోసం పట్టణాలను తీసుకెళ్లి తమకు ఉన్న పరిచయాలతో తక్కువ డబ్బులోనే తగు చికిత్స చేయించి వాళ్లను పూర్తి ఆరోగ్యవంతులుగా చేయడంలోనే ఆనందం ఉంటుందన్నారు. మండల ప్రజలతో కొద్ది రోజుల్లోనే అవినాభావ సంభందం ఏర్పడింది. అనారోగ్యంతో బాధపడుతున్న వారితో ఓర్పుతో వారి అవస్థలు తెలుసుకోవడం సలహాలు సూచనలు చేయడంలో ఎంతో సంతృప్తి ఉందని పేర్కొన్నారు.


SRI FIRST AID CENTRE
Beside Jumma Masjid, NH 44, Neradigonda
Cell : 9441711122
రోగుల ప్రాణాలు కాపాడేందుకు తమ ప్రాణాలను
సైతం పణంగా పెట్టి పని చేస్తున్న వైద్యులకు,
వైద్య సిబ్బంది, ఆరోగ్య సిబ్బందికి,
జిల్లా ప్రజలకు,మిత్రులకు శ్రేయోభిలాషులకు
డాక్టర్స్ డే శుభాకాంక్షలు
Dr. S. SUMAN
Bsc, HSI
Cell: 9441711122



శ్రీ బాలాజీ హాస్పిటల్ & డెంటల్ క్లినిక్
ఇంద్రవెల్లి, జిల్లా ఆదిలాబాద్.
డాక్టర్స్ డే శుభాకాంక్షలు
డా॥ నీతల్ రాథోడ్
B.D.S (Dental Surgeon)
డా॥ సందీప్ రాథోడ్
M.B.B.S (General Physician)


రోగుల ప్రాణాలు కాపాడేందుకు
తమ ప్రాణాలను సైతం
పణంగా పెట్టి పని చేస్తున్న వైద్యులకు,
వైద్య, ఆరోగ్య సిబ్బందికి,
'డాక్టర్స్ డే'
శుభాకాంక్షలు
డా॥ బాదావత్ శ్రీకాంత్
మెడికల్ ఆఫీసర్-పిహెచ్‌సి ఇంద్రవెల్లి
ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం - ఇంద్రవెల్లి



రోగుల ప్రాణాలు కాపాడేందుకు తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి పని చేస్తున్న వైద్యులకు, వైద్య, ఆరోగ్య సిబ్బందికి జిల్లా ప్రజలకు, మిత్రులకు శ్రేయోభిలాషులకు డాక్టర్స్ డే శుభాకాంక్షలు
డా. శిల్ప సందీప్
ఎంబిబిఎస్, డిజివో
డా. సందీప్ ఐత్వార్
ఎంబిబిఎస్, డిఎన్‌బి,
జెనరల్ మెడిసిన్ (ఎండి)
నక్షత్ర హాస్పిటల్
భుక్తాపూర్, ఆదిలాబాద్. ఫోన్ నెంబర్ : 8884170980


రోగుల ప్రాణాలు కాపాడేందుకు
తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి
పని చేస్తున్న వైద్యులకు, వైద్య, ఆరోగ్య సిబ్బందికి
జిల్లా ప్రజలకు, మిత్రులకు శ్రేయోభిలాషులకు
డాక్టర్స్ డే
శుభాకాంక్షలు
డా॥ జాదవ్ వినోద్ కుమార్
మెడికల్ ఆఫీసర్
బస్తీ దవాఖాన - అనుకుంటా, మం॥, జిల్లా ఆదిలాబాద్.


Cell: 94409 77771
డాక్టర్స్ డే శుభాకాంక్షలు
Narsimulu Seepelli
General Secretary
ADIALABAD DISTRICT
TELANGANA RMP / PMP / WELFARE ASSOCIATION
SPOORTHY FIRST AID CENTRE
Shanthi Nagar, Kauser Masjid Road, Opp. Madina Medical,
ADILABAD (T.S.) - 504 001. Help Line : 95025 21972



DR VISHALI'S DIET
AND DENTAL CLINIC
Discover your new self
అదిలాబాద్ జిల్లా వైద్యులకు,
ప్రజలకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు
డాక్టర్స్ డే
శుభాకాంక్షలు
Dr. A. Vishali
B.D.S.
Regd. No.A-3983
Cell No: 98483 12401
Sree Balaji Hospital, Bus Stand Down all Road Adilabad.


ప్రజలకు డాక్టర్లకు, అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
డాక్టర్స్ డే శుభాకాంక్షలు
- డా॥ అప్పాల కావేరి
www.drkaverifoundation.org
Help the needy Ph. No. +91 9441629693
+91 9989979988
KAVERI MEDICAL & GENERAL STORES


జై శ్రీ శ్యామ్
జగదాంబ డయాగ్నోస్టిక్స్ సెంటర్
JAGDAMBA DIAGNOSTIC CENTER
Adilabad. Phone : 096760 17000
Colour Doppler Ultra Sonography X-Ray
'డాక్టర్స్ డే' శుభాకాంక్షలు
Dr. Nilesh K. Agarawal
MBBS, DMRD, MD (Radiology)
USAIM
Consultant Radiologist
డా॥ నిలేష్ కె. అగ్రవాల్
MBBS, DMRD, MD (Radiology)
USAIM
Consultant Radiologist


నిర్మల్ జిల్లా ప్రజలకు, డాక్టర్లకు,మిత్రులకు,
శ్రేయోభిలాషులకు, డాక్టర్స్ 'డే' శుభాకాంక్షలు
(PCNL,URSL,CLT, PCCLT, RIRS (laser)
(Saline TURP)
(TURBT)
Kanika Kidney Care
కనిక కిడ్నీకేర్
యూరాలజీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్
5-6-7/10, డాక్టర్స్ లేన్, తిరుమల థియేటర్ ఎదురుగా, నిర్మల్
సెల్: 7995608434, 08734-242466
డా॥ యం. యుగేష్
M.B.B.S, M.S, M.C.H
RIRS (Laser)
యూరాలజిస్ట్, ఆండ్రాలజిస్ట్,
కిడ్నీస్టోన్ స్పెషలిస్ట్


రోగుల ప్రాణాలు కాపాడేందుకు
తమ ప్రాణాలను సైతం
పణంగా పెట్టి పని చేస్తున్న వైద్యులకు,
వైద్య, ఆరోగ్య సిబ్బందికి,
'డాక్టర్స్ డే'
శుభాకాంక్షలు
Dr. ADE GULAB SINGH
PMP
Vill: Sonala, Mdl Boath,


www.kimshospitals.com
KIMS
HOSPITALS™
Renowned Pulmonologist Available for
Consultation From KIMS Hospitals, Secunderabad.
Dr. Vishal Kumar Chitikeshi
MBBS, MD (JIPMER),
Consultant Pulmonologist
Doctor will be available every
1st & 3rd Saturday for Consultation.
Time: 10 AM to 4 PM
Venue: SV Chest Clinic,
Sri Ganesh Nursing Home,
Opp Darmasagar Cheruvu,
New Bus Stand, NIRMAL.
PFT / Spirometer Available
Are you suffering from these problems?
• Asthma Allergy • Snoring • Pneumonia • Lung cancer
For Appointment:
+91 91779 09682 / 6309 90060


నిర్మల్ జిల్లా ప్రజలకు, డాక్టర్లకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
డాక్టర్స్ 'డే' శుభాకాంక్షలు
Doctors Day
SRINIVASA
DIAGNOSTICS & SPECIALITY LAB
ఫోః08734-242424, సెల్ 9000967009


నిర్మల్ జిల్లా ప్రజలకు, డాక్టర్లకు, అధికారులకు,మిత్రులకు, శ్రేయోభిలాషులకు, డాక్టర్స్ 'డే' శుభాకాంక్షలు
లక్ష్మి కావేరి విజన్
EYE CARE & CONTACT LENS CLINC
Avaliable Services :
1) Phaco Cataract surgery
2) Small Incision cataract surgery (SICS)
3) Pterygium grafting
4) Computerized eye testing daily
5) Reimbursement for Govt employees and Private health insurence
యం. రవి కుమార్ రెడ్డి
M.Sc.,B.Opto,D.O.A.(K.M.C)
Correspondent of
Laxmi Kaveri Vision
కావేరి మెడికల్ & ఆప్టికల్స్
సెల్:9949704028

జులై1 నుండి 31 వరకు 30 పోలీస్ యాక్ట్ 1861 అమలు

నిర్మల్ : జిల్లాలో శాంతిభద్రతల దృష్ట్యా ప్రశాంతతను పెంపొందించేందుకు జులై 1, 2024 నుండి 31 వరకు జిల్లా అంతటా 30 పోలీస్ యాక్ట్ 1861 అమలులో ఉంటుందని ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ 30 పోలీస్ యాక్ట్ 1861 అమలులో ఉన్నందున జిల్లాలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి లేదా పోలీస్ ఉన్నతాధికారుల నుంచి అనుమతి లేకుండా ఎటువంటి పబ్లిక్ మీటింగులు, ఊరేగింపులు, ధర్నాలు జరుపరాదని తెలిపారు. నిషేధిత ఆయుధాలైన కత్తులు, చాకులు, కర్రలు, జెండా కర్రలు, దుడ్డుకర్రలు, తుపాకులు పేలుడు పదార్థాలు, నేరాన్ని పురిగొల్పే ఎటువంటి ఆయుధాలు వాడరాదని వెల్లడించారు. ప్రజలకు ఇబ్బంది, చిరాకు కలిగించేందుకు దారితీసే పబ్లిక్ మీటింగ్‌లు, జనసమూహం పోగవ్వడం నిషేధమని పేర్కొన్నారు. రాళ్ల జమ చేయడం, లౌడ్ స్పీకర్లు, డీజేలు వంటివి ఈ సమయంలో నిషేధమని తెలిపారు. నియమాలు ఎవరైన ఉల్లంఘిస్తే 30 పోలీస్ యాక్ట్ 1861 కింద శిక్షార్హులని పేర్కొన్నారు.

అధ్వానంగా మారిన ఆర్ఎంపి, పీఎంపీల పరిస్థితి

- గ్రామీణ ప్రాంతాల్లో అమోఘమైన సేవలు
- జిల్లాలో వీరిదే ప్రధాన పాత్ర
- ప్రభుత్వ హామీ నెరవేర్చాలని డిమాండ్

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఆర్ఎంపీలు, పీఎంపీలు ఈ పదం ఇప్పటిది కాదు. తెలంగాణ సమాజంలో 50 సంవత్సరాలుగా ప్రజలకు చేరువగా ఉండడంతో పాటు వారి ఆరోగ్య సమస్యలు పరిష్కరించడం అతి తక్కువ ధరలతో ఆరోగ్య సేవలు అందించడం వీరి ప్రత్యేకత. కానీ ప్రస్తుతం వీరి పరిస్థితి అద్వానంగా తయారైంది. పట్టించుకోవాల్సిన ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం, వైద్యాధికారుల వేధింపులు పెరగడంతో ఎన్నో సంవత్సరాల నుండి చేస్తున్న వృత్తిని వదులుకోలేక ప్రభుత్వం నుండి ఎటువంటి హామీ రాకపోవడం సమస్యగా మారింది. ప్రస్తుతం తనిఖీల పేరుతో వైద్య అధికారులు చేస్తున్న వేధింపులతో ఇబ్బందులు పడుతున్నారు.

ఆర్ఎంపీ, పీఎంపీల చరిత్ర

తెలంగాణ సమాజంలో ఆర్ఎంపీల పాత్ర ఎంతో గొప్పది. 50 సంవత్సరాల నుండి సేవలు అందిస్తున్న వీరి సేవలు గుర్తించిన వైయస్సార్ ప్రభుత్వం 2009లో 1273 జీఓ జారీ చేసి కమ్యూనిటీ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసి 104, 108లో వెయ్యి గంటల పాటు శిక్షణ ఇచ్చి ప్రత్యేక సర్టిఫికెట్లు అప్పటి ప్రభుత్వం అందజేసింది. 2017లో అప్పటి ప్రభుత్వం 429 జీఓ జారీ చేయడంతో పాటు ఆర్ఎంపీలకు న్యాయం చేస్తామని ప్రకటించింది అయినప్పటికీ అనేది జరగలేదు. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్ఎంపీల సమస్యల పరిష్కారాన్ని మేనిఫెస్టోలో పెట్టినప్పటికీ ఆ దిశగా చర్యలు తీసుకోకపోగా దాడులు పెరగడంపై వారు ఆందోళన చెందుతున్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో అమోఘమైన సేవలు

ఆర్ఎంపీలు ఈ పేరు గ్రామీణ ప్రాంతంలో తెలియని వారు ఎవరు ఉండరు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వం వైద్యులను అవసరం మేరకు నియమించలేని పరిస్థితుల్లో ఇంటింటికి తిరుగుతూ వైద్యం అందించే ఆర్ఎంపీలు అమోఘమైన సేవలు అందిస్తున్నారు.

జిల్లాలో వీరిదే ప్రధాన పాత్ర

జిల్లాలో వైద్య శాఖలో ఇప్పటికే ఖాళీలు వేధిస్తున్న నేపథ్యంలో ఆర్ఎంపీ, పీఎంపీల పాత్ర చాలా ప్రధానమైనది. ఎక్కువగా గిరిజన ప్రాంతాలు కావడం పేద ప్రజలు ఎక్కువగా ఉండడంతో తక్కువ ఖర్చుతో రోగం తక్కువయ్యే వైద్యం వైపు ప్రజలు చూస్తున్నారు. జిల్లాలో 15 మండలాల్లో దాదాపుగా 500కు పైగా మంది ఆర్ఎంపీ ప్రాక్టీస్ చేస్తున్నారు. జిల్లా వైద్య సేవలో వీరి పాత్ర చాలా ప్రధానమైనది.

ప్రభుత్వం ఇచ్చిన హామీ నెరవేర్చాలని డిమాండ్

2009 నుండి ప్రభుత్వాలు ఆర్ఎంపీ, పీఎంపీ సేవలను గుర్తించి వారికి సర్టిఫికెట్లు ఇవ్వడంతో పాటు వారి ప్రాక్టీస్ చేసుకునే విధంగా సహకరిస్తామని ఎన్నికల వరకు హామీ ఇచ్చి తర్వాత వారి మీద దాడులు పరిపాటిగా మారాయి. గతంలో 2009లో తమ సేవలను అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వమే గుర్తించిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా తమకు మంచి రోజులు వస్తాయని, ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా సమస్యలు పరిష్కరిస్తుందని వేచి చూస్తున్నారు. ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఆర్ఎంపీలకు ప్రభుత్వం గుర్తింపు ఇవ్వాలి

రూప్నర్ రమేశ్, సంఘం జిల్లా నాయకుడు



ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా మాకు న్యాయం చేయాలి. ప్రస్తుతం మెడికల్ కౌన్సిల్లో సభ్యులైన కొంతమంది ఆర్ఎంపీల మీద దాడులు చేయడం బాధాకరం. రాష్ట్రంలో ఆర్ఎంపీలు చేస్తున్న వైద్యంతో ఎంతో మంది ఉపశమనం పొందారు. ఈ విషయాన్ని ప్రభుత్వం గుర్తించి తమకు సర్టిఫికెట్ అందించాలి. ప్రాక్టీస్ చేయడానికి అవకాశం ఇవ్వాలని కోరుతున్నాం.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నవతెలంగాణ-సిర్పూర్(టి)



వర్షాకాలంలో ఎక్కువగా వైరస్, బ్యాక్టీరియాల ద్వారా వ్యాధులు వస్తుంటాయని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పీహెచ్సీ వైద్యురాలు నవత అంటున్నారు. డాక్టర్ డే సందర్భంగా ఆమె నవ తెలంగాణతో మాట్లాడుతూ తాగునీరు, దోమ కాటు వల్ల ఈ సీజన్ ఎక్కువగా వ్యాధులు ప్రబులుతాయన్నారు. దొమకాటు వల్ల మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడువాపు వస్తాయన్నారు. ఇవీ ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచిస్తున్నారు. నీరు నిల్వ ఉండకుండా చూడాలని, దోమతెరలు వాడాలన్నారు. అనారోగ్యాలకు గురైన వెంటనే వైద్యులను సంప్రదించి వారి సూచన మేరకే వైద్యం తీసుకోవాన్నారు. ఇష్టమొచ్చినట్లు మెడికల్ షాపులకు వెళ్లి టాబ్లెట్ తీసుకొని వాడవద్దని సూచించారు. సీజనల్ వ్యాధులను అరికట్టడానికి జిల్లాస్థాయి అధికారుల సూచన మేరకు లోనవెల్లి ప్రాథమిక వైద్య సిబ్బంది రాపిడ్ రెస్పాన్స్ టీం, ఐటీడీఏ ఆధ్వర్యంలో ఎపిడమిక్ టీం ప్రతిరోజు ఒక గ్రామంలో హెల్త్ క్యాంపు నిర్వహిస్తుందన్నారు. సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా అవగాహన కల్పిస్తూ దీనిలో భాగంగా ప్రతి మంగళ, శుక్రవారాల్లో డ్రై డే నిర్వహిస్తూ నీరు నిల్వ ఉండకుండా దోమలు నివారణకు సంబంధించిన అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. మా లోనవెల్లి ప్రాథమిక వైద్యశాలలో మొత్తం 19 మంది వైద సిబ్బందితో పాటు 34 మంది ఆశ వర్కర్లు ఉన్నారని ప్రతిరోజు ప్రతి గ్రామంలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు.

ప్రజాసేవకే అంకితం...

వాంకిడి జడ్పీటీసీ డాక్టర్ అజయ్కుమార్

నవతెలంగాణ-వాంకిడి

మండల ప్రజలకు ప్రజాసేవ చేయడానికి ముందుంటానని వాంకిడి జడ్పీటీసీ డాక్టర్ అజయ్ కుమార్ తెలిపారు. ఇటు వైద్యపరంగా అటు రాజకీయ నాయకుడిగా ప్రజలకు అన్నివేళలో అందుబాటులో ఉంటూ మండల అభివృద్ధితో పాటు పేద ప్రజలకు వైద్యపరంగా సేవలందించడం జరుగుతుందన్నారు. డాక్టర్ డే సందర్భంగా ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. మండలంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, రోడ్లు, మురికి కాలువల నిర్మాణం చేపట్టామని పేర్కొన్నారు. వైద్యపరంగా చాలామంది పేద ప్రజలు దూర ప్రాంతం నుండి వచ్చిన వారికి సేవలందించడం



జరుగుతుందన్నారు. ప్రజల కోసం ఎప్పటికప్పుడు వైద్యం అందిస్తూ మండల అభివృద్ధిలో తనవంతు కృషి చేస్తున్నానన్నారు. ఇప్పటికే చాలామంది నిరుపేదలకు వైద్యపరంగా సేవలందించడం జరిగిందని, నిరుపేదలు ఇప్పుడు వచ్చిన వైద్యం అందించడానికి అన్నివేళలో అందుబాటులో ఉంటానని, నిరుపేదల కోసం తాను అంకితభావంతో వైద్యమందించడానికి కృషి చేస్తానన్నారు. ప్రజలు తమ సేవలను వినియోగించుకోవాలని ఆయన ప్రజలను కోరారు. ఇప్పటికే జడ్పీటీసీగా మండల అభివృద్ధిలో సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడం జరిగిందన్నారు.

పది గ్రామాలకు ఒకే ఆర్ఎంపి

నవతెలంగాణ-కౌటాల

మండలంలోని పది గ్రామాలకు 20 సంవత్సరాల నుంచి ఒకే ఆర్ఎంపీ బొద్దున సత్యనారాయణ సేవలు అందిస్తు ప్రజల మన్నలు పొందుతున్నారు. అత్యవసర సమయంలో రోగులకు ప్రథమ చికిత్సలు అందిస్తూ ప్రాణాలు కాపాడుతూ మంచి పేరును సాధించాడు. మండల కేంద్రంతో పాటు చుట్టూ పక్కల పది గ్రామాలకు ఈయన ఒక్కరే ఆర్ఎంపీ వైద్యుడు అని చెప్పాడంలో ఎలాంటి సందేహం లేదు. ఆయన చేతి వాటం బాగుటుందని ప్రజలు చెబుతున్నారు. డాక్టర్ డే



సందర్భంగా సత్యనారాయణ నవ తెలంగాణతో మాట్లాడారు. పది గ్రామాల ప్రజలకు 20 సంవత్సరాల నుండి ప్రాథమిక వైద్యం అందించి చాలా మంది రోగుల ప్రాణాలు కాపాడినందుకు సంతోషంగా ఉందన్నారు. ఆధునిక వైద్యం మారుమూల గిరిజన గ్రామాలకు అందడం లేదన్నారు. గుట్టలు, వాగులు, వంకలు దాటుతూ సేవతో పేద గిరిజనులకు ప్రథమిక చికిత్సలు అందించానని తెలిపారు. వర్ష కాలంతో పాటు ఇతర వ్యాధులపై వారికి అవగాహన కల్పిస్తు ఆరోగ్య సూత్రలను తెలియజేయడం జరిగిందన్నారు.

పేద ప్రజలకు ఉచిత హెల్త్ క్యాంపు ఏర్పాటు చేశాం

నవతెలంగాణ-కెరమెరి

పేద ప్రజల కోసం ఉచిత హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసి సేవలను అందిస్తున్నామని నదీం దేశ్ముఖ్ తెలిపారు. డాక్టర్ డే సందర్భంగా ఆయన నవతెలంగాణతో ఆయన మాట్లాడారు. రెండేళ్లుగా మండల కేంద్రంలో దేశ్ ముఖ్ ప్రథమ చికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.



గతేడాది మండల ప్రజలకు మా ప్రథమ చికిత్స కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం, జనరల్ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి సుమారు 300మందికి పరీక్షలు నిర్వహించినట్టు పేర్కొన్నారు. అవసరమున్న వారికి మందులు అందించడం జరిగింది. ఈ విధంగా మండల ప్రజలకు సేవలు అందిస్తున్నామని తెలిపారు. 24 గంటలు పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. అన్ని వృత్తుల్లో వైద్య వృత్తి గొప్పదన్నారు. వృత్తికి ఉన్న గొప్పదనాన్ని కాపాడుకుంటూ ప్రజల మన్ననలు పొందడమే మాధ్యేయమన్నారు.

పేద ప్రజలకు వైద్య సేవలు

డా.చోలే సుధాకర్, పీఎంపీ, కెరమెరి

నవతెలంగాణ-కెరమెరి

మండల కేంద్రంలో 17ఏండ్లుగా ఉంటున్నాను. మారుమూల గ్రామాల పేద ప్రజలకు ఎల్లా వేళలా అందుబాటులో ఉంటూ ప్రథమ చికిత్స సేవలు అందిస్తున్నాం. ఈ ప్రాంతంలో ఎక్కువగా నిరక్షరాస్యత ఉంది. ఆహార పదార్థాల విషయంలో ప్రజలకు సరైన అవగాహన లేని కారణంగా తరుచు అనారోగ్యానికి గురై ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. అలాంటి వారికి మాకు తోచిన సలహాలు సూచనలు చేస్తున్నాం. పగలు, రాత్రి తేడా లేకుండా ప్రమాదాల బారిన పడిన వారు మమ్మల్ని సంప్రదించిన్నప్పుడు వారికి తక్షణమే ప్రథమ చికిత్స సేవలు అందిస్తున్నాం. వైద్య



వృత్తి ఎంతో గొప్పనైనదని దానికి మరింత పేరు ప్రఖ్యాతులు తేవడమే లక్ష్యం. తాము అందించే ప్రథమ చికిత్స సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల ప్రజలకు, వైద్యులకు, తోటి ఆర్ఎంపీ, పీఎంపీలకు వైద్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఆదివాసీ ప్రాంతంలో నాణ్యమైన వైద్య సేవలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్



రాష్ట్రంలో ఇతర జిల్లాలతో పోలిస్తే కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రత్యేకమైనది. భిన్న సాంస్కృతి సంప్రదాయాలతో పాటు ఆహారపు అలవాట్లు, ఉంటూ ఆదివాసీ ప్రజలు ఎక్కువగా రోగాల బారిన పడుతుంటారు. వారందరికీ నాణ్యమైన వైద్య సేవలు అతి తక్కువ ధరకు అందిస్తున్నామని చెబుతున్న డాక్టర్ శ్రీనివాస్ 'వైద్య దినోత్సవ' సందర్భంగా నవ తెలంగాణతో అందిస్తున్న వైద్య సేవలు పంచుకున్నారు. ఆదివాసీ ప్రాంతాల్లో అనేకమంది డెలివరీల సమయంలో నాటు వైద్యాన్ని ఆశ్రయిస్తూ ఇబ్బందులు పడుతున్నారు. దాన్ని గుర్తించి నాణ్యమైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో తాను సర్జన్గా, తన భార్య డాక్టర్ కెవి లక్ష్మి గైనకాలజిస్ట్గా పనిచేస్తూ ఆస్పత్రి ప్రారంభించామన్నారు. ఆదివాసులకు అనుకూలంగా అతి తక్కువ ధరలకు సేవలు ఇస్తున్నామని తెలిపారు. వైద్యవృత్తి ఎంతో గొప్పనైనదని దానికి మరింత వన్నె తెచ్చే విధంగా చేయడమే తమ లక్ష్యమన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవలు అందుబాటులోకి తీసుకువస్తావని, తాము తీసుకువచ్చే సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్య సేవలతో పాటు గిరిజనులకు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తు తమ వంతు బాధ్యత నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలోని ప్రజలకు తన తోటి వైద్యులకు వైద్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

మెడికల్ కళాశాలకు సుస్తీ

- వేధిస్తున్న మౌలిక వసతులు, ఖాళీలు
- ప్రభుత్వం స్పందిస్తేనే పరిష్కారం సాధ్యం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాకు ఒక మెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తామని గత ప్రభుత్వం ప్రకటించింది. దానిలో భాగంగా ఆసిఫాబాద్‌కు మెడికల్ కళాశాల ఏర్పాటు చేయడంతో పాటు కళాశాల ప్రారంభానికి ముందే భవన నిర్మాణ ఏర్పాట్లు 75 శాతం పూర్తిచేసి గత ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన మల్లారెడ్డి చేతుల మీదుగా కళాశాల ప్రారంభించింది. అయితే ఇక్కడ వరకు బాగానే ఉన్నప్పటికీ కళాశాలకు కావాల్సిన మౌలిక వసతులు సిబ్బందిని కేటాయించడంలో ప్రభుత్వాలు పెద్దగా శ్రద్ధ చూపకపోయేసరికి మెడికల్ కళాశాల సమస్యలతో సతమతమవుతుంది. కనీస వసతులు కూడా కరవడంతో వేరే రాష్ట్రాల నుండి వచ్చిన విద్యార్థులకు జిల్లాపై ఒక వ్యతిరేకమైన అభిప్రాయం వస్తున్నట్లు తెలుస్తోంది.



ఆసిఫాబాద్‌లోని మెడికల్ కళాశాల

మెడికల్ కళాశాలలో సమస్యల తిష్ట

జిల్లా కేంద్రంలోని అంకుసాపూర్ గ్రామ పరిధిలో ఉన్న మెడికల్ కళాశాలలో సమస్యలు తిష్ట వేసి కూర్చున్నాయి. గత సంవత్సరం 100 మందితో ప్రారంభమైన మెడికల్ కళాశాలలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి ఇతర రాష్ట్రాల నుండి విద్యార్థులు చేరారు. ఎన్నో ఆశలతో చేరిన వీరికి సమస్యలు తప్ప ఏమీ కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం రెండవ సంవత్సరానికి రానున్న కొద్దిరోజుల్లో అడ్మిషన్లు కానుండగా వారి పరిస్థితి ఎలా ఉండబోతుందనేది ప్రశ్నార్థకంగా మారింది.

వేధిస్తున్న మౌలిక వసతులు, ఖాళీలు

మెడికల్ కళాశాలలో 17 మంది ప్రొఫెసర్లు ఉండాల్సి ఉన్న ఒకరు కూడా లేకపోవడం పరిస్థితికి అద్దం పడుతుంది. అవుట్ సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా ఆఫీసు సిబ్బందిని 16 మందిని నియమించిన వారికి కనీసం కార్యాలయ పనులు లేకపోవడంతో ప్రిన్సిపాల్‌కు తలనొప్పిగా మారింది. విద్యార్థులు ఉండడానికి హాస్టల్స్ కూడా సరిగ్గా లేవు. అమ్మాయిలకు మార్కెట్ కమిటీలో, అబ్బాయిలకు పాత డీఆర్డిఓ కార్యాలయంలో తాత్కాలిక వసతి గృహాలు ఏర్పాటు చేసిన వీటిలో సమస్యలు నిత్య కృత్యమయ్యాయి. ఎవరితో చెప్పుకోవాలో తెలియక సమస్యలు వినేవాడు లేక, విన్న పరిష్కారం కాక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే 100 మంది విద్యార్థులు ఉండగా ప్రస్తుత విద్యా సంవత్సరం కౌన్సిలింగ్ తర్వాత 100 మంది మళ్లీ చేరుతారు. ఇప్పటికే సమస్యలు ఉండగా వీరిని ఎలా భరిస్తారనేది పెద్ద ప్రశ్నగా మారింది.

ప్రభుత్వ స్పందిస్తేనే పరిష్కారం సాధ్యం

భవిష్యత్తు ఆరోగ్య తెలంగాణలో వైద్యులు ఎంతో ముఖ్యపాత్ర పోషించాల్సి ఉంటుంది. అటువంటి వైద్యులకు చదువుకునేటప్పుడు ప్రతి విషయాన్ని నేర్పించాల్సి ఉంటుంది. కానీ ఆ నేర్పించే గురువులు లేకపోవడం ఉన్న ఒకరిద్దరిని వైద్యశాఖ వినియోగించుకోవడంతో విద్యార్థుల పరిస్థితి అధ్వానంగా తయారైంది. ప్రభుత్వం స్పందిస్తేనే సమస్యల పరిష్కారం సాధ్యమై విద్యార్థులు బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే అవకాశం ఉంటుంది. మౌలిక వసతులు కల్పించడంతో పాటు ఖాళీలను భర్తీ చేయాలని కోరుతున్నారు.

విద్యార్థులు కోరుకుంటున్న కనీస అంశాలు

మెడికల్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు కళాశాలలో మౌలిక వసతుల పట్ల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులకు వసతి గృహ సౌకర్యాలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రొఫెసర్లను కేటాయించాలని, కార్యాలయ సిబ్బందిని నియమించాలని కోరుతున్నారు. రానున్న రోజుల్లో ప్రాక్టీస్‌కు కావాల్సిన వసతులు కల్పించాలని విన్నవిస్తున్నారు. జిల్లా కేంద్రానికి వచ్చే ప్రొఫెసర్లకు అదనపు అలవెన్స్ చెల్లిస్తే కొంత ప్రొఫెసర్లు రావడానికి సిద్ధపడతారు. ప్రభుత్వం ఈ దిశగా చర్యలు తీసుకోవాలంటున్నారు.

విద్యార్థులకు సమస్య లేకుండా చూడాలి

నాగార్జున చారి, కళాశాల ప్రిన్సిపాల్



ప్రభుత్వం మారుమూల ప్రాంతంలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయం. అయితే కళాశాలకు కావాల్సిన వసతులు కల్పించడంలో ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఇప్పటికే కళాశాలలో ఉన్న వివిధ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాను. రానున్న రోజుల్లో సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆశిస్తున్నాను.

జిల్లాలో పకడ్బందీగా వైద్య సేవలు అందిస్తున్నాం

- జిల్లా వైద్యాధికారి తుకారాం బట్

నవ తెలంగాణ-ఆసిఫాబాద్



ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న మౌలిక వసతుల్లో విద్య ఎంత ప్రధానమైనదో అంతకంటే ప్రధానమైనది వైద్యం. అనునిత్యం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు వారి రోగాలు నయం చేసే విధంగా ప్రయత్నాలు చేస్తూనే, వారి బాగోగులు నిరంతరం పర్యవేక్షించడం వైద్య సిబ్బంది చేసే గొప్ప పని. కరోనా వైరస్ విజృంభించిన సమయంలో వారు చేసే సేవలు వెలకట్టలేనివి అనే విషయం ప్రతి ఒక్కరికి తెలిసిందే. అటువంటి గొప్ప వారి సేవలు స్మరించుకునే ఉద్దేశంతో వారికంటూ ఒక ప్రత్యేకమైన రోజు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కుమురం భీం జిల్లా లాంటి వెనుకబడిన జిల్లాలో ఓవైపు ఖాళీలు, మరోవైపు మౌలిక వసతులు వేధిస్తున్న వేళ వైద్య సేవలు అందించడం అంటే కత్తి మీద సాము లాంటిది. అటువంటి వృత్తిని కూడా చాకచక్యంగా చేస్తూ గిరి పుత్రులకు వైద్య సేవలు అందిస్తున్న జిల్లా వైద్యాధికారి తుకారం బట్ డాక్టర్స్ డే సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడారు. జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు 20, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు 2, పట్టణ ఆరోగ్య కేంద్రాలు 2, ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలు 118 ఉన్నాయని, జిల్లాలో వైద్యాధికారులు 20, స్టాఫ్ నర్సులు 39, ఫార్మసిస్ట్ 3, ల్యాబ్ టెక్నీషియన్ 7 తో పాటు ఆరోగ్య కార్యకర్తలు పర్యవేక్షకులు విస్తరణ అధికారులు సామాజిక ఆరోగ్య అధికారులు మొత్తం కలిపి వందకుపైగా పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. రానున్న వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు సోకకుండా ఇప్పటికే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించామన్నారు. గ్రామాలలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. గిరిజన ప్రాంతాల్లో సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఇంటింటికి సర్వే చేసి రెండు, మూడు సంవత్సరాల నుండి వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి అవసరమైన సేవలు అందిస్తున్నామన్నారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించడంతో పాటు పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకునేలా వారికి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. సబ్ సెంటర్లలో సూపర్‌వైజర్లను ఇన్‌చార్జిలుగా ఉంచడంతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెడికల్ ఆఫీసర్లను నియమించినట్లు వివరించారు. జిల్లాలోని 74 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరల్లో ప్రత్యేక సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. జిల్లాలో పనిచేయడానికి వైద్యాధికారులు కొంత వెనుకడుగు వేస్తున్నారని, వారికి అదనపు మొత్తాలు చెల్లిస్తే సమస్య తీరే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ప్రసవం ప్రభుత్వాస్పత్రిలోనే జరగాలనే లక్ష్యంతో జిల్లా వ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారీగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు గర్భిణీలకు సంబంధించిన రిజిస్టర్లు నిర్వహించేలా ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలను సిద్ధం చేశామన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనితీరు మెరుగుపరచడానికి ఎప్పటికప్పుడు ఆకస్మికంగా తనిఖీ చేస్తున్నానని, ఏదైనా లోపాలు ఉంటే సిబ్బందికి చెప్పి సవరించేలా ప్రయత్నాలు చేస్తున్నట్లు వివరించారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యమన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యుల కొరత వేధిస్తుందని ప్రస్తుతం ఉన్న ఒక్కో వైద్యునిపై అదనపు భారం పడుతుందని దీనితో వారు పని చేయలేకపోతున్నారని తెలిపారు. వైద్యం బాగుంటేనే ఆరోగ్య అభివృద్ధి జరిగి విద్య కూడా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రజాప్రతినిధులు ఆ దిశగా చర్యలు తీసుకొని ఖాళీలు భర్తీ చేయాలని కోరారు. నిరంతరం ప్రజల ఆరోగ్యం కోసం కృషి చేస్తున్న తమకు వారి సహకారం కూడా కావాలన్నారు. పరిస్థితిని అర్థం చేసుకుని వైద్యులకు సహకరించాలన్నారు. జిల్లాలోని వైద్యులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, అధికారులకు వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

పేదలకు నాణ్యమైన వైద్యం

- సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న వైద్య దంపతులు
- డాక్టర్ పృథ్వీరాజ్, డాక్టర్ అఖిలవాణి

నవతెలంగాణ-వాంకిడి



డాక్టర్ పృథ్వీరాజ్



డాక్టర్ అఖిలవాణి

పేదలకు నాణ్యమైన వైద్యం అందించడానికి మండల కేంద్రంలో ప్రయివేట్ ఆస్పత్రి ఏర్పాటు చేసి చికిత్సలు అందిస్తున్నారు వైద్య దంపతులు పృథ్వీరాజ్, అఖిలవాణిలు. డాక్టర్స్ డే సందర్భంగా వారు నవతెలంగాణతో మాట్లాడుతూ మండలంలో చాలామంది నిరుపేదలు ఉన్నారని, దూర ప్రాంతాలకు వెళ్లి ఆర్థిక భారం ఎక్కువ అవుతుందని, నిరుపేదల కోసమే మండల కేంద్రంలో ఆస్పత్రిని ప్రారంభించామన్నారు. 24 గంటలు ప్రజలకు వైద్యమందించడం కోసమే మారుమూల మండలమైన వాంకిడిలో ఆస్పత్రిని ఏర్పాటు చేసి చికిత్సలు అందిస్తున్నామని పేర్కొన్నారు. వర్షాకాలం వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని, ఇబ్బందులు కలిగిన తక్షణమే ఆస్పత్రిలో సంప్రదించాలని సూచించారు. బోదకాల వ్యాధి పట్ల ఎప్పటికప్పుడు డాక్టర్ల సలహాలు, సూచనలు తీసుకోవాలని సూచించారు. మండలంలో అన్ని సదుపాయాలు లేక చంద్రాపూర్, మంచిర్యాల, కాగజ్‌నగర్ మండలాలకు వైద్యం కోసం వెళ్లడం జరుగుతుందని, వారికి అన్ని విధాలుగా అందుబాటులో ఉండడానికి అన్ని సదుపాయాలతో 24 గంటలు వైద్యమందించడం జరుగుతుందన్నారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరుతున్నారు. ప్రజల కోసమే అన్నివేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవ చేయడానికే మారుమూల ప్రాంతంలో ఆస్పత్రిని ప్రారంభించి నిరుపేదలకు సేవ చేయడమే తన లక్ష్యమని పృథ్వీరాజ్ అన్నారు. మహిళలకు మండలకేంద్రంలో మహిళల కోసం ప్రత్యేకంగా వైద్యమందించడానికి వైద్యాధికారి లేకపోవడంతో చాలామంది చికిత్సకు రావడానికి భయపడుతున్నారని డాక్టర్ అఖిలవాణి తెలిపారు. అన్నివేళలో తమను సంప్రదిస్తే చికిత్సలు, పరీక్షలు చేస్తామన్నారు.



ఫార్మాసిస్టులే మెడికల్ షాపులు నడిపించాలి : డ్రగ్ ఇన్‌స్పెక్టర్ చందన

నస్పూర్ : మెడికల్ షాపులలో ఫార్మాసిస్టులు తప్పనిసరిగా ఉండాలని మంచిర్యాల జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ చందన అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడారు. మందుల దుకాణంలో ఫార్మాసిస్ట్ పర్యవేక్షణలో మందులు విక్రయించాలన్నారు. వైద్యుల చీటీ లేకుండా మందులు ఇవ్వకూడదని సూచించారు. కొనుగోలుదారులకు కచ్చితంగా బిల్లు ఇవ్వాలన్నారు. షెడ్యూల్ హెచ్,హెచ్-1 మందులు విక్రయించినప్పుడు కొనుగోలుదారు వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. సొంత వైద్యంతో మందులు వాడే వారికి విక్రయించకూడదని పేర్కొన్నారు.



























నూతన కార్యవర్గాన్ని సన్మానించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-నస్పూర్

తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. వీరిని మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు తన నివాసంలో ఆదివారం సన్మానించారు. టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శిగా కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షులు పెట్టెం లక్ష్మణ్, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి బండి రమేష్, సంయుక్త కార్యదర్శి పానుగంటి సత్తయ్య, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పొగాకు రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పెండ్రి అన్వేష్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా ముస్త్యాల రమేష్, వీస్లావత్ గోపాల్, గోనె స్వామి, ఎండీ లాల నియమితులయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నివేళలా సింగరేణి కార్మిక సమస్యలపై స్పందించి సేవ చేయాలని, అలాగే పార్టీకి అనుగుణంగా పని చేయాలని తెలిపారు. ఎల్లపుడు బీఆర్ఎస్ పార్టీ మీకు అండగా ఉంటుందని తెలిపారు. రాబోయే కాలంలో సింగరేణి ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కలిసి వచ్చే యూనియన్లతో, పార్టీలతో ఉద్యమించాలని పేర్కొన్నారు.





















చిన్నారుల ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలి


- పిల్లల వైద్యనిపుణులు డాక్టర్ తిరుమల్‌రెడ్డి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రస్తుతం వర్షాకాలం నేపథ్యంలో చినుకులు పడటమే ఆలస్యం, పిల్లలకు జలుబు, దగ్గు అంటూ రకరకాల సమస్యలు వస్తాయి. పిల్లల్లో రోగనిరోధక శక్తి తక్కువగా ఉండటం వల్ల ఈ వ్యాధులు త్వరగా వారికి వచ్చేస్తాయి. అందుకే పిల్లల ఆరోగ్యం విషయంలో వర్షాకాలంలో ఎక్కువ జాగ్రత్తలు తీసుకోవాలని ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ పిల్లల వైద్యనిపుణులు డాక్టర్ తిరుమల్‌రెడ్డి సూచించారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. వర్షాకాలంలో పిల్లల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సలహాలు, సూచనలను వివరించారు.

కలుషితం పట్ల అప్రమత్తంగా ఉండాలి..

వర్షాకాలంలో ముఖ్యంగా గాలి, నీరు, ఆహారం, దోమలు, ఈగల ద్వారా చిన్నారులకు వ్యాధులు సోకే అవకాశం ఉంటుంది. గాలి ద్వారా ఫ్లూ వ్యాపిస్తుంది. రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నప్పుడు ఈ ఫ్లూ చిన్నారుల శరీరంలోకి ప్రవేశించి జలుబు, దగ్గు, జ్వరం వచ్చేలా చేస్తుంది. ఇమ్యూనిటీ తక్కువగా ఉండే పిల్లలు ముఖ్యంగా ఏడాది కంటే తక్కువ వయసు ఉండే చిన్నారుల్లో ఫ్లూ త్వరగా ప్రవేశిస్తుంది. వర్షాకాలంలో తాగేనీరు కలుషితమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి కలుషితమైన నీటిని తాగితే చిన్నారులు రోగాల బారిన పడతారు. తినే ఆహారం కలుషితమైనా వ్యాధులు సంక్రమిస్తాయి.



పాస్ట్ ఫుడ్‌కు దూరంగా ఉంచాలి..

రోడ్డు ఇరువైపులా సెంటర్‌లలో అమ్మే ఫాస్ట్ ఫుడ్‌కు పిల్లలను దూరంగా ఉంచాలి. వర్షాకాలంలో రోగనిరోధక శక్తిని పెంచే డ్రైఫ్రూట్స్ వంటి వాటిని ఆహారంలో చేర్చడం మంచి ఫలితాన్ని ఇస్తుంది. వర్షాకాలంలో నీటి ద్వారా సంక్రమించే వ్యాధులు ఉంటాయి. అందువల్ల కాచి చల్లార్చిన నీటినే వాడటం మేలు. వర్షాకాలంలో పిల్లలకు పోషకాహారం అందించాలి. అలాగే తాజాగా వండిన ఆహారాన్ని పెట్టాలి. రోజువారి ఆహారంలో ఆకుకూరలు, డ్రైఫ్రూట్స్, నట్స్, పాలు, గుడ్లు ఉండేలా చూసుకోవాలి.

చేతులు శుభ్రంగా కడుక్కోవాలి..

డైట్ మెయింటెన్ చేయాలని, ఆడుకోవడం సహా రకరకాల పనుల్లో నిమగ్నమయ్యే పిల్లలు ఏది పడితే అది ముట్టుకుంటారు. దీని వల్ల వారి చేతుల్లో బ్యాక్టీరియా, వైరస్‌లతో నిండిపోతాయి. అవి సులభంగా దేహంలో చేరే ప్రమాదం ఉండటం వల్ల పిల్లలకు బయటకు వెళ్లి వచ్చిన ప్రతిసారి కాళ్లు, చేతులు శుభ్రంగా కడుక్కోవడం అలవాటు చేయాలి. వర్షాకాలంలో ఎక్కువగా వచ్చే ఫ్లూ సమస్య నుంచి పిల్లలను కాపాడుకోవడానికి టీకాలు ఇప్పించడం కూడా మర్చిపోవద్దు. పిల్లలకు ఇచ్చే భోజనంలో అన్నం, రొట్టెల లాంటి వాటితో పాటు పండ్లు, ప్రొటీన్ ఎక్కువగా ఉండే పప్పు, నట్స్, మాంసం లాంటివి చేర్చాలి. అలాగే పాల ఉత్పత్తులు కూడా క్రమం తప్పకుండా తీసుకోవాలి. హెల్దీ డైట్ ఇస్తే పిల్లలు అనారోగ్యం బారిన పడకుండా ఉంటారని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

వ్యాధుల నుంచి రక్షణ ఇలా..

వర్షం పడిన తర్వాత చాలా చోట్ల మురికి నీరు పేరుకుపోతుంది. పిల్లలు నీటికి ఎక్కువగా ఆకర్షితులవుతుంటారు. చిన్న పిల్లలు దేనినైనా, ఎక్కడైనా ముట్టుకుని, అదే చేతి వేళ్లను నోటిలో పెట్టుకుంటారు. అటువంటి పరిస్థితిల్లో, వారు అనారోగ్యానికి గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లలను మురికి నీటిలో ఆడుకోనివ్వకుండా చూడాలి. ఇంటి చుట్టూ మురికి నీరు చేరకుండా చూసుకోవాలి. పిల్లలు ఆడుకోవడానికి బయటకు వెళ్లినప్పుడల్లా నిండు చేతుల దుస్తులు ధరించాలి. తద్వారా దోమలు కుట్టవు. బట్టలు తడిస్తే వెంటనే మార్చుకోవాలి. స్విమ్మింగ్ పూల్లో పిల్లలను ఆడుకోనివ్వకూడదు. దీనితో పాటు, పిల్లల నోటిలో వేళు పెట్టకుండా జాగ్రత్త పడాలి. ఇంట్లో లేదా బయట పిల్లలను నీటికి దూరంగా ఉంచాలి. పిల్లలు తడి బట్టలు అస్సలు ధరించకూడదు. పిల్లలకి ఏదైనా సమస్య ఉంటే, అస్సలు అజాగ్రత్తగా వహించకుండా వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.

పేదల వైద్యుడు డాక్టర్ ధనరాజ్

నవతెలంగాణ-ఇంద్రవెల్లి



మండల కేంద్రానికి చెందిన డాక్టర్ ధనరాజ్ పేరు తెలియని వారు ఉండరు. ఆయన 1970లో చిన్న క్లినిక్‌ను ఏర్పాటు చేసి, గత యాభై ఏండ్లుగా ఏజన్సీ వాసులకు తన సేవలను అందిస్తున్నారు. ఆనాడు సైకిల్‌పై తిరుగుతూ మారుమూల గ్రామాల ప్రజలకు వైద్య సేవలను అందిస్తూ, ప్రజల మన్ననలను పొందారు. అంచెలంచెలుగా ఎదిగి తన ఇద్దరు కుమారులను డాక్టర్ వృత్తిలో స్థిర పరిచారు. అత్యవసర సమయములో పాయిజనింగ్, ప్రసూతి, యా క్సిడెంట్ వంటి కేసుల్లో 24 గంటలు తన సేవలను అందిస్తూ వచ్చారు. ఆయన సేవలను గుర్తించిన ప్రభుత్వం 2023 గణతంత్ర దినోత్సవం సందర్భంగా అప్పటి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి, అప్పటి ఎమ్మెల్యే జోగు రామన్నల చేతుల మీదుగా ఉత్తమ డాక్టరుగా అవార్డును అందుకున్నారు. ప్రస్తుతం తాను గైనకాలజీ వైద్యురాలుతో ఏజన్సీ వాసులకు సేవలను అందించాలనే అంతిమ లక్ష్యమని అన్నారు.

ప్రజలకు మరిన్ని ఆరోగ్య సేవలు అందిస్తా..

నవతెలంగాణ-బోథ్



ప్రజలకు అన్ని విధాల ఆరోగ్య సేవలు అందిస్తానని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ నవీన్‌రెడ్డి అన్నారు. డాక్టర్ డే సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడారు. గతంలో లేని విధంగా ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తామని తెలిపారు. మండలంలోని సొనాల పీహెచ్‌సీ ఆస్పత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్నామని అన్నారు. మండలంలోని 33 గ్రామపంచాయతీలకు ఒకే ఒక్క పీహెచ్‌సీ ఉందన్నారు. మండలంలోని 55వేల జనాభా ఉందన్నారు. ఆయా గ్రామాలకు చెందిన 11 ప్రాథమిక ఉప ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయన్నారు. రోగులకు అవసరాల నిమిత్తం 20 మంది ఏఎన్‌ఎంలు ఉన్నారని తెలిపారు. ఆస్పత్రిలో స్టాఫ్ నర్స్ ఒకరు, ల్యాబ్ టెక్నీషియన్ ఒకరు, ఫార్మసిస్ట్ ఒకరు, ఎంఎల్‌హెచ్‌పీ ఐదుగురు, సూపర్‌వైజర్‌లు ముగ్గురు, పీహెచ్ఓ ఒక్కరు, హెల్త్ అసిస్టెంట్లు ఐదుగురు అందుబాటులో ఉన్నారని తెలిపారు. గర్భిణుల కొరకు 102 వాహనాన్ని అందుబాటులో ఉందన్నారు.

వర్షాకాలం.. జాగ్రత్త అవసరం..

- డాక్టర్ సాహిత్య జవ్వాజి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

వేసవిలో ఎండలతో ఇబ్బంది పడిన ప్రజలు తొలకరి వర్షాలతో ఉపశమనం పొందుతారు. వర్షాకాలం ఎంత ఆహ్లాదాన్నిస్తుందో అంతే ప్రమాదకరం కూడా ఉంటుంది. వర్షాకాలంలో తగిన జాగ్రత్తలు పాటించకపోతే రోగాలు దాడి చేస్తాయి. మలేరియా, టైఫాయిడ్, కలరా, డెంగ్యూ, వంటి సీజనల్ వ్యాధులు వేధిస్తాయి. ఈ సీజన్‌లో పిల్లల నుంచి పెద్దల వరకూ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన పెంచుకోవాలని డాక్టర్ సాహిత్య జవ్వాజి తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్స్ డే సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడారు. సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సలహాలు, సూచనలను వివరించారు.

ముందస్తుగా అప్రమత్తంగా ఉండాలి..

వర్షాకాలంలో ప్రారంభమైన నేపథ్యంలో వ్యాధులు ఎక్కువగా తాగే నీరు, ఆహారం, దోమల ద్వారా వ్యాప్తి చెందుతాయి. వాటిని నుంచి వ్యాదులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. వర్షాకాలం వ్యాధులు రాకుండా ముందస్తుగా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. సాధారణంగా జలుబు, దగ్గు నుంచి టైపాయిడ్, డెంగ్యూ, హెపోటిక్స్ వ్యాధి కూడా వీటి ద్వారానే వస్తుంది. ఈ కొలి అనే బ్యాక్టీరియా ఫుడ్ పాయిజన్‌కు కారణమవుతుంది. వర్షాకాలంలో పరిశుభ్రమైన నీరు తాగాలి. కాచి చల్లార్చిన రాగి బిందెలో నిల్వ ఉన్న తాగితే మరింత మేలు. వర్షాకాలంలో బయట ఫాస్ట్ ఫుడ్ తినకుండా దూరంగా ఉండాలి. ఫాస్ట్ ఫుడ్‌తో, అపరిశుభ్రమైన నీరు తాగడంతో హానికరమైన టైఫాయిడ్, హెపోటిక్స్ వ్యాధులు వ్యాపిస్తాయి. ప్రతి రోజు చేతులు పరిశుభ్రంగా కడుక్కోవాలి. కాచి చల్లార్చిన నీటిని తాగాలి. తుమ్మినప్పుడు లేదా దగ్గినప్పుడు చేతి లేదా చేతి రుమాలును అడ్డుగా పెట్టుకోవాలి. ఎక్కువ ప్రజలు ఉన్న ప్రదేశాల్లో వైరల్ ఇన్ఫెక్షన్ రాకుండా దూరంగా ఉండాలి. దోమలు కుట్టకుండా ఇంట్లో దోమతెరలు వాడాలి. పూర్తిగా మనిషిని కప్పబడి ఉన్న బట్టలను ధరించాలి. చుట్టుపక్కల ప్రాంతాల్లో తొట్లేలలో, పాత టైర్లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. రోగ నిరోధక శక్తి కోసం పండ్లను తినాలి. జామ, సపోట, నేరేడు పండ్లు వంటి వాటిని తినాలి. కనీసం రోజుకు 8 నుంచి 10 గ్లాసుల నీటిని తాగాలి. వర్షంలో తడవకుండా, గొడుగును వాడాలని అన్నారు.



వైరల్ ఫీవర్ రావడానికి కారణం..

వైరల్ ఫీవర్ గాలి ద్వారా ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందుతుంది. కొన్నిసార్లు శ్వాస నాళాల ద్వారా కూడా వ్యాపిస్తుంది. కలుషిత నీరు, ఆహారం తీసుకున్నప్పుడు కూడా వైరల్ ఫీవర్స్ విజృంభిస్తాయి. చల్లదనం తీవ్రత పెరగడంతో రక్త నాళాలు ముసుకుపోతాయి. దీంతో రక్త సరఫరా నెమ్మదిస్తుంది. రక్తంలో ఉండే తెల్ల రక్త కణాలు సంఖ్య క్రమంగా తగ్గడంతో శరీరంలో వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోతుంది. ఇన్‌ఫెక్షన్లు, జ్వరాలు, పిల్లల్లో చాలా త్వరగా వ్యాప్తి చెందే అవకాశమున్నందున జాగ్రత్తగా చూసుకోవాలి.

డెంగ్యూ పట్ల అప్రమత్తత అవసరం..

డెంగ్యూ వ్యాధిని ఒక్కొక్కరు ఒక్కో విధంగా అనుభవిస్తారు. లక్షణాలు కనిపించినప్పుడు, అవి సాధారణంగా సోకిన దోమ ద్వారా కుట్టిన నాలుగు నుంచి పది రోజుల తర్వాత ప్రారంభమవుతాయి. డెంగ్యూ జ్వరం 104 డిగ్రీల ఫారెన్ హీట్ (40సి) అధిక జ్వరానికి దారితీయవచ్చు. డెంగ్యూ వైరస్ బారిన పడిన తర్వాత, లక్షణాలు కనిపించడానికి సాధారణంగా నాలుగు నుండి ఏడు రోజులు పడుతుంది. డెంగ్యూ వ్యాధి లక్షణాలు కనిపించినప్పుడు ఎక్కువగా నీటిని తీసుకోవాలి బొప్పాయి పండ్లను తీసుకోవాలి. చిగుళ్ల నుంచి రక్తం కారడం, ఒంటి మీద ఎర్ర మచ్చలు, వాంతులు విరోచనలు రావడం ఇలాంటి లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా వెంటనే వైద్యున్ని సంప్రదించాలని డాక్టర్ సూచించారు.

అందుబాటులోకి మరిన్ని సేవలు

- బోథ్ సివిల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవీంద్ర ప్రసాద్

నవతెలంగాణ-బోథ్

బోథ్ ఏరియా సివిల్ ఆస్పత్రిలో మరిన్ని వైద్య సేవలు అందుబాటులో వచ్చాయని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవీంద్ర ప్రసాద్ అన్నారు. డాక్టర్ డే సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడారు. గతంలో లేని విధంగా ఇప్పటివరకు ఆస్పత్రిలో 320 కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహించి, 1030 మందికి ఆరోగ్య శ్రీ చికిత్సలు చేయించామని తెలిపారు. గతంలో గర్భిణులు నిర్మల్, ఆదిలాబాద్‌కు వెళ్లే వారని ఇప్పుడు ప్రభుత్వాస్పత్రిలోనే స్కానింగ్ సౌకర్యం అందుబాటులో ఉందని తెలిపారు. ఆస్పత్రిలో అన్ని సౌకర్యాలు ఉండటంతో దూర భారం తగ్గిందని అన్నారు. అలాగే రూ.46 లక్షలతో ఆధునాతన మార్చురీతో పాటు అదనపు భవనాన్ని నిర్మించి, పూర్తి చేశామన్నారు. అన్ని వైద్య సేవలతో పాటు ప్రజలకు ఆరోగ్య పరిస్థితులపై ప్రత్యేక గైనకాలజిస్టు డాక్టర్లను నియమించామని తెలిపారు.

అత్యవసర పరిస్థితుల్లో రిమ్స్‌కు వెళ్లాల్సిన పరిస్థితి ఉంది...

గత ప్రభుత్వం నూతన భవన నిర్మాణానికి రూ.10.50 కోట్ల నిధులు మంజూరు చేసింది. ఎనిమిది నెలలుగా పనులు మధ్యలోనే ఆగిపోయాయి. దీంతో అత్యవసర పరిస్థితుల్లో మళ్లీ రిమ్స్‌కు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. నూతన ఆస్పత్రి నిర్మిస్తే అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయి.



మాతా.. శిశు ఆరోగ్యానికి భరోసా..!

నవతెలంగాణ-మంచిర్యాల

కాన్పు అంటేనే మహిళకు పునర్జన్మ లాంటిది. పుట్టిన శిశువు ఆరోగ్యంగా ఉండాలని తల్లితో పాటు కుటుంబ సభ్యులు కోరుకుంటారు. గర్భిణీ స్త్రీల కోరికలకు అనుగుణంగా ఏర్పడినవే మాత శిశు ఆరోగ్య కేంద్రాలు, మంచిర్యాలలో ఏర్పాటైన మాత శిశు ఆరోగ్య కేంద్రంతో జిల్లా ప్రజలకు మెరుగైన సేవలు అందుతున్నాయి. గతంలో ప్రభుత్వ దవఖాన అంటేనే భయపడిన జనాలు ఇపుడు అదే వైద్యశాలకు బారులు తీరుతున్నారు. అక్కడున్న వైద్యులు రోజుకు 20 నుండి 30 వరకు డెలివరిలు చేసి అందరి మన్ననాలు పొందుతున్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో సురక్షితమై ప్రసవానికి భరోసా

గర్భిణి ప్రసవించి శిశువుకు జన్మను ఇచ్చిందంటే ఆ మహిళ మరో జన్మ ఎత్తినట్లే. అలాంటి గర్భిణీస్త్రీలకు భరోసా ఇస్తున్నాయి మాత శిశు ఆరోగ్య కేంద్రాలు. ప్రస్తుత రోజుల్లో ప్రసవం అవడం అనేది ఎంతో ఖర్చుతో కూడుకున్నది. ప్రయివేట్ హాస్పిటల్స్‌కు వెళ్ళితే రూ.వేల కర్చు అవుతోంది. ప్యాకేజీల పేరిటా అడ్డగోలుగా దండుకుంటారు. సాధారణంగా ఒక్క డెలివరీకి రూ.50 వేలు, అంతకు మించి డబ్బులు వసులు చేస్తుంటారు. సగటు మహిళా గర్భం దాల్చిన నుండి డెలివరీ వరకు ప్రయివేట్ హాస్పిటల్‌లో సంప్రదిస్తే ప్రతి నెల మందులు, రక్త, మూత్ర పరీక్షలు, పెద్ద స్కాన్‌ల పేరుతో సుమారు రూ.లక్ష వరకు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అందుకే ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో సాధారణ ప్రజలకు ప్రసవం అనేది పెద్ద సమస్యగా మారింది.

నార్మల్ డెలివరీకే ప్రాధాన్యత

ప్రభుత్వం ప్రతి జిల్లాకు ఒక మాత శిశు ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ప్రభుత్వ దవాఖానలో ప్రసవాలు ప్రోత్సహించేలా చర్యలు తీసుకుంటోంది. రూ.కోట్లాతో మాత శిశు ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేసి ప్రతి జిల్లాలో మాత శిశు కేంద్రలను సకల హంగులతో తీర్చిదిద్దారు. అధునాతన మైన పరికరాలు, అనుభవజ్ఞులు అయిన వైద్యులు

● ఎంసీహెచ్‌లో మెరుగైన వైద్య సేవలు ● పైసా ఖర్చు లేకుండా ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవం
● నార్మల్ డెలివరీలకు మొదటి ప్రాధాన్యత





అందుబాటులో ఉన్నారు. మంచిర్యాల మాత శిశు కేంద్రం గత మూడు నెలల వ్యవధిలో 648 నార్మల్ డెలివరీలు, 400 వరకు సిజేరియన్ సర్జరీలతో కూడిన కాన్పులు అయ్యాయి.

నవజాత శిశువు సంరక్షణ

అప్పుడే జన్మించిన నవజాత శుశివుల సంరక్షణ కోసం ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేస్తున్నారు. పుట్టిన పిల్లలను పరీక్షించేందకు చిన్న పిల్లల డాక్టర్‌లు, అత్యవసర సమయాల్లో ఉపయోగించే వెంటిలేటర్‌లు అందుబాటులో ఉన్నాయి. నవ జాత శిశువుల ఆరోగ్య సమస్యలు అంచనా వేసేందుకు ప్రత్యేకమైన పరీక్షలు అందుబాటులో ఉన్నాయి. పుట్టిన వెంటనే శిశువును బయట హాస్పిటల్‌కు వెళ్లి చూపెట్టే పని లేకుండా తల్లి బిడ్డ ఒక్కే చోట ఆరోగ్యంగా ఉండే అవకాశం కేవలం ఒక మాత శిశు ఆరోగ్య కేంద్రంలోనే ఉంది. ఆపరేషన్ ద్వారా ప్రసవించిన బాలింతకు దాదాపు మూడు నెలల పాటు విశ్రాంతి తీసుకోవాల్సి ఉంటుంది. పుట్టిన బిడ్డకు వెంటనే పాలు ఇచ్చే అవకాశం కూడా ఉండదు. గర్భిణీకి ఉమ్మనీరు తక్కువగా ఉండడం, కడుపులో బిడ్డ ఉమ్మనీరు మింగడం, లేక బిడ్డ కడుపులో బొడ్డును మెడకు చుట్టుకొని ఉండడం లాంటి సందర్భాల్లోనే ఆపరేషన్‌లు చేస్తున్నారు. గర్భిణీ ఆరోగ్య పరిస్థితిని బట్టి నార్మల్ డెలివరీకి ప్రోత్సహిస్తున్నామని చెప్తున్నారు.



ప్రయివేటుకు ధీటుగా వైద్య సేవలు

హరీష్చంద్ర రెడ్డి, సూపరిండెంట్, మాత శిశు ఆరోగ్య కేంద్రం.

ప్రభుత్వ ఆస్పత్రులంటే సరైన వైద్యం అందదు.. డాక్టర్లు పట్టించుకోరు అనే అపోహ చాలా మందిలో ఉంది. అటువంటి అపోహ పోగొట్టి నాణ్యమైన వైద్యం అందించడానికి వైద్యులు ఎంతో కృషి చేస్తున్నారు. ప్రసవాల విషయంలో మహిళలు ఎక్కువగా ఇబ్బంది పడుతుంటారు. చాలా మంది మెరుగైన వైద్య కోసం ప్రయివేటు ఆస్పత్రులవైపు చూస్తుంటారు. ఇందుకు భిన్నంగా జిల్లాలో గల మాత శిశు ఆరోగ్య కేంద్రంలో ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఇందుకు వైద్యుల కృషి, అధికారుల అవగాహన కార్యక్రమాలే కారణం. మాత శిశు ఆరోగ్య కేంద్రంలో రూపాయి ఖర్చు లేకుండా ప్రయివేటు ఆస్పత్రికి దీటుగా వైద్య సేవలు అందిస్తున్నాం. పేరు నమోదు చేసుకున్నప్పటి నుండి డెలివరీ అయ్యి ఇంటికి వెళ్లే వరకు పోను రాను వాహన సౌకర్యాన్ని కూడా కల్పిస్తున్నాం. నవ జాతాశిశువులకు కూడా మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నాం. ప్రయివేట్ హాస్పిటల్స్‌కు పోయి రూ.లక్షల్లోకార్చు చేసి డెలివరీలు అయ్యే కంటే మాత శిశు ఆరోగ్య కేంద్రంలో రూపాయి ఖర్చు లేకుండా డెలివరీ అయ్యి ప్రభుత్వం అందించే సేవలను వినియోగించుకోవడం మేలు.

మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాం

● జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. ధన్‌రాజ్

నవతెలంగాణ-నిర్మల్

జిల్లా ప్రజలకు సురక్షితమైన, మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి(డీఎంహెచ్‌ఓ) డాక్టర్ ధనరాజ్ అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా 16 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 03 సామాజిక ఆరోగ్య కేంద్రాలు, 01 జనరల్ ఆస్పత్రి, 01 ప్రాంతీయ ఆస్పత్రి, 01 పట్టణ ఆరోగ్య కేంద్రాం, 03 బస్తీ దవాఖానాలు, 106 ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వైద్య అధికారులు, సామాజిక ఆరోగ్య అధికారులు, పబ్లిక్ హెల్త్ నర్స్, స్టాప్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసిస్టులు, ఇలా ఆరోగ్య అధికార సిబ్బందిలు 559 మంది ఉన్నారు. ఇంకా 32 పోస్టులు ఖాళీ ఉన్నాయని తెలిపారు. వాటిని త్వరలోనే భర్తీ చేస్తామని వెల్లడించారు. ప్రస్తుతమున్న ఆసుపత్రులు కొన్ని సొంత భవనాల్లో ఉండగా, మరికొన్ని ప్రయివేటు అద్దె భవనాల్లో ఉన్నాయని, సొంతభవనాలకే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని వెల్లడించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద జిల్లాలో 08 ప్రయివేట్ ఆస్పత్రిలలో, 06 ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలు అందిస్తున్నామని తెలిపారు.

మహిళలకు ప్రత్యేక వైద్య సేవలు

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పునస్కరించుకొని బాలింతలకు మరింత మెరుగైన ఆరోగ్య సేవలు అందించడానికి 'అమ్మ కోసం' అనే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు 621 బాలింతలకు సేవలందించడం జరిగిందని తెలిపారు. రక్తహీనతతో కారణంగా సంభవించే మాతత్వ మరణాలను అరికట్టేందుకు ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు, జిల్లాలో 'ఆనీమీయా సే నిర్మల్ ముక్తి' కార్యక్రమాన్నికి శ్రీకారం చుట్టామని తెలిపారు. గర్భిణీలలో రక్తహీనతను నివారించడానికి



పోషకాహార కిట్లను పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. ఇప్పటి వరకు 8337 న్యూట్రిషన్ ఇట్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో గ్రామ గ్రామాన అంటువ్యాధి ప్రభలకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొనాఉ. పాము కాటు, కుక్క కాటుకు, సంబంధించిన మందులన్నీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉంచామని తెలిపారు. సంక్రమిక వ్యాధుల నివారణకు జిల్లా వ్యాప్తంగా 3,65,436 మందికి పరీక్షలు నిర్వహించామని, అందులో 72,453 మందికి రక్తపోటు, 38,301 మందికి మధుమేహం వ్యాధులు గుర్తించి వారికి చికిత్సలు చేస్తున్నట్లు వెల్లడించారు. గత ఏడాది 67 డెంగ్యూ కేసులు నమోదయ్యాయని, ప్రస్తుత ఏడాది కేసులు నమోదు కాలేదని తెలిపారు. వ్యాధి ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని, అలాగే చికిత్సకు సంబంధించిన అన్ని రకాల ఔషధాలు ఉన్నాయని తెలిపారు. ఈ ఏడాది 549 క్షయ వ్యాధి కేసులను గుర్తించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఏప్రిల్ 2023 నుంచి మార్చి 2024 వరకు 87 కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్స అందించడం జరుగుతుందని తెలిపారు. 0 నుండి 05 సంవత్సరాల వయసున్న పిల్లలందరికీ పన్నెండు ప్రాణాంతక వ్యాధుల నుండి రక్షణ కల్పించడానికి వ్యాధి నిరోధక టీకాలను నిరంతరంగా అందించడం జరుగుతుందని ప్రస్తుతం మార్చి 2024 వరకు 14, 095 మంది పిల్లలకు టీకాలు ఇవ్వడం జరిగిందని వెల్లడించారు.

ఉత్తమ ఆరోగ్య కేంద్రాలు

జాతీయ ఆరోగ్య మిషన్ కింద జిల్లాలో జాతీయ నాణ్యత ప్రమాణాల ధ్రువీకరణ పత్రాన్ని జిల్లాలో దిలావర్‌పూర్ మండలం, ముజ్గి, దస్తురాబాద్ ప్రాథమిక కేంద్రాలు ఎంపికయ్యాయని, అలాగే సోన్ మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రెండవసారి ఎంపికైందని తెలిపారు. అలాగే కాయకల్ప అవార్డులకు జిల్లాలోని దిలావర్పూర్, జిల్లా కేంద్రంలోని బంగల్ పెట్ ఆరోగ్య కేంద్రాలు మొదటి స్థానంలో పొందాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలకు సాధారణ ప్రసవాలకు ప్రోత్సహిస్తున్నామని, దీనికోసం అన్ని విధాల చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు.

ఆస్పత్రులల్లో ఆకస్మిక తనిఖీలు

ఎప్పటికప్పుడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అలాగే ప్రయివేటు ఆస్పత్రులను ఆకస్మికంగా తనిఖీలు చేస్తున్నామని తెలిపారు. అనుమతి లేని ప్రయివేట్ ఆస్పత్రులకు నోటీసులు జారీ చేసి తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలోని ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని తెలిపారు.

సేవా దృక్పథంతో ముందుకు

డా.దుర్గం వినోద్, జనరల్ ఫిజీషియన్, శ్రీహర హాస్పిటల్

నవతెలంగాణ-మంచిర్యాల



వైద్యులు సేవ దృక్పథంతో ముందుకు సాగలని డాక్టర్ దుర్గం వినోద్ అన్నారు డాక్టర్స్ డే సందర్భంగ నవ తెలంగాణతో మాట్లాడుతూ మంచిర్యాలలో మెరుగైన వైద్య సేవలు జిల్లా ప్రజలకు అందించాలని శ్రీహర హాస్పిటల్‌ను ప్రారంబించమన్నారు. వైద్యాన్ని సేవ దక్పథంతో చూడలని రిఫర్ వ్యవస్థకు వ్యతిరేకంగా హాస్పిటల్ సిబ్బంది పని చేస్తుంది. పేద ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగ పెట్టుకొని, రిఫర్‌లు ఇస్తూ హాస్పిటల్‌కు వచ్చే రోగులపై డబ్బుల భారం వేయడం లేదన్నారు. ఏదైనా సేవ దృక్పథంతో పని చేసి జనాల్లోకి వెళ్లాలన్న ఆలోచనలతో సేవలు అందిస్తున్నామన్నారు. అందుకే ప్రతి గ్రామాల్లో ఉచితంగా క్యాంప్‌లు ఏర్పాటుచేసి జనాల్లోకి వెళ్తున్నాం.

నవజాతశిశువుకు ప్రత్యేక చికిత్స

డాక్టర్ రఘు వంశీ, పిల్లల వైద్య నిపుణులు, అవని హాస్పిటల్



నవతెలంగాణ-మంచిర్యాల

నవజాతాశిశవులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు డాక్టర్ రుద్రబట్ల రఘు వంశీ పేర్కొన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడుతూ అప్పుడే పుట్టిన నవజాతశిశువుల నుండి 12 సంవత్సరాల లోపు పిల్లలకు ఎటువంటి చికిత్సలు అయిన మా వద్ద అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. అవని హాస్పిటల్‌లో ఇప్పటికే బరువు తక్కువగా పుట్టడం, 7 నెలల్లో నే పుట్టిన శిశువులకు, పలు రకాల వ్యాధులతో జన్మించిన శిశువులకు వైద్యం అందించి, జిల్లాలో మంచి పేరు తెచ్చుకున్నాంమని తెలిపారు.

'వైద్యరంగ ఆణిముత్యం డాక్టర్ బీసీ రాయ్'

"వైద్యో నారాయణో హరి" అన్నారు మన పెద్దలు. వైద్యుడు అన్న మాటకు 'నయంచేసేవాడు' అని అర్థం. తల్లిదండ్రులు జన్మనిస్తే వైద్యుడు మనకి పునర్జన్మని ఇస్తాడు. అందుకే వైద్యుడు భగవంతుడుతో సమానం. కనిపెంచిన తల్లిదండ్రుల తర్వాత, విద్యాబుద్ధులు నేర్పే గురువు తర్వాత దేవుడుగా భావించేది వైద్యుడినే. తమ వఅత్తి పట్ల అంకిత భావంతో, చిరునవ్వుతో వైద్యం అందించాలనే తపనతో ఉంటారు డాక్టర్లు. ప్రతి వృత్తికి ఒక టైం అంటూ ఉంటుంది. కానీ కొన్నింటికి అసలు టైమింగ్స్ ఉండవు. అలాంటిదే వైద్య వృత్తి. ఇలా 24/7 రోజులు పని చేయడంలో డాక్టర్లు ముందువరుసలో ఉంటారు. ఇలా ముందు వరుసలో ఉండే డాక్టర్లలో కూడా మొట్టమొదటి డాక్టర్‌గా డాక్టర్ బిదాన్ చంద్ర రాయ్ (డాక్టర్ బి.సి.రాయ్)ని చెప్పుకోవచ్చు. వీరు ప్రముఖ భారతీయ వైద్యులు. అద్వితీయ సేవలతో భారతీయ వైద్య రంగానికి విశిష్టమైన గుర్తింపు తీసుకువచ్చారు. వీరి పుట్టిన రోజు, చనిపోయిన రోజు ఒకే రోజు అయిన జులై 1వ తేదీని ప్రభుత్వం "జాతీయ వైద్యుల దినోత్సవం"గా ప్రకటించి వారి సేవలకు సముచితమైన గుర్తింపు గౌరవాన్ని ఇచ్చింది. వీరు వైద్యశాలే దేవాలయంగా, రోగులే దేవుడిగా భావించి అద్భుతమైన వైద్య సేవలను అందించి వైద్య రంగానికి వన్నె తెచ్చిన మానవత్వం మూర్తీభవించిన జాతిరత్నం డాక్టర్ బిదాన్ చంద్ర రాయ్.

డాక్టర్ బి.సి.రాయ్ 1882 జూలై ఒకటవ తేదీన బీహార్ రాష్ట్రం పాట్నా జిల్లా బద్దెపూడిలో జన్మించారు. హైస్కూల్ చదువు వరకు పాట్నా జిల్లాలో పూర్తిచేశారు. ఇంగ్లాండు వెళ్ళి ఎంబిబిఎస్, ఎమ్ఆర్సిపి, ఎఫ్ఆర్సిఎస్ లు అత్యధిక మార్కులతో విజయవంతంగా పూర్తిచేశారు. 1911లో వీరు తిరిగి స్వదేశానికి వచ్చి కలకత్తా మెడికల్ కాలేజీలో అధ్యాపకుడిగా జీవితం ప్రారంభించారు. వైద్యుడికి వైద్యం అందించగల శక్తిసామర్థ్యాలు, నేర్పరితనంతో పాటు ఎదుటి వారి సామాజిక స్థితిని కూడా అర్థం చేసుకోగల గొప్ప నేర్పరితనం ఉండాలని బలంగా నమ్మి ఈ సిద్ధాంతం తోనే వైద్య రంగానికి విశిష్ట సేవలను అందించి వైద్య రంగానికే వన్నె తెచ్చిన ఆణిముత్యం డాక్టర్ బీసీ.రాయ్

ఒక సామాన్య మధ్య తరగతి కుటుంబంలో జన్మించిన వీరు వైద్య రంగంలో సేవలు అందిస్తూనే 1928లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సభ్యునిగా, 1937లో కలకత్తా నగరం మేయరుగా, 1943లో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. ఎంసీఐ అధ్యక్షుడిగా వైద్య రంగంలో అనేక మార్పులు తీసుకువచ్చారు. అలాగే మేయరుగా స్థానిక పరిపాలన లో కీలక సంస్కరణలు తీసుకు వచ్చి ఆ నగరాన్ని రాష్ట్రంలోనే ప్రథమంగా నిలిపారు. నిబద్ధత, త్యాగ నిరతి అనే పదాలకు నిలువెత్తు నిదర్శనం. ఇంకా వీరు కలకత్తా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గా



విశిష్ట సేవలందించారు. ఇలా అంచలంచలుగా ఎదిగి 1948లో పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి రెండవ ముఖ్యమంత్రి అయ్యారు. ముఖ్యమంత్రిగా వీరు అనేక సంస్కరణలు చేపట్టి పేద, మధ్య తరగతి వర్గాల అభ్యున్నతికి కృషి చేసి ఆ పదవికే వన్నె తెచ్చారు. ఇలా ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే అనేక వైద్య సంస్థల ఏర్పాటులో కీలకపాత్ర పోషించారు. "జాదవుపూర్ టీబీ ఆసుపత్రి చిత్తరంజన్ సేవాసదన్, కమల నెహ్రూ మెమోరియల్ హాస్పిటల్, విక్టోరియా ఇన్స్టిట్యూషన్, చిత్తరంజన్ క్యాన్సర్ హాస్పిటల్, చిత్తరంజన్ సేవాసదన్ ఫర్ ఉమెన్ అండ్ చిల్డ్రన్" లాంటి అనేక కీలక వైద్య విభాగాలన్నీ వీరి చేతుల మీదుగా నిర్మించబడ్డాయి. ఇంకా మహిళలకు సామాజిక సేవ, నర్సింగ్ శిక్షణ ఇప్పించడానికి ఆయన ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశారు.

ఇలా అన్నీ తానై అన్నిటా తానై అన్ని రంగాల్లో మీరు అందిస్తున్న సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం 1961 ఫిబ్రవరి 4న భారతరత్న పురస్కారాన్నిచ్చి వీరి సేవలను వినువీధుల్లో ఎగుర వేసింది. వీరు 1962 ఫిబ్రవరి 1న మృతిచెందారు. వైద్య వృత్తిని పరమ పవిత్రంగా భావించి అద్భుతమైన సేవలను అందించిన డాక్టర్ బి.సి.రాయ్ ని డాక్టర్ల దగ్గర నుంచి ప్రతి ఒక్కరూ దేవుడిగా ఆరాధిస్తారు. వీరి సేవలను, ఆశయాల్ని ఆదర్శంగా తీసుకొని ఈతరం డాక్టర్లంతా కూడా వీరి బాటలోనే పయనిస్తు తమ లక్ష్యాన్ని మర్చిపోకుండా విశిష్టమైన సేవలందిస్తూ సమాజంలో వైద్యవృత్తికి గౌరవం, ప్రత్యేకమైన గుర్తింపుని తెస్తున్నారు. వీరి మీద ఉన్న గౌరవంతో అనేక సరికొత్త ప్రయోగాలు చేస్తున్నారు డాక్టర్లు. ఇలా వైద్యరంగం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మరింత అభివృద్ధి చెందింది. మన శరీరంలోని ప్రధాన అవయవాలు కొన్నింటిని ఒక వ్యక్తి నుంచి మరో వ్యక్తికి మార్చి వైద్యరంగంలో అద్భుతాలు సృష్టిస్తూ ఎంతోమందికి పునర్జన్మనిస్తున్నారు ఈ తరం డాక్టర్లు.

ప్రపంచాన్ని అట్టుడికినట్టు ఉడికిస్తూ యావత్ ప్రపంచాన్ని అతలాకుతలం చేసిన కరోనా మహమ్మారిపై పోరాటం చేశారు..చేస్తున్నారు డాక్టర్లు. తమ ప్రాణాలను పణంగా పెట్టి మరీ కోట్లాదిమంది ప్రాణాలు కాపాడారు. తాము అనారోగ్యం పాలవుతామని తెలిసినా కూడా తమ ప్రాణాలను పణంగా పెట్టి వైద్యం అందిస్తూ కరోనా మహమ్మారితో యుద్ధం చేస్తూ ఎంతోమందికి పునర్జన్మనందించారు. పీపీఈ కిట్లతో వొళ్ళంతా ఉక్కిపోతున్నా, మాస్కుతో ఊపిరాడకున్నా, శానిటైజర్ వల్ల చేతులకు ఎలర్జీ సోకుతున్నా తమ వృత్తి పట్ల అంకితభావంతో రోగుల పట్ల ప్రేమ, జాలి, దయ, కరుణ రసాత్మక హృదయంతో రోగులకూ కనీవినీ ఎరుగని రీతిలో అద్భుతంగా సేవలనందిస్తూ కరోనా భూతానికి చెక్ పెడుతున్నారు. అందుకే నేను కనిపించే దైవం డాక్టర్ అంటాను. ఇంకా వీరు హెల్త్ చెకప్ లు రోగ నిర్ధారణ చికిత్స వంటి విషయాల మీద అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరిలో వైద్య వృత్తి పట్ల, వైద్యుని పట్ల నమ్మకం ఆసక్తి కలిగేలా చేస్తారు. ఇంకా "చికిత్స కంటే నివారణే మంచిదనే" కాన్సెప్టుతో ప్రజల్లో చక్కని అవగాహన కలిగిస్తున్నారు. ఆరోగ్య రక్షణకు సంబంధించిన విధి విధానాలను రూపొందించడంలో డాక్టర్ల పాత్ర అద్భుతం, అమోఘం. ఇలా పవిత్రమైన వైద్యవృత్తిని అంతే పవిత్రంగా నిర్వహిస్తూ పేదల ఆరోగ్యమే మహాభాగ్యంగా భావించే డాక్టర్లందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు.

- పింగళి భాగ్యలక్ష్మి 9704725609

సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

బేల : గ్రామీణ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, మౌలిక వసతులు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మొదలైన అంశాలపై నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం ఆదివారం సాదాసీదాగా సాగింది. ఈ సర్వసభ్య సమావేశాన్ని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ వనిత ఠాక్రె అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు తమ ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. ఈ సర్వసభ్య సమావేశంతో ప్రజాప్రతినిధుల పదవి కాలం ముగియడంతో ఎంపీడీఓ మహేందర్ కుమార్ ప్రజాప్రతినిధులందరిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ వనిత ఠాక్రె మాట్లాడుతూ ఈ ఐదు సంవత్సరాల పదివి కాలంలో అన్ని శాఖల అధికారులు సహాయ సహకారాలు అందించారని, వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు. మండల ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు మరింతగా కృషి చేయాలని కోరారు. ప్రజల అకాంక్షల మేరకు అధికారులపై ఒత్తిడి చేసి ఉంటే తనను మన్నించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అక్షిత పవార్, మండల ప్రత్యేక అధికారి శంకరయ్య, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సింగరేణి ఉద్యోగులకు ఆధునిక వైద్యం

నవతెలంగాణ-నస్పూర్

శ్రీరాంపూర్ ఏరియాలోని డిస్పెన్సరీలలో(శ్రీరాంపూర్, నస్పూర్) సింగరేణి ఉద్యోగులకు అత్యాధునిక సౌకర్యాలతో వైద్య సేవలు అందిస్తున్నారు. సింగరేణి వ్యాప్తంగా శ్రీరాంపూర్ ఏరియాలో అత్యధికంగా కార్మికులు పనిచేస్తున్నారు. అంతేకాకుండా కాంట్రాక్ట్ కార్మికులు కూడా అధిక సంఖ్యలో ఉన్నారు. వీరందరికీ వైద్య సేవలు అందించడంలో డిస్పెన్సరీలో ఏరియా జనరల్ మేనేజర్ సంజీవరెడ్డి, డిప్యూటీ సీఎంఓ రమేష్ బాబు ఆధ్వర్యంలో అధునాతన సౌకర్యాలతో వైద్యం అందిస్తూ నాణ్యమైన మందులను సరఫరా చేస్తూ కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. ప్రతిరోజు డిస్పెన్సరీలో 300 నుండి 400 మంది వరకు ఓపి పేషెంట్లు వస్తుంటారు. డిస్పెన్సరీలో ప్రతిరోజు బీపీ షుగర్‌లను పరీక్షించడం, వారి పేర్లను నమోదు చేసుకుని ప్రతి నెల సరైన మందులను వాడుతున్నారా లేదా అని పర్యవేక్షిస్తున్నారు.

కార్మికుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ

ఏరియాలో పనిచేస్తున్న కార్మికుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ గనుల పైన గేట్ మీటింగ్‌లో కార్మికులకు అవగాహన కర్యాక్రమాలు చేపడుతున్నారు. కాలం మారుతున్న కొద్దీ(ఎండాకాలం, వర్షాకాలం) తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కరపత్రాలను ప్రచురించి కార్మికుల్లో చైతన్యం తీసుకువస్తున్నారు. కార్మికులకే కాకుండా కార్మికుల కుటుంబ సభ్యులకు, ముఖ్యంగా మహిళలకు ముందు జాగ్రత్తగా బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహన కల్పించి స్క్రీనింగ్ టెస్ట్‌ను కూడా చేస్తున్నారు. విధిగా కార్మికులతో రక్తదాన శిబిరాలను కూడా ఏర్పాటు చేస్తున్నారు.



డిస్పెన్సరీలలో అందుబాటులో ఉన్న వైద్య సేవలు

డిస్పెన్సరీలో కొత్తగా ఫిజియోథెరపీ యూనిట్‌ను సుమారు రూ.3 లక్షలతో ఏర్పాటు చేశారు. అలాగే ఇటీవల రూ.32 లక్షలతో ఎక్స్‌రే మిషన్(600 ఎంఏ) ఏర్పాటు చేశారు. రూ.3.25 లక్షలతో లాబరేటరీలో అన్ని రకాల సౌకర్యాలను కల్పించారు. ఐదు పడకలతో ప్రత్యేకంగా ఎమర్జెన్సీ వార్డును ఏర్పాటు చేశారు.





ఫిజియోథెరపీ యూనిట్ చాలా ఉపయోగ పడుతోంది

వెంకటమ్మ, పేషెంట్ నస్పూర్



సింగరేణి డిస్పెన్సరీలో ఫిజియోథెరపీ సౌకర్యాలు కల్పించడం చాలా సంతోషకరంగా ఉంది. సంవత్సర క్రితం ఇంట్లో కాలుజారి పడటంతో నా మోకాలి చిప్ప పగలడంతో సింగరేణి వైద్యులు ఆపరేషన్ చేశారు. అనంతరం ఫిజియోథెరపీ కోసం నేను 8 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి వచ్చేది. ప్రస్తుతం డిస్పెన్సరీలో ఫిజియోథెరపీ యూనిట్ ప్రారంభించినప్పటి నుండి ఇక్కడ ఫిజియోథెరపీ చేయించుకుంటున్నాను. రోజు నడుచుకుంటూ వెళ్లి ఫిజియోథెరపీ చేసుకొని మళ్లీ ఇంటికి వెళ్తున్నాను. నా భర్త పదవి విరమణ చేసిన కూడా సింగరేణి వైద్య సేవలు అందిస్తుంది.

మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం

రమేష్ బాబు, డిప్యూటీ సీఎంఓ



కార్మికులు అత్యధికంగా పనిచేస్తున్న శ్రీరాంపూర్ ఏరియాలో మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రధాన లక్ష్యం. ప్రతి ఒక్కరూ ముందస్తుగా పరీక్షలు నిర్వహించుకోవడం ద్వారా సంక్రమించే వ్యాదులను గుర్తించి నివారించవచ్చు. బీపీ, షుగర్ ఉన్నవారు మందులను క్రమం తప్పకుండా వాడాలి. రాబోవు వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుతూ, ఎక్కడ నీరు నిలవకుండా చూసుకోవాలి. రాబోవు రోజుల్లో సింగరేణి యాజమాన్యం సహకారంతో డిస్పెంన్సరీని మరింత అభివృద్ధి చేసి వైద్య సేవలు అందిస్తాం.

వర్షాకాలంలో గర్భిణులకు జాగ్రత్తలు అవసరం

• డాక్టర్ విజయ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



వర్షాకాలం వచ్చిందంటే చాలు గర్భిణులకు కొత్త సమస్యలను తెచ్చి పెడుతుంది. గర్భిణుల మీద ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయి. ఈ కాలంలో వ్యాధులు విజృంభించే అవకాశాలు ఎక్కువ ఉన్నాయి. గర్భిణులు రెట్టింపు జాగ్రత్తతో ఉండాలి. కొన్ని చిన్నపాటి జాగ్రత్తలతో గర్భిణులు సైతం వానాకాలాన్ని ఆస్వాదించవచ్చని ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ వైద్యురాలు నిపుణురాలు విజయ తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడారు.

ద్రవపదార్థాలు పుష్కలంగా..

వర్షాకాలంలో ఉష్ణోగ్రతలు తగ్గినా హ్యుమినిటి తగ్గదు. డీహైడ్రేషన్‌కు గురయ్యే అవకాశాలు ఎక్కువ. ద్రవాలు ఎక్కువగా తీసుకుంటూ ఉండాలి. లేదంటే డీహైడ్రేషన్ మూలంగా తలనొప్పి, వికారం, మూర్ఛ మొదలైన సమస్యలు వేధిస్తాయి. రోజు మొత్తంలో మరిగించి, చల్లార్చిన రెండు నుంచి రెండున్నర లీటర్ల నీళ్లు తాగాలి. కొబ్బరి నీళ్లు, పండ్ల రసాలు తీసుకోవాలి. గర్భిణుల్లో రోగనిరోధకశక్తి తగ్గుతుంది. ప్రొటీన్ ఎక్కువగా తీసుకోవాలి. వేడిగా ఉండే తాజా పదార్థాలనే ఎంచుకోవాలి. క్యాబేజీ, బచ్చలికూర లాంటి పురుగులు ఉండే వీలున్న కూరగాయలకు దూరంగా ఉండాలి.

స్ట్రీట్ ఫుడ్ తీసుకోవద్దు

బండ్ల మీద దొరికే అపరిశుభ్రమైన వాతావరణంలో తయారయ్యే పదార్థాలకు దూరంగా ఉండాలి. అపరిశుభ్రమైన పదార్థాలు సూక్ష్మక్రిములను ఆకర్షిస్తాయి. వానా కాలంలో వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే అలాంటి ఆహారాల జోలికి వెళ్లకూడదు. గర్భిణులకు రోగనిరోధకశక్తి తక్కువగా ఉంటుంది. వ్యాధులు సంక్రమించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. వంటకు ముందు, భోజనానికి ముందు చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి. శానిటైజర్‌ను కూడా ఉపయోగిస్తూ ఉండాలి. రోజుకు ఒకసారి యాంటిసెప్టిక్ కలిపిన నీటితో స్నానం చేయడం అవసరం. ఇన్‌ఫెక్షన్ లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా వైద్యులను కలవాలి.

పరిశుభ్రత పాటించాలి..

వర్షాకాలం సౌకర్యవంతమైన, వదులుగా ఉండే దుస్తులు ధరించాలి. వదులైన దుస్తులతో చమట పట్టకుండా ఉంటుంది. తేమ చోటు చేసుకోకుండా ఉంటుంది. తేమతో చర్మం మీద దద్దుర్లు ఏర్పడే అవకాశం ఉంటుంది. సింథటిక్ దుస్తులకు బదులుగా వదులుగా ఉండే కాటన్ దుస్తులకే ప్రాధాన్యం ఇవ్వాలి. ఇంటిని శుభ్రంగా ఉంచుకోవాలి. టాయిలెట్లు కూడా శుభ్రంగా ఉంచుకోవాలి. దోమ తెరలు వాడుకోవాలి. నిల్వ నీటితో దోమలు వృద్ధి చెందుతాయి. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త పడాలి.

మెరుగైన వైద్య సేవలకు అడుగులు

• ఒకేచోట ఎంసీహెచ్, ఆస్పత్రి ఏర్పాటు

• 650 పడకలతో భవన నిర్మాణానికి సిద్ధం

నవతెలంగాణ-మంచిర్యాల

ఎట్టకేలకు జిల్లా ప్రజల ఆకాంక్ష నెరవేరనుంది. ఇచ్చిన హామీ ప్రకారం మంచిర్యాల జిల్లాలో మాత శిశు ఆరోగ్య కేంద్రం, ప్రధాన జనరల్ హాస్పిటల్ స్థానిక ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్‌రావు చొరవతో ఐబీలో నిర్మాణానికి ఏర్పాటు సాగుతున్నాయి. ధీనీతో జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఒకపుడు మెరుగైన వైద్యం కోసం జిల్లా ప్రజలు కరీంనగర్, వరంగల్, హైద్రాబాద్ లాంటి దూర ప్రాంతాలకు వెళ్లేవారు. జిల్లాలో జనరల్ హాస్పిటల్ ఉన్నపటికీ మెరుగైన వైద్యానికి, సరి పడ వైద్యులు లేకపోవడంతో ఎక్కువ శాతం రిఫెర్‌లు జరిగేవి. కానీ ఇపుడు అవేవి లేకుండా జిల్లాలో ప్రధాన ఆస్పత్రిని అన్ని హంగులతో ఏర్పాటు చేయనుంది. మెరుగైన వైద్య సేవలు, అన్ని విభాగాల్లో నిపుణులు అయిన వైద్యులు జిల్లాకు రానున్నారు. దీనితో జిల్లా ప్రజలు ఇక దుర ప్రాంతాలకు వైద్యం కొరకు వెళ్లాల్సిన పని తప్పుద్ది. ఎటువంటి అత్యవసర చికిత్సలకు అయిన మంచిర్యాల జిల్లా మూలం కానుంది.



మంచిర్యాల నూతన ఆస్పత్రి నమూనా

అన్ని హంగులతో నూతన భవనం

మంచిర్యాల పట్టణంలోన్ ఐబి చౌరస్తాలో ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, మాత శిశు ఆరోగ్య కేంద్రం ఆరు అంతస్తుల్లో నిర్మాణానికి భవన నమూనా వచ్చేసింది. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్ కోసం కేటాయించిన 4.6 ఎకరాల స్థలంలో 650 పడకలతో అత్యుత్తమ వైద్య పరికరాలతో కూడిన ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి అనుసంధానం గానే మాత శిశు ఆరోగ్య కేంద్రం నిర్మాణాం కానుంది. ఇప్పటికే స్థానిక ఎమ్మెల్యే సూచనలతో భవన నిర్మాణం నమూనా వచ్చేసింది. రూ.350 కోట్లతో రెండు సెల్లార్లు, ఆరు అంతస్థుల భవన నిర్మాణానికి డిజైన్ రెడీ చేశారు. ఇంకో నెల రోజుల్లో కాంగ్రెస్‌కు చెందిన సీనియర్ నాయకుల చేతుల మీదుగా పనులు ప్రారంభం అయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

భయాందోళనతో వైద్య సేవలు

ప్రస్తుతం ఉన్న జనరల్ హాస్పిటల్ భవనము పురాతనమైనది కావడంతో బిల్డింగ్ ఎపుడు కూలి పోద్దా అన్న భయం లో పనులు కొనసాగిస్తున్నారు అధికారులు .నిత్యం వందల మంది చికిత్స కొరకు వచ్చే ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో సరి పడ సదుపాయాలులేక రోగులు ఎన్నో ఇబ్బందులు ఎదురుకొంటున్నారు. నామ మాత్రంగానే సేవలు అందుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. వర్షం వచ్చిందంటేపై నుంచి గదుల్లో నీరు చేరడం, స్లాబ్ పెచ్చులు ఊడిపడడంతో రోగులతో పాటు, వైద్యులు కూడా భయపడుతున్నారు. జిల్లా ప్రజల కోసం ఏర్పాటు చేస్తున్న జనరల్ ఆస్పత్రి, మాత శిశు ఆరోగ్య కేంద్రాన్ని ఒకేచోట సాధారణ రోగులకు, గర్భిణులకు సేవలు అందనున్నాయి. జిల్లాతో పాటు పరిసర ప్రాంతాలైన ఆసిఫాబాద్, కాగజ్నగర్, సిరొంచ, మహారాష్ట్ర నుంచి జిల్లాకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందనున్నాయి.

సర్కారు వైద్యం..పేదలకు సులభం..!

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రభుత్వాలు తీసుకుంటున్న నిర్ణయాలతో సర్కారు వైద్యం ప్రజలకు అందుబాటులోకి వస్తోంది. వివిధ వ్యాధుల నివారణ కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా ఇక్కడే లభించేలా చర్యలు చేపడుతున్నారు. ఒకప్పుడు జ్వరం వచ్చినా ప్రయివేటుకు పరుగులు తీసే జనాలు..ఇప్పుడు సర్కారు దవాఖానాలకు వెళ్తున్నారు. డాక్టర్లు లేని పరిస్థితి నుంచి బయటి పడి అన్ని రకాల వ్యాధులకు చికిత్సలు అందించే వైద్యులు అందుబాటులోకి వచ్చారు. వివిధ రకాల వ్యాధులకు రక్త పరీక్షలు(టెస్టులు) కూడా ఇక్కడే లభిస్తుండటం విశేషం.మొన్నటి వరకు థైరాయిడ్ టెస్టు కోసం ఇతర ప్రాంతాలకు శాంపిల్‌లను పంపించగా.. తాజాగా టీ-హబ్‌ల ఏర్పాటుతో థైరాయిడ్‌తో పాటు 52 రకాల టెస్టులు స్థానికంగానే చేస్తున్నారు. ఓపీ విభాగంలో రోజూ వందలాది మంది ప్రజలు చికిత్సలు తీసుకుంటున్నారు. అన్ని రకాల వ్యాధులకు మందులు కూడా ఇక్కడే లభిస్తున్నాయి. మరోపక్క అప్పటి ప్రభుత్వం ఆరోగ్యఉప కేంద్రాలను పల్లె దవాఖానాలుగా మార్చడంతో నిరంతరం వైద్య సిబ్బంది అందుబాటులో ఉండనున్నారు. పట్టణాల్లో ఇప్పటికే అర్బన్ సెంటర్లు ఉండగా వీటికి తోడు బస్తీ దవాఖానాలను కూడా ఏర్పాటుచేసింది. ఇది వరకు జిల్లాకేంద్రాల్లోనే టీ-హబ్ కేంద్రం..తాజాగా ఏజెన్సీ ప్రాంతమైన ఉట్నూర్‌లోనూ నెలకొల్పారు. పీహెచ్‌సీల్లోనూ రోజువారీగా వైద్యులు అందుబాటులో ఉండటంతో ప్రసవాలు, వివిధ రకాల వ్యాధులకు చికిత్సలు లభిస్తున్నాయి.

మెడికల్ కళాశాలలతో ప్రయోజనం

తెలంగాణ రాష్ట్రం ఏర్పడటం.. అనంతరం జిల్లాల విభజన జరగడంతో నాలుగు జిల్లాల్లోనూ ఇది వరకు ఏరియా ఆస్పత్రులన్ని జిల్లా ఆసుపత్రులుగా ఏర్పడ్డాయి. ఇది వరకు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోనే ఉన్న మెడికల్ కళాశాలలు..ఇప్పుడు జిల్లాకొకటి చొప్పున ఆవిర్భవించాయి. ఆదిలాబాద్‌లో 2008లో ప్రారంభం కాగా.. ప్రస్తుతం ఏటా వంద మంది విద్యార్థులు కొత్తగా ఎంబీబీఎస్‌లో ప్రవేశాలు తీసుకుంటున్నారు. ప్రస్తుతం రెగ్యూలర్ వైద్యులతో పాటు వైద్య విద్యార్థులు సైతం సేవలందించడంతో వైద్యుల కొరత అంతగా లేకుండాపోయింది. దీనితో పాటే మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లా కేంద్రాల్లోనూ మెడికల్ కళాశాలలు ప్రారంభం కావడంతో కిందటేడాది తరగతులు ప్రారంభమయ్యాయి. కోర్సు పూర్తికాగానే ఇక్కడ కూడా పూర్తిస్థాయి వైద్యం అందుబాటులోకి రానుంది.మరోపక్క ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో రూ.150కోట్లతో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణం చేపట్టడం జిల్లావాసులకు వరంలా మారింది. ఇది వరకు డాక్టర్లు రాక కొంత ఇబ్బంది ఎదుర్కొన్నా..ప్రస్తుతం ఓపీ విభాగంలో సేవలు ప్రారంభం కావడం కొంత ఊరటనిచ్చేదిగా మారింది. రానున్న రోజుల్లో క్యాన్సర్, న్యూరాలజీ తదితర ఎనిమిది రకాల వ్యాధులకు ఇక్కడే వైద్యం లభించనుంది.



జ్వరాలను నివారిస్తున్నారు..!

ఏటా వర్షాకాలం రాగానే ఉమ్మడి జిల్లా జ్వరాలతో వణికిపోయేది. మన్యం ప్రాంతంలో ఇంటికొకరు చొప్పున మంచం పట్టిన పరిస్థితులు ఉండేవి. డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా తదితర జ్వరాల కారణంగా ఏటా మరణాలు సంభవించేవి. వీటిని నివారించేందుకు ప్రభుత్వ యంత్రాంగం చర్యలు చేపట్టింది. ప్రత్యేకంగా జ్వరసర్వే నిర్వహించడంతో పాటు పీహెచ్‌సీల్లో వైద్యులు, సిబ్బంది పోస్టులను భర్తీ చేయడంతో మారుమూల ప్రాంతాల్లోనూ వైద్య సేవలు లభిస్తున్నాయి. మరోపక్క కొన్నేండ్ల నుంచి జులై నుంచి ర్యాపిడ్ ఫీవర్ సర్వే చేపడుతూ జ్వరాలను ఎప్పటికప్పుడు నివారిస్తున్నారు. ముందస్తుగానే హైరిస్క్ ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు.

పీహెచ్‌సీలతో ప్రయోజనం..!

ఒకప్పుడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సరైన వైద్యం లభించని కారణంగా ప్రజలు జిల్లా ఆసుపత్రులకు వరుసకట్టేవారు. వైద్యులు, సిబ్బంది లేమి కూడా కారణంగా మారింది. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో అన్ని పీహెచ్‌సీల్లో వైద్యులు అందుబాటులోకి రావడంతో ప్రాథమిక వైద్యంతో పాటు వివిధ రకాల జ్వరాలకు స్థానికంగానే వైద్యం లభిస్తోంది. వైద్యుల హాజరును సైతం ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం మూలంగా విధులకు సక్రమంగా హాజరవుతున్నారని స్థానికులు చెబుతున్నారు.

ఉమ్మడి జిల్లాలో ఆస్పతులు, వైద్యుల వివరాలు

ఆసుపత్రులు	ఆదిలాబాద్	నిర్మల్	కుమురంభీం	మంచిర్యాల
ఉప కేంద్రాలు	132	110	109	130
పీహెచ్‌సీలు	22	16	18	16
సీహెచ్‌సీలు	02	02	02	03
ఏరియా ఆసుపత్రులు	00	02	00	01
జిల్లా ఆసుపత్రులు	01	01	01	01
టీచింగ్ ఆసుపత్రులు	01	01	01	01
ఆయుర్వేదిక్ ఆస్పత్రి	01	03	06	07
హోమియోపతి	01	01	02	03
యునాని ఆస్పత్రులు	01	02	03	03
నాచురోపతి ఆస్పత్రులు	01	01	00	01
వైద్యులు	48	40	46	45
ఆస్పత్రుల్లో బెడ్లు	346	198	148	314

జబ్బులు నయం..మనిషికి జీవం..!

- ప్రాణ ప్రధాతలుగా మారుతున్న వైద్యులు
- కరోనా సమయంలోనూ అత్యుత్తమ సేవలు
- సమాజంలోనూ వారికి ఎనలేని గౌరవం

వైద్యో నారాయణో హరి..అంటారు.. వైద్యుల రూపంలోనే దేవుడు ఉంటారనేది అర్థం. మనిషి రోగాలను నయం చేయడమే కాదు..వారికి ఆయువుకు జీవం పోస్తున్నారు. వివిధ వ్యాధులతో చనిపోయే దశలోనూ వైద్య సేవలు అందిస్తూ ప్రాణాలను నిలుపుతూ ప్రాణదాతలుగా మారుతున్నారు. ఎలాంటి క్లిష్ట పరిస్థితులలోనైనా వైద్య సేవలు అందిస్తూ కనిపించే దేవుళ్లుగా మారుతున్నారు. ముఖ్యంగా ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా సమయంలోనూ ఏ మాత్రం బెరుకు..ప్రాణం మీదకు వస్తుందనే భయం లేకుండా వారి వృత్తిని సమర్థవంతంగా నిర్వర్తించారు. ముట్టుకుంటే అంటుకునే ఈ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉంటూ కరోనా బాధితులకు వైద్య సేవలందించారు. మరోపక్క అనేక వ్యాధులతో సతమతమయ్యే వారికి చికిత్సలు చేస్తూ వారికి ఉపశమనం కలిగిస్తున్నారు. అనేక క్లిష్ట తరమైన ఆపరేషన్లను విజయవంతంగా నిర్వహించి ప్రాణాలను కాపాడుతున్నారు.

నవతెలంగాణ-ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

మనిషి శరీరంలో ఏ చిన్నపాటి అవయవం సక్రమంగా పనిచేయకపోయినా.. ముందుగా ఆశ్రయించేది వైద్యులనే. జ్వరం వచ్చినా..ఒళ్లు నొప్పులు వేధిస్తున్నా..కాలానుగుణంగా వచ్చే వ్యాధులతో పాటు దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతున్నా వైద్యులను సంప్రదించడం తప్పనిసరిగా మారింది. మనిషి జీవన శైలిలో ఆస్పత్రి, వైద్యుడు ఓ భాగమైపోయారు. ప్రాణం పోయే మనిషిని కూడా బతికించే నైపుణ్యం కేవలం వైద్యులకు మాత్రమే ఉంటుంది. అందుకే ఈ వృత్తిలో ఉన్న వారికి సమాజంలో ఎనలేని గౌరవం ఉంటుంది. ముఖ్యంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు విధుల్లో ఉంటూ వైద్య సేవలు అందిస్తున్నారు. ఆస్పత్రుల్లో అరకొర సౌకర్యాలు వేదిస్తున్నా.. వాటిని ఏ మాత్రం లెక్క చేయకుండా వారి వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో కొన్ని డాక్టర్లు విధుల్లో లేకపోయినా అత్యవసరమని పిలిస్తే వెంటనే ఆస్పత్రికి వచ్చి చికిత్సలు అందిస్తున్న సందర్భాలున్నాయి. రాత్రివేళలో ఆస్పత్రికి వెళ్తూ కంటికి నిద్రలేని పరిస్థితులు ఎదుర్కొంటున్నారు.



కరోనా సమయంలో అత్యుత్తమ సేవలు

ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా వైరస్ సర్వ మానవాళికి విరోధిగా మారింది. వైరస్ ప్రభావంతో ముట్టుకుంటే అంటుకునే ఈ వైరస్‌తో మనిషి ప్రాణాలకే ముప్పు ఏర్పడింది. అనేక మంది ఈ వైరస్ బారినపడి మరణించిన సందర్భాలున్నాయి. ఒకరినొకరు కనీసం చేతులు కూడా కలుపని సందర్భంలో వైద్యులు తామున్నామంటూ ప్రజలకు భరోసా ఇచ్చారు. కరోనా సోకితే అనారోగ్యం బారినపడుతామని తెలిసినా.. ప్రాణాలకే ప్రమాదం ఉంటుందని తెలిసినా వెరువలేదు. శరీరానికి పీపీఈ కిట్లు..చేతులకు గ్లౌజులు ధరించి కరోనా రోగుల వద్దకు వెళ్లి చికిత్సలు అందించి మానవతావాదులని నిరూపించుకున్నారు. ఈ క్రమంలో కొందరు వైద్యులు సైతం కరోనా బారినపడి రోజుల తరబడి ఆస్పత్రిలో చికిత్సలు తీసుకొని బయటపడితే..మరికొందరు ప్రాణాలు కోల్పోయిన సందర్భాలున్నాయి. ఈ సమయంలో సమాజంలో వైద్యులు ఎంతటి విలువైన వారో ప్రపంచానికి తెలియవచ్చింది. సమాజంలో ఉపాధ్యాయులకు ఎంతటి గౌరవం ఉంటుందో.. మనుషుల ప్రాణాలను కాపాడుతున్న వైద్యులకూ అంతటి గౌరవం లభిస్తుంది.



ఓ వ్యక్తి కడుపు నొప్పితో బాధపడుతూ రిమ్స్ ఆసుపత్రిలో చేరారు. స్కానింగ్ చేసిన వైద్యులు శరీరంలో కణతి ఉందని నిర్ధారించారు. కొంచె అటుఇటైతే సదరు మనిషి ప్రాణాలు పోయే పరిస్థితి ఉండటంతో క్లిష్టతరమైన ఆపరేషన్ చేసి కడుపులోంచి ఆరు కిలోల కణతిని బయటకు తీసి సదరు వ్యక్తికి ప్రాణం పోశారు. ఇలాంటి ఆపరేషన్లు రిమ్స్ ఆసుపత్రిలో అనేకం నిర్వహించి రోగులకు కొత్త జీవితాన్ని అందించి ఆదర్శంగా నిలిచారు. ఇది ఒక్కటే కాదు..ఇలాంటి అనేక క్లిష్టమైన ఆపరేషన్లు నిర్వహించి ప్రజల ప్రాణాలను కాపాడారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉన్నాం

- జ్వరాలను నివారించేందుకు ప్రత్యేక కార్యాచరణ
- జిల్లాలో హైరిస్క్ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి
- పీహెచ్‌సీల్లో మందులు సరిపడా ఉన్నాయి
- జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డా.నరేందర్‌రాథోడ్

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

జిల్లాలో సీజనల్ వ్యాధుల పట్ల అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉందని జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి డా.నరేందర్ రాథోడ్ అన్నారు. జ్వరాలను ముందస్తుగా నివారించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని వివరించారు. ఇప్పటికే జిల్లాలో ఇది వరకు నమోదైన మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులను పరిగణనలోకి తీసుకొని 165 హైరిస్క్ ప్రాంతాలను గుర్తించామని ఇక్కడ ప్రత్యేక దృష్టిసారించి వ్యాధులు ప్రబలకుండా నివారిస్తామని చెప్పారు. డాక్టర్స్ డేను పురస్కరించుకొని జిల్లాలో అందిస్తున్న వైద్య సేవలపై నవతెలంగాణతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. ఆ వివరాలు ఇవి..

వివిధ శాఖలతో సమన్వయం

జిల్లాలో సీజనల్ జ్వరాలను నివారించేందుకు ఇప్పటికే జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో వైద్యఆరోగ్యం, గ్రామీణాభివృద్ధి, పంచాయతీ, మున్సిపల్ తదితర శాఖల ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం జరిగింది. గ్రామాలు, పట్టణాల్లో ప్రతి శనివారం డ్రై డే నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. ఇందులో ఆయాశాఖల సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు అవగాహన కల్పించనున్నాం. ముఖ్యంగా పీహెచ్‌సీల వారీగా మెడికల్ ఆఫీసర్లు, ఎంపీడీఓలతో కూడిన టీంలను ఏర్పాటుచేశాం. జిల్లా, పీహెచ్‌సీ, సబ్ సెంటర్ల వారీగా ఎపిడమిక్ టీంలను సైతం ఏర్పాటుచేశాం. ముఖ్యంగా నీటి జనిత, కీటక జనిత వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తున్నాం. డైపాయిడ్, మలేరియా తదితర వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండటంతో పాటు దోమలు పెరగకుండా నీటి నిల్వ లేకుండా ఉండటం వంటి చర్యలు చేపట్టేందుకు విస్తృత అవగాహన కల్పిస్తున్నాం.



వైద్యులు, మందులు ఉన్నాయి.

జిల్లాలో ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు కేవలం 11మాత్రమే డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. 165 హైరిస్క్ ప్రాంతాలను గుర్తించాం. వాటిపై ప్రత్యేక దృష్టిసారిస్తున్నాం. ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు ప్రయివేటు ఆస్పత్రుల్లోనూ నమోదైన కేసుల వివరాలను ఎప్పటికప్పుడు తమకు అందజేయాలని సూచించాం. జిల్లాలో 22 పీహెచ్‌సీలు ఉండగా 22మంది వైద్యులు ఉన్నారు. మరో ఐదు అర్బన్ సెంటర్లలోనూ సరిపడా వైద్యులున్నారు. స్టాఫ్ నర్సులతో పాటు 126 సబ్‌సెంటర్లలోనూ సరిపడా సిబ్బంది అందుబాటులో ఉన్నారు. వైద్యులు రెగ్యూలర్‌గా విధులకు వెళ్లడంతో పాటు ఆయా పీహెచ్‌సీల్లో అందిస్తున్న వైద్య సేవలను పర్యవేక్షించేందుకు మానిటరింగ్ టీంలను సైతం ఏర్పాటుచేశాం. వర్షాకాలంలో వాగులు పొర్లడం కారణంగా సకాలంలో ప్రసవానికి రాలేని గర్భిణీల కోసం ప్రత్యేకంగా ఏడు చోట్ల బర్త్ వెయిటింగ్ రూంలు ఏర్పాటుచేశాం. ప్రసవానికి వారం రోజుల ముందే వారికి ఇక్కడ వసతి ఏర్పాటుచేస్తాం.

జులై నుంచి జ్వర సర్వే

జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతంలో జులై ఒకటో తేదీ నుంచి ర్యాపిడ్ ఫీవర్ సర్వే చేపడుతాం. ఇందుకు సంబంధించి కార్యాచరణ రూపొందించాం. సిబ్బంది ఇంటింటికి వెళ్లి జ్వరాల నివారణపై అవగాహన కల్పిస్తారు.ఎవరికైన జ్వరం వస్తే అప్పటికప్పుడు మందులు అందించేలా చర్యలు తీసుకుంటాం. ముఖ్యంగా వారి నుంచి శాంపిల్స్ సేకరించి వాటిని ఆదిలాబాద్, ఉట్నూర్‌లో టీ-హబ్‌లకు పంపించి రక్త పరీక్షలు చేయిస్తాం. వచ్చిన రిపోర్టుల ఆధారంగా వారికి అవసరమైన మందులు అందిస్తాం. ముఖ్యంగా అన్ని పీహెచ్‌సీల్లో సరిపడా మందులు కూడా అందుబాటులో ఉన్నాయి. వైద్యఆరోగ్యశాఖ ద్వారా సీజనల్ వ్యాధులను ముందస్తుగానే నివారించేందుకు కృషిచేస్తాం. ఎప్పటికప్పుడు ఆస్పత్రుల పర్యవేక్షణ చేపడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు లభించేలా చర్యలు తీసుకుంటామని డీఎంహెచ్‌ఓ వెల్లడించారు.

ప్రజల ఆరోగ్యం కోసం పరితపించే వ్యక్తి వైద్యుడు



జైపూర్: వైద్యుడు సమాజంలో ఒక ప్రామాణికమైన వ్యక్తి, ప్రజలందరు ఆరోగ్యంగా జీవించడం కోసం పరితపిస్తాడని పీహెచ్‌సీ వైద్యుడు ముస్తఫా తెలిపారు. డాక్టర్ డే సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడారు. అనారోగ్యాలకు గురైన వారి వ్యాధులను నయం చేయడం వైద్యునిగా సంతృప్తి పొందుతారని పేర్కొన్నారు. సైనికుడు దేశ భద్రత కోసం తమ ప్రాణాలను ఫణంగా పెట్టి వృత్తిపట్ల అంకిత భావంతో దేశ రక్షణ కోసం ఏ విధంగానైతే పాటుపడుతాడో వైద్యుడు కూడా అంతే అని అన్నారు.. రోగాలను నయం చేయడం కోసం రోగికి దగ్గరగా ఉండి చికిత్సలు అందిస్తూ ఆరోగ్యవంతున్ని చేయడం, ఆశలు వదులుకున్న వారిని సైతం బతికించి సమాజానికి అందించే వ్యక్తి వైద్యుడని తెలిపారు. కోవిడ్ సమయంలో కుటుంబ సభ్యులు, బంధువులు అందరు దూరంగా ఉన్నప్పటికి వైద్యుడు మాత్రం రోగికి దగ్గరగా మనోధైర్యాన్ని నూరిపోస్తూ ఆరోగ్యవంతులుగా చేసేది వైద్యులు మాత్రమే అని అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులను గౌరవించడం, వైద్యుల ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడం మనం కల్పించే గౌరవమని డాక్టర్ ముస్తఫా తెలిపారు.

నవతెలంగాణ 17
ఆదిలాబాద్
సోమవారం | జులై 01, 2024 | www.navatelangana.com

అగ్రికల్చర్ ఆఫీసర్‌గా ఉద్యోగం సాధించిన విద్యార్థికి సన్మానం

జన్నారం : పట్టణానికి చెందిన హాజీపూర్ తహసీల్దార్ జాడి రాజలింగం కుమార్తె జాడి స్పందన ఇటీవల టీఎస్పీఎస్సీ ద్వారా వెలువడిన అగ్రికల్చర్ ఆఫీసర్ ఫలితాల్లో అగ్రికల్చర్ ఆఫీసర్‌గా ఉద్యోగం సాధించింది. ఆమెను డిప్యూటీ కలెక్టర్ చిత్ర పటేల్ ఆదివారం శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్పందన తన ఉద్యోగంలో మంచి ప్రావీణ్యత సాధించి మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆమె తల్లిదండ్రులను అభినందించారు. కార్యక్రమంలో జగిత్యాల తహసీల్దార్ విశ్వంబర్, స్పందన తల్లిదండ్రులు రాజలింగు, రేణుక పాల్గొన్నారు.



రేణుక ఎల్లమ్మ గుడిలో చోరీ

నవతెలంగాణ-ఖానాపూర్

మండలంలోని దిలావర్‌పూర్ గ్రామంలో గల రేణుక ఎల్లమ్మ ఆలయంలో శనివారం రాత్రి చోరీ జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం..గ్రామ శివారులో గల రేణుక ఎల్లమ్మ గుడిలో రాత్రి దొంగలు గుడిలోకి చొరబడి హుండీ తాళాలు పగులగొట్టి అందులోని సుమారు రూ.10వేల నగదు, అమ్మవారి పుస్తెలు, వెండి కిరీటం, ముక్కెర ఎత్తుకెళ్లారు. మొత్తం సుమారు రూ.65వేల విలువ గల నగలు దోచుకెళ్లారు . ఈ విషయమై ఆరేళ్ల శ్రీనివాస్‌గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్ఐ శ్రీనివాస్ వర్మ తెలిపారు.



స్వయం ఉపాధితో ఆర్థిక వృద్ధి సాధించాలి



ఆదిలాబాద్‌టౌన్ : స్వయం ఉపాధి శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలని, ఆర్థిక వృద్ధి సాధించి తమ కుటుంబాలకు వెన్నుదన్నుగా నిలవాలని సాయి వైకుంఠ ట్రస్టు చైర్మెన్ డాక్టర్ రవికిరణ్ యాదవ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ట్రస్టు కార్యాలయంలో సంస్థ ఆధ్వర్యంలో టైలరింగ్, ఎంబ్రాయిడరి, మగ్గంలో ఉచితంగా శిక్షణ పూర్తి చేసుకున్న మహిళా అభ్యర్థులకు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై సర్టిఫికెట్లను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా రవికిరణ్ యాదవ్ మాట్లాడుతూ స్వయం ఉపాధితో మహిళలు, యువత ఆయా రంగాల్లో రాణించే విధంగా భవిష్యత్తులో మరిన్ని శిక్షణలు అందిస్తామని తెలిపారు. తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని భరోసా కల్పించారు. మహిళలు స్వయం సంవృద్ధి సాధించి ఆర్థికంగా బలోపేతం కావాలన్నదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. అందుకోసం ఎలాంటి లాభాపేక్ష లేకుండా సామాజిక బాధ్యతతో తమ సంస్థ తరపున విశేషంగా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి వైకుంఠ ట్రస్టు సిబ్బంది, ట్రైనర్స్ పాల్గొన్నారు.

రోడ్లు, మురుగు కాలువల సమస్యలు పరిష్కరిస్తా



జైపూర్ : గ్రామీణ ప్రాంతాల్లో అంతర్గతంగా సీసీ రోడ్లు నిర్మించడంతో పాటు డ్రైనేజీలు నిర్మించి మురికి నీరు నిల్వకుండా చర్యలు తీసుకుంటామని చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. ఆదివారం చెన్నూర్ మున్సిపాలిటీ పర్యటనలో భాగంగా అంబేద్కర్ కాలనీ, బేతాళ వాడలో సమస్యలు అడిగి తెల్సుకున్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే కాలనీలో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని సూచించారు. అదే విధంగా పారిపెల్లి, లింగన్నపేట, ఎదులబందం, రొయ్యలపల్లి, అల్గాం గ్రామాల్లో పర్యటించిన ఆయన గ్రామ పంచాయతీల పరిధిలో అంతర్గత రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణం చేపడుతామని హామీ ఇచ్చారు. ఎదులబందంలో రూ.5లక్షలతో సీసీ రోడ్డు నిర్మిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా జనగామ గ్రామ పంచాయతి మాజీ సర్పంచ్ తల్లి గట్టు కిష్టుబాయి ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన కిష్టుబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు.

ప్రతి ఉద్యోగి ప్రజల గుండెల్లో నిలవాలి



తలమడుగు : చిన్న స్థాయి అధికారుల నుండి పైస్థాయి వరకు ప్రజలకు, రైతులకు వృత్తి ధర్మంగా సేవ చేస్తూ వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా సేవలు అందించిన వారే సమాజంలో గౌరవింపబడతారని డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి అన్నారు. ఆదివారం ఝరి గ్రామ సహకార సంఘ సీఈఓగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన బోండ్ల భూమారెడ్డిని శాఖ ఉద్యోగులు, గ్రామస్తుల ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి భోజారెడ్డి హాజరై మాట్లాడుతూ భూమారెడ్డి తన పదవి కాలంలో ఏ రోజు కూడా చిన్న ఫిర్యాదు లేకుండా వృత్తి ధర్మాన్ని నెరవేర్చారని తెలిపారు. ఉద్యోగులకు పదోన్నతులు, పదవి విరమణలు సర్వసాధారణం అయినప్పటికీ తమ వృత్తికి న్యాయం చేసే విధంగా పని చేయాలని తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మండల నాయకులు కేదారేశ్వర్‌రెడ్డి, పెందూర్ మాధవ్, శ్రీనివాసరెడ్డి, దేవన్న, నారాయణ, రాము, పోతన్న, రామయ్య గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

రోడ్డుపై పేరుకుపోయిన మురుగు నీరు



జైపూర్ : భీమారం మండల కేంద్రంలో గల ఎస్సీ, ఎస్టీ కాలనీ రోడ్డులో మురికి నీరు పేరుకుపోయింది. రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షంతో వివిధ కాలనీల నుండి వచ్చే మురికి నీరు ఇక్కడ రోడ్డుపై నిలువడంతో కాలనీవాసులు రాకపోకలకు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీ సమీపంలో గల కల్వర్టు మీదుగా మురికి నీరు ప్రవహిస్తూ నీరు నిల్చిపోతున్నందున కాలనీ విడిచి ఎటు వెళ్లాలన్నా చెప్పులు చేతపట్టుకోక తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ కాలనీ వాసుల ఇబ్బందులను ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడం లేదని స్థానిక బీఆర్ఎస్ నాయకుడు కలెగూర రాజకుమార్ విమర్శించారు. రోడ్డుపై పేరుకుపోయిన మురికి నీటిని కాలనీవాసులతో కలిసి పరిశీలించిన ఆయన వివిధ కాలనీలకు చెందిన మురికి నీరు ఇక్కడ నిల్చిపోతోందని, దీంతో కాలనీవాసులు అనారోగ్యాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. మురికి నీరు నిలువకుండా చర్యలు తీసుకోవాలని మండల పరిషత్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడం బాధాకరమని తెలిపారు. సర్పంచ్ పదవీ కాలం పూర్తి కావడంతో గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఎంపీటీసీ చేకూర్తి సరోజన సత్యనారాయణరెడ్డి గడిచిన ఐదు సంవత్సరాల్లో కనీసం ఐదు నిమిషాలు కూడా సమస్యల పట్ల స్పందించకపోవడం బాధాకరమని తెలిపారు. ఎగువ నుండి వచ్చే మురికి నీరు నివాసాల్లోకి చేరడంతో పాటు సమీపంలో గల వ్యవసాయ భూముల్లో నిలిచిపోవడంతో ఇటు పంటలకు అటు నివాస ప్రాంతానికి ఇబ్బంది ఏర్పడుతున్నందున అధికారులు వెంటనే స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు.

వేతనాలు రాక..వెతలు తీరక..!

- నాలుగు నెలల నుంచి నిలిచిపోయిన జీతం
- అవస్థలు పడుతున్న పంచాయతీ పారిశుధ్య కార్మికులు
- కుటుంబ పోషణ కోసం అప్పులు చేస్తున్న వైనం
- ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి

పంచాయతీలను పరిశుభ్రంగా ఉంచుతున్న పారిశుధ్య కార్మికులు పస్తులు ఉండాల్సిన పరిస్థితి వచ్చింది. నాలుగు నెలలుగా జీతాలు రాకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారుతోంది. చేసిన పనికి వేతనం రాకపోవడం.. ఇతర పనులకు వెళ్లలేని పరిస్థితి ఉండటంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం పంచాయతీలకు ప్రతి నెల అందించాల్సిన నిధులను విడుదల చేయడంలో జాప్యం చేయడం మూలంగా ఆ ప్రభావం పేద కార్మికులపై పడుతోంది. జీతం రాకపోవడం..రోజువారీ కుటుంబ ఖర్చులకు డబ్బులు లేకపోవడంతో గత్యంతరం లేక అప్పులు చేయాల్సి వస్తోందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెలల పాటు బకాయిలు చెల్లించని కారణంగా కొన్ని చోట్ల కిరాణ సరుకులు కూడా ఇవ్వడం లేదని వాపోతున్నారు. ప్రభుత్వం, ఉన్నతాధికారులు దృష్టిసారించి తమకు వేతనాలు సకాలంలో అందించాలని కోరుతున్నారు.



రోడ్లను శుభ్రం చేస్తున్న కార్మికుడు

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

పల్లెలను నింతరం పరిశుభ్రంగా ఉంచడంతో పాటు వివిధ రకాల పనులను చేపడుతున్న పంచాయతీ కార్మికుల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతోంది. తక్కువ వేతనం..పని ఎక్కువ ఉన్నా గత్యంతరం లేక..కుటుంబ పోషణ కోసం కార్మికులుగా మారి రోజువారీగా గ్రామాలను శుభ్ర పని చేపడుతున్నారు. ఉమ్మడి జిల్లాలో 1509 గ్రామ పంచాయతీలు ఉండగా సుమారు వెయ్యి వరకు వాటి అనుబంధ గ్రామాలున్నాయి. ఒక్కో పంచాయతీకి జనాభాను బట్టి ఇద్దరి నుంచి నలుగురు పారిశుధ్య కార్మికులను నియమించారు. ఇలా సుమారు ఉమ్మడి జిల్లాలో 6వేల మంది వరకు కార్మికులు విధులు నిర్వర్తిస్తున్నారు. పంచాయతీలకు వచ్చే నిధుల నుంచి వీరికి నెలకు రూ.9500చొప్పున వేతనం అందిస్తున్నారు. దీంతో పంచాయతీ కార్మికులు రోజూ ఉదయం తెల్లవారుజాము నుంచి సాయంత్రం వరకు ఆయా పంచాయతీల పనుల్లోనే నిమగ్నమవుతున్నారు. ఉదయం ఇంటింటి చెత్త సేకరణతో పాటు మురుగుకాల్వలు శుభ్రం చేయడం,రోడ్లు ఊడ్చివేయడంతో పాటు చెత్తను డంపింగ్‌కు యార్డుకు తరలించి అక్కడ తడి, పొడి చెత్తను వేర్వేరు చేయడం వంటివి చేస్తుంటారు. వీటితో పాటు హరితహారం కింద నాటిన మొక్కలకు నీళ్లు పట్టించడం, ప్రభుత్వ పాఠశాలను శుభ్రం చేయడంతో పాటు పంచాయతీకి సంబంధించి అన్ని పనులను వీరే చేపడుతున్నారు. పని ఒత్తిడి అవుతున్నా కుటుంబ పరిస్థితుల నేపథ్యంలో నెట్టుకొస్తున్నారు.

జీతం రాక అవస్థలు..!

ఎవరైనా ఒక ఉద్యోగికి ఒక నెల వేతనం రాకపోతేనే తీవ్ర ఇబ్బందులు ఎదురవుతుంటాయి. పిల్లల ఫీజులతో పాటు రోజువారీ ఇంట్లోకి సరుకులు, ఇతరాత్ర ఖర్చుల కోసం తిప్పలు పడుతుంటారు. అలాంటిది ఈ కార్మికులకు ఏకంగా నాలుగు నెలల నుంచి జీతం జాడలేకుండా పోయింది. పెద్ద పంచాయతీలకు నాలుగు నెలలుగా రాకపోగా.. చిన్న పంచాయతీల పరిస్థితి మరింత దయనీయంగా మారుతోంది. అక్కడ నిధులు కూడా సరిపడా రాకపోవడంతో కార్మికులతో పాటు ట్రాక్టర్ల కిస్తీలు చెల్లించడం, ఇతరాత్ర ఖర్చులకు ఏమాత్రం నిధులు మిగలడం లేదని తెలుస్తోంది. కొన్ని పంచాయతీల్లో ఏకంగా ఆరు నెలల నుంచి వేతనం రావడం లేదని కార్మికులు చెబుతున్నారు.

తాజాగా కార్మికులకు నాలుగు నెలల నుంచి వేతనాలు రాకపోవడంతో కుటుంబ పోషణకు ఆర్థిక ఇబ్బందులు పడాల్సివస్తోంది. గత్యంతరం లేక ఇతరుల వద్ద అప్పులు చేస్తూ నెట్టుకురావాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీలకు సైతం నిధులు రాకపోడంతోనే ఈ సమస్య ఉత్పన్నమవుతున్నట్లు అధికారులు చెబుతున్నారు.



కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న కార్మికులు(ఫైల్)

చాలా ఇబ్బందులు పడాల్సి వస్తోంది : విలాస్, పంచాయతీ కార్మికుడు



ఆరు నెలలుగా వేతనాలు రాకపోవడంతో ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. పంచాయతీలకు నిధులు రాకపోవడంతోనే ఈ సమస్య ఉన్నట్లు చెబుతున్నారు. కానీ మాకు జీతం రాకపోడంతో కుటుంబ పోషణ కష్టంగా మారుతోంది. ప్రభుత్వం, ఉన్నతాధికారులు దృష్టిసారించి వేతనాలు సకాలంలో వచ్చేలా చూడాలి.

ప్రభుత్వం వెంటనే చెల్లించాలి : బొజ్జ ఆశన్న, పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి



గ్రామాల్లో పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్న వారికి నాలుగు నుంచి ఆరు నెలలకు సంబంధించి వేతనాలు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కుటుంబ పోషణ కోసం అప్పులు చేయాల్సి వస్తోంది. ఒక్కొక్కరు సుమారు రూ.25వేల వరకు అప్పు చేశారు. ప్రభుత్వం వీరి సమస్యను తక్షణం గుర్తించి వేతనాలు వెంటనే చెల్లించాలి.

వేతనాలు రాగానే అందజేస్తాం : శ్రీలత, జిల్లా పంచాయతీ అధికారి

ప్రభుత్వం నుంచి పంచాయతీలకు నిధులు రాకపోవడంతోనే వేతనాల చెల్లింపుల్లో జాప్యం జరుగుతోంది. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినాము. అక్కడ్నుంచి నిధులు మంజూరు కాగానే పారిశుధ్య కార్మికులకు వేతనాలు అందించేలా చర్యలు తీసుకుంటాం.

36 సంవత్సరాల విధులకు విరామం

- ఉద్యోగ విరమణ పొందిన పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్
- కళాశాలలో విశిష్ట సేవలకు విరామం
- దంపతులకు సత్కరించి శుభాకాంక్షలు తెలిపి కళాశాల ఉద్యోగులు, విద్యార్థులు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సంజయ్ గాంధీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ పుట్నాల భరద్వాజ పదవీ విరమణ పొందారు. ఆదివారం కళాశాలలో పదవీ విరమణ సన్మానోత్సవ సభ నిర్వహించారు. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్‌కు చెందిన భరద్వాజ 36 సంవత్సరాలుగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో వివిధ హోదాల్లో పనిచేశారు. సాంకేతిక విద్యాశాఖలో అసోసియేట్ లెక్చరర్ ఇన్ సివిల్ ఇంజనీరింగ్‌గా 1988లో ఆదిలాబాద్ కళాశాలలో నియమితులై పలు హోదాల్లో 36 సంవత్సరాలుగా పనిచేశారు. సివిల్ ఇంజనీరింగ్ శాఖాధిపతిగా, ప్రిన్సిపాల్‌గా పదవీ విరమణ చేశారు. కష్టపడేతత్వం, కలుపుగోలుతనం, మృదుస్వభావి అయిన పుట్నాల భరద్వాజ సివిల్ ఇంజనీరింగ్ రంగంలో విద్యార్థులకు నాణ్యమైన బోధన చేయడమే కాకుండా కళాశాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేశారు.



కళాశాలలో చెరగని ముద్ర

పరిశ్రమలతో కళాశాలకు ఎంఓయూ అవగాహన ఒప్పందాలు, హరితహారం, స్వచ్ఛభారత్, పారిశ్రామిక సందర్శన, టెక్నికల్ ఫెస్టివల్, స్పోర్ట్స్ అండ్ గేమ్స్, బోర్డు పరీక్షలు, కౌన్సెలింగ్, ఏఐసిటీఈ, ఐఎస్ఓ గుర్తింపు, ఎన్బీఏ అక్రిడిటేషన్, ఐఆర్జీ వంటి పలు కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని కళాశాలకు, విద్యార్థులకు సేవ చేశారు. జిల్లాస్థాయి ఉత్తమ అధ్యాపకుడిగా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు సైతం అందుకున్నారు. 36 సంవత్సరాలుగా తనదైన శైలిలో విద్యను అభ్యసిస్తూ విద్యార్థులతో మమేకం అవుతూ కళాశాలలో విశిష్ట సేవలందించి చెరగని ముద్ర వేశారు. ఆదివారం కళాశాలలో జరిగిన పదవీ విరమణ సభలో హెచ్ఓడీలు రాజ్‌కుమార్, రాజన్న, మాషయ్య, సుజయ్, జ్యోత్స్నరాణి, అధ్యాపకులు, సిబ్బంది, శ్రేయోభిలాషులు, బంధుమిత్రులు, పూర్వ విద్యార్థులు పాల్గొని భరద్వాజ, వనజ దంపతులను శాలువాతో సన్మానం చేసి, మెమొంటోలు అందజేసి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు.





మంత్రికి తప్పని బురద కష్టాలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రాల్లోని డైట్ కళాశాల ప్రారంభోత్సవానికి వచ్చిన రాష్ట్ర మంత్రి సీతక్కకు బురద కష్టాలు తప్పలేదు. ఇప్పటి వరకు జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజలు మాత్రమే వర్షానికి వచ్చే బురదతో ఇబ్బందులు పడుతుండగా ఆదివారం మంత్రికి కూడా ఆ కష్టం కనిపించింది. మండలంలోని అంకుసాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో నిర్మించిన డైట్ కళాశాల ప్రధాన రహదారికి 100 మీటర్ల లోపలికి కళాశాల ఉండడంతో రాత్రి కురిసిన వర్షానికి పోసిన మట్టి బురద మయంగా మారింది. అయితే మంత్రి వచ్చే సమయానికి అధికారులు ప్రధాన రహదారి నుండి కళాశాల వరకు ఫోర్ వీల్ వాహనాలతో ట్రయల్ చేసి వాహనం వెళ్లే విధంగా తయారు చేశారు. మిగతా అధికారులు బురదలో ఇబ్బందులు పడుతూ వచ్చారు. పరిస్థితి చూసిన కలెక్టర్ రహదారి ఎందుకు నిర్మించలేదని పంచాయతీరాజ్ అధికారులను ప్రశ్నించారు. ఏదేమైనా జిల్లా వాసుల బురద కష్టాలు మంత్రికి కూడా తెలిసినట్టయింది. ఎట్టకేలకు మంత్రి సీతక్క కాన్వాయ్ రోడ్డుపైనే ఉంచి సఫారీ వాహనంలో కళాశాల వద్దకు చేరుకున్నారు.



ఘనంగా పెద్దమ్మతల్లి పూజలు



నవతెలంగాణ-జైపూర్

మండలంలోని కుందారం గ్రామానికి చెందిన ముదిరాజ్ కుటుంబాల వారు పెద్దమ్మతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్షాకాలం ఆరంభంలో పెద్దమ్మతల్లికి పూజలు నిర్వహించడం ముదిరాజ్ కుటుంబాల వారు ఆచారంగా కొనసాగిస్తారు. అదే క్రమంలో ఆదివారం కుందారం గ్రామానికి చెందిన ముదిరాజ్ కుటుంబాల వారు పెద్దమ్మతల్లికి నిండుబోనాలతో శోభాయాత్ర నిర్వహించారు. పాడిపంట, పిల్లాజెల్లా సల్లంగా ఉండాలని కోరుకుంటూ పెద్దమ్మతల్లి ఆయల ప్రాంగణంలో మేకపోతులతో మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా కుల పెద్ద బూతగడ్డ బాలయ్య మాట్లాడుతూ ముదిరాజ్ కుటుంబాల వారు ప్రతి సంవత్సరం పెద్దమ్మతల్లిని కొలుచుకోవడంతో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పంటల సాగు ప్రారంభిస్తామని తెలిపారు. గ్రామంలో గల పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణ చేపట్టాలని, అసంపూర్తిగా ఉన్నటువంటి ఆలయ నిర్మాణానికి దాతలు సహకరించాలని కోరారు.

ఏకగ్రీవంగా అయ్యప్ప సేవా సమితి ఎన్నిక

నవతెలంగాణ-నిర్మల్



అయ్యప్ప సేవా సమితి నూతన కార్యవర్గాన్ని ఆదివారం జిల్లా కేంద్రంలోని నందిగుండం దుర్గాదేవి ఆలయ ప్రాంగణంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు బద్రి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కనపర్తి విగ్నేష్, కోశాధికారి సాయినాథ్, గౌరవ అధ్యక్షులు జాప ప్రకాష్‌ని ఎన్నుకున్నారు. వీరిని సేవా సమితి సభ్యులు శాలువాలతో, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు మేడారం ప్రదీప్, సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆర్థిక సాయం

నవతెలంగాణ-ఖానాపూర్



పూర్వ విద్యార్థులు తమ తోటి పూర్వ విద్యార్థికి ఆర్థిక సాయం చేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. 1999-2000 వరకు యూపీఎస్ బీర్నంది పాఠశాలలో తమతో పాటు చదువుకున్న యాట వనిత భర్త మల్లేష్ గత కొన్ని రోజుల కింద అనారోగ్యంతో మరణించాడు. కాగా వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉండటంతో తోటి మిత్రులు ఆమెకు రూ.10వేలు అందజేశారు. ఇందులో పూర్వ విద్యార్థులు సుధాకర్, సీహెచ్ రాజన్న, సుస్మిత, ఎస్‌కె ఇలియాస్, మల్లేష్, కొండ మహేందర్, ఎం.రమేష్, కల, సవిత, సత్తయ్య, రమేష్, నరేష్, నర్సయ్య, రాకేష్ ఉన్నారు.

రాథోడ్ రమేష్ మరణం పట్ల టీపీటీఎఫ్ సంతాపం

నవతెలంగాణ-ఉట్నూర్

మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ మరణం బాధకరమని, ఆయన మృతి పట్ల ఆదివారం టీపీటీఎఫ్ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. గిరిజన రాజకీయ నాయకుడు, పేదల కోసం నిరంతరం కృషి చేసిన ఆయన మరణం ప్రాంత అభివృద్ధికి తీరని లోటని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ఇవ్వాలని, రాథోడ్ రమేష్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ సంతాప కార్యక్రమంలో ఆత్రం భుజంగరావు, టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, ఆదిలాబాద్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు రామేశ్వర్, మర్సుకోల జ్ఞానేశ్వర్, శ్యాంరావు, జితేందర్, రాజేశ్వర్ (హిందీ), బలరాం, గోపాల్, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాదవ్ వెంకట్ రామ్, గిరిజన లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర శాఖ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా (లైవ్) నాయకులు, బంజారా యువ సేన రాష్ట్ర, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం



నవతెలంగాణ-నార్నూర్

ఏజెన్సీ గ్రామాల్లో ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యమని సీహెచ్‌సీ డాక్టర్ రాంబాబు అన్నారు. డాక్టర్ డే సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడారు. వర్షకాలం నేపథ్యంలో గ్రామపంచాయతీ కార్యదర్శి, ఆశాలు, అంగన్‌వాడీ, ఐకేపీ సిబ్బంది ఇలా అందరి సహకారంతో పారిశుధ్యంపై అవగాహన కల్పిస్తూ, గ్రామాల్లో ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. వర్షకాలంలో గ్రామాల్లో వందశాతం వ్యాక్సినేషన్ పూర్తి చేశామని తెలిపారు. ప్రభుత్వాస్పత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందిస్తున్నామని అన్నారు. ప్రణాళిక ప్రకారం గర్భిణులకు, బాలింతలకు నెల నెల టీకాలు, ఉచిత మందులు పంపిణీ, ప్రభుత్వాస్పత్రిలోనే ప్రసవాలు జరిగేలా గర్భిణులను ప్రోత్సహిస్తున్నామని అన్నారు. అదేవిధంగా ఆస్పత్రిలో వైద్య ఆరోగ్యశాఖ ప్రవేశ పెట్టిన వివిధ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకునేటట్టు అవగాహన కల్పిస్తామన్నారు.

ఉద్యోగ విరమణ పొందిన వారికి సన్మానం



నవతెలంగాణ-నిర్మల్

ఉద్యోగ విరమణ పొందిన అహ్మద్, అబ్బు, అమీర్, హేమలత చీఫ్ రేడియోగ్రాఫర్ జిల్లా హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్స్ మెడికల్ ఎంప్లాయిస్ డిపార్ట్‌మెంట్ ఫోరం జిల్లా అధ్యక్షులు టీఎన్జీవోస్ యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం తమ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టీఎన్‌జీఓ అధ్యక్షులు వెలమల ప్రభాకర్ మాట్లాడారు. మెడికల్ డిపార్ట్‌మెంట్లో ఎన్నో సేవలందించి, కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి, ప్రజా సేవ చేసినటువంటి ఉద్యోగి ఆయన సేవలు మరువలేనివని అభినందించారు. కార్యక్రమంలో డాక్టర్ దేవేందర్‌రెడ్డి, డాక్టర్ అన్వేష్, టీఎన్జీవోస్ కార్యదర్శి కుడాల రవికుమార్, సహ అధ్యక్షులు శ్రీరామ్, శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ మీరా జగదీశ్వర్, ఖానాపూర్ యూనిట్ అధ్యక్షులు ఎర్ర రవీందర్, సంతోష్, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు చారి, జిల్లా కార్యవర్గ సభ్యులు అరుణ్ ధర్మానంద్‌గౌడ్, ఈ సుధాకర్, బి.శ్రీనివాస్, సంపత్ ఫార్మసిస్ట్ వేణు, స్వరూప నర్సయ్య పాల్గొన్నారు.

ఉరేసుకొని యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ-లోకేశ్వరం



ఉరేసుకొని యువకుడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మండలంలోని సేవాలాల్ తండాకు చెందిన పవార్ కృష్ణ(28) మద్యానికి బానిసై అప్పులు చేశాడు. అప్పులు తీర్చలేక ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంట్లో దూలానికి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని భార్య పవార్ అశ్విని ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఏఎస్సై దిగాంబర్ తెలిపారు.

రైతులతో ప్రత్యేక సమావేశం

నవతెలంగాణ-తాంసి

రైతుబంధు పథకంపై సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఉదయం 10 గంటలకు రావాలని, డీసీసీబీ చైర్మెన్ అడ్డి బోజారెడ్డి తాంసి, భీంపూర్ మండలాలకు చెందిన రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సమావేశంలో భాగంగా రైతు భరోసా, రైతుబంధు పథకాలపై రైతుల సలహాలు, సూచనలు తెలియజేయాలని కోరారు. ఈ సమావేశానికి డీసీఓ, ప్రత్యేకాధికారి మోహన్ హాజరవుతారని అన్నారు. ఈ సమావేశానికి రైతులు అధిక సంఖ్యలో పాల్గొని తమ సూచనలు, సలహాలను తెలియజేయాలని కోరారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం ఉండాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

వర్షాకాలం వచ్చిందంటే చాలు ఆస్పత్రులు కిటకిటలాడుతాయి. అటు ప్రయివేటు ఆస్పత్రులకు, ఇటు ప్రభుత్వ రిమ్స్‌కు రోగులు క్యూ కడతారు. గత సంవత్సరం సీజనల్ వ్యాధులతో రిమ్స్‌లోని బెడ్లు నిండిపోయాయి. ఈ నేపథ్యంలో ఈసారి సీజనల్ వ్యాధుల పట్ల ముందస్తుగా చర్యలు చేపడుతున్నట్టు రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ తెలిపారు. డాక్టర్స్‌డే సందర్భంగా సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు.

సీజనల్‌లో ఓపీకి 1600 మంది..

రిమ్స్ ఓపీ విభాగంలో జనరల్‌గా 1000 నుంచి 1200 మంది వరకు రోగులు వస్తుంటారు. వర్షాకాలం సీజనల్ సమయంలో 1400 నుంచి 1600 వరకు రోగులు వస్తుంటారు. ఈ నేపథ్యంలో రిమ్స్‌కు వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా చర్యలు చేపడుతున్నాం. గత సంవత్సరం రోగులు ఒక్కసారిగా రావడంతో బెడ్లు సరిగ్గా సరిపోలేదు. చిన్న పిల్లలు వ్యాధుల బారిన పడటంతో చిల్డ్రన్స్ వార్డు బాధితులతో నిండిపోయింది. ఈ నేపథ్యంలో అలాంటి ఇబ్బందులు కలుగకుండా ఈసారి ముందస్తుగా చర్యలు చేపట్టి అప్రమత్తమైనట్టు తెలిపారు. వర్షాకాలంలో వాతావరణంలో చోటుచేసుకునే మార్పుల ఫలితంగా సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, చికెన్ గున్యా వంటి వ్యాధులతో పాటు జ్వరాలు ప్రబలే అవకాశం అధికంగా ఉంటుంది. డెంగ్యూ, మలేరియా రాకుండా ఉండాలంటే దోమలను నివారించడం చాలా ముఖ్యం.

రిమ్స్‌కు గ్రీన్ ఛాంపియన్ అవార్డు

బయో మెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ సక్రమంగా ఉండటంతో రిమ్స్‌కు గ్రీన్ ఛాంపియన్ అవార్డు దక్కింది. రిమ్స్ చేపడుతన్న పారిశుధ్యం, పచ్చదనం, అంటువ్యాధుల నివారణకు తీసుకుంటున్న చర్యలకు రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి రిమ్స్‌కు గ్రీన్ ఛాంపియన్ అవార్డుకు ఎంపిక చేసింది. కాగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీఎంఈ వాణి చేతుల మీదుగా ఈ అవార్డును అందుకోవడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

• డాక్టర్ తేజస్విని



నవతెలంగాణ-లోకేశ్వరం

పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందని లోకేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ తేజస్విని అన్నారు. డాక్టర్స్‌డే సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడారు. మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సోమవారం నుంచి శనివారం వరకు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు తెరిచి ఉంటుందని, ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు తెరిచి ఉంటుందని ప్రజలు ఆస్పత్రి పని వేళల్లో సందర్శించి, వైద్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వర్షం కాలం నేపథ్యంలో జూన్ నుంచి అక్టోబర్ వరకు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, ఆ సమయంలో బ్యాక్టీరియా, వైరస్‌లు ప్రజలపై ఎక్కువగా ప్రభావం చూపిస్తాయని తెలిపారు. ఈ సమయంలో ప్రజలు వ్యాధుల బారిన పడకుండా కొన్ని జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని అన్నారు. పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. అదేవిధంగా ఇంటి ఆవరణంలో ఉన్నా వాడని పాతకూలర్, కొబ్బరి బోండాలు, పాత బకెట్లు, టైర్లు, ప్లాస్టిక్ డబ్బాలు, రంజన్ మొదలగు వస్తువులలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా వాటి నుంచి నీటిని తొలగించాలని అన్నారు. ఇంటితో పాటు ఇంటి చుట్టూ ప్రక్కల పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని, ఆరోగ్యంగా ఉండాలన్నారు.

వర్షం నీరు నిల్వ ఉండకుండా చూడాలి..

వర్షం నీరు నిల్వ ఉన్న చోట దోమల వ్యాప్తి ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి సమయంలో మురుగు నీరుపై దోమలు గుడ్లు పెట్టడం వల్ల దోమల సంఖ్య పెరుగుందని అన్నారు. మురుగు నీరు నిల్వ ఉన్న చోట ఆయిల్ బాల్స్‌ను, కిరోసిన్‌ను చల్లాలని తెలిపారు. మురుగు కాలువలో మురుగు నిల్వ లేకుండా పూడిక పనులు చేయించాలన్నారు. చేతులను ఎప్పటికప్పుడు శుభ్రంగా కడుక్కోవాలని అన్నారు. తాజా, వేడిగా ఉన్న ఆహార పదార్థాలను తీసుకోవాలన్నారు. దోమలు ఈగలు ఇంట్లోకి రాకుండా దోమ తెరలు ఉపయోగించాలి. జ్వరం, తలనొప్పి ,వాంతులు ఇలాంటి లక్షణాలు ఉన్న వ్యక్తులు వెంటనే వైద్యులను సంప్రదించాలి. సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి రోజు గ్రామాలలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఫ్రైడే డ్రైడే సందర్భంగా గ్రామంలో పంచాయతీ రాజ్ అధికారులు, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు, వైద్య సిబ్బందితో కలిసి పంచాయతీ ఆవరణలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

ఏజెన్సీ ప్రజలకు మెరుగైన వైద్యం



నవతెలంగాణ-ఉట్నూర్

ఏజెన్సీకి కేంద్ర బిందువు అయిన ఉట్నూర్ కేంద్రంగా ఉన్న ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు లక్ష్యంగా వైద్యులు, సిబ్బంది కృషి చేస్తున్నారు. వైద్య సేవల్లో మెరుగైన ఫలితాలు సాధించడం వల్ల ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూర్ ప్రభుత్వ జిల్లా ఆస్పత్రికి నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్ అవార్డు లభించింది. డాక్టర్స్‌డే సందర్భంగా ఉట్నూర్ ప్రభుత్వాస్పత్రిపై నవతెలంగాణతో మాట్లాడారు. సీజనల్ వ్యాధులతో ఏజెన్సీ అంత జ్వరాలతో, ఇతర వ్యాధులతో మంచాన పడి ఉంటారు. ఇక్కడి ప్రజలకు వైద్యం అందించేందుకు అప్పటి సీఎం ఎన్టీఆర్ 24సెప్టెంబర్ 1987లో 30 పడకల ప్రభుత్వాస్పత్రిని ప్రారంభించారు. అప్పుడు కేవలం ఇద్దరు వైద్యులతో ప్రారంభమైన ఆస్పత్రి నేడు 12 మంది ప్రత్యేక వైద్యులతో 50 పడకల ఆస్పత్రిగా అప్ గ్రేడ్ చేసి, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు. 2022వ సంవత్సరంలో ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా జాదవ్ ఉపేందర్ బాధ్యతలు స్వీకరించారు. అప్పటి నుంచి నేటి వరకు యాక్షన్ ప్లాన్‌తో ఆస్పత్రి పలు రకాల సేవలు అందిస్తోంది. గిరిజనులకు అత్యవసర సమయంలో రక్తం ఎక్కించాల్సి వస్తే ఆదిలాబాద్ రిమ్స్‌కు వెళ్లాల్సి వచ్చేది. రోగులు ఇబ్బందులు పడకుండా ఉట్నూర్ ప్రభుత్వాస్పత్రిలో బ్లడ్ బ్యాంక్‌ను ఏర్పాటు చేసి, అత్యవసర సమయంలో బ్లడ్‌ను ఎక్కిస్తున్నారు. అధికారుల సహకారంతో నూతన హంగులతో అన్ని పరికరాలతో ఆపరేషన్ గదిని నిర్మించి, చిన్న పిల్లల విభాగం, ప్రసూతి విభాగం, కిడ్నీ, డయాలసిస్, తెలంగాణా హబ్ లాంటివి బలోపేతం చేశారు. 2022లో కాయకల్ప్ అవార్డు దక్కింది.

జాతీయ నాణ్యత హామీ ప్రమాణాల అవార్డు సొంతం

ఏజెన్సీ ప్రాంతంలో పెద్ద దిక్కు అయిన ఉట్నూర్ ఆస్పత్రికి మరో ఆణిముత్యం చేరువైంది. గతంలో కాయకల్ప్ జాతీయ అవార్డుతో పాటు ఆస్పత్రికి మరో జాతీయ అవార్డు వరించింది. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య బృందాలతో చేపట్టిన సర్వేలో భాగంగా ముస్కాన్ అవార్డు వరించింది. దేశ వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వాస్పత్రిలో చిన్నారులకు ప్రత్యేకంగా అందుతున్న వైద్య సేవలు, పలు రికార్డుల నిర్వహణ, ఓపీడీ, ఐపీడీ, డయాలసిస్, బ్లడ్ బ్యాంక్, ఫార్మసీ, ఐసీయూ, ఆస్పత్రిలో పరిశుభ్రత, రోగులకు అందుతున్న వైద్య సేవలు, చిన్నారులకు, గర్భిణులకు, బాలింతలకు, అప్పుడే పుట్టిన శిశువులకు అందుతున్న సేవలతో పాటు ఇతర విభాగంలో అందుతున్న వైద్య సేవల అనుగుణంగా రాష్ట్రాల పరిధిలో సర్వేలు నిర్వహించిన కేంద్ర ప్రభుత్వ వైద్య బృందం సభ్యులు తెలంగాణ రాష్ట్రంలోని ఉట్నూర్ ప్రభుత్వాస్పత్రిలో ఉత్తమ సేవలు అందించినందుకు జూన్ 28న జాతీయ నాణ్యత హామీ ప్రమాణాల అవార్డు అందుకున్నారు.

సమిష్టి కృషితోనే అవార్డులు

జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జాదవ్ ఉపేందర్

సమిష్టి కృషితోనే ఉట్నూర్ ప్రభుత్వాస్పత్రికి జాతీయ స్థాయిలో గుర్తింపు రావడంతో పాటు పలు అవార్డులు అందుకుంది. డాక్టర్ పేషెంట్ల మధ్య మంచి స్నేహభావం పెరగడంతో ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్యం అందిస్తున్నామన్నారు. కలెక్టర్, ఐటీడీఏ పీఓ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సూచనలు, సలహాలు పాటిస్తూ, ఇక్కడి రోగులకు చికిత్స సేవలను ఎంతో మెరుగుపరిచారు.

రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం గౌరవిస్తోంది

• రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ రేకుల గంగాచరణ్

నవతెలంగాణ-కుభీర్



రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం గౌరవిస్తోందని రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ రేకుల గంగాచరణ్ అన్నారు. ఆదివారం పీఏసీఎస్ కార్యాలయంలో మహాజన సభ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలపై ఎప్పుడు ఏ ప్రభుత్వం నేరుగా అభిప్రాయాలను సేకరించలేదని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పథకంపై నేరుగా రైతుల నుంచి అభిప్రాయాలను సేకరించి, రైతులకు ఏ ప్రభుత్వం ఇవ్వని గౌరవాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని అన్నారు. రైతులు వ్యక్తపరిచిన అభిప్రాయాలను ఎంతమంది రైతులు సపోర్టుగా నిలిచారన్న నివేదికలను అధికారులు నమోదు చేసుకున్నారు. నమోదు చేసిన నివేదికలను ప్రభుత్వ నికిబ్ నివేదికలు పంపించడం జరుగుతుందని, వ్యవసాయ సహకార సంఘం సీఈఓ క్రాంతి కుమార్ తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారులు డీఆర్ ఆడిట్ అధికారి జే.నర్సయ్య, అసిస్టెంట్ రిజిస్టర్ ఎం.జగదీష్, మండల వ్యవసాయ అధికారి వికర్ హైమద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ కందుర్ సంతోష్, డైరెక్టర్లు రైతులు మండల నాయకులతో పాటు రైతులు పాల్గొన్నారు.

జులై 09 కార్మికుల డిమాండ్స్‌డేని జయప్రదం చేయాలి

• సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు



నవతెలంగాణ-నిర్మల్

జూలై 9న జరిగే కార్మికుల డిమాండ్స్‌డేని జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు కార్మికులకు పిలుపునిచ్చారు. ఆదివారం సీఐటీయూ జనరల్ బాడీ సమావేశాన్ని జిల్లా కేంద్రంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేస్తానని చెప్పిందని అన్నారు. కానీ సహజ వనరులైన బొగ్గు బావులను ప్రయివేటీకరణకు పూనుకున్నదని, మోడీ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా జాతీయ కమిటీ పిలుపులో భాగంగా దేశవ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ధర్నా చేసి డిమాండ్స్ డేని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్మికులకు ఈపీఎఫ్ చెల్లించడంలో నిర్లక్ష్యం వహించి, యాజమాన్యాలకు విధించే జరిమానాలను భారీగా తగ్గించారని మండిపడ్డారు. దేశ సహజ వనరులైన బొగ్గు గనులను, దేశ సంపదను అమ్ముతున్నారని విమర్శించారు. అనంతరం శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్‌గా బి.లలితను, 9 మంది కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మన సురేష్, జిల్లా అధ్యక్షులు గంగామణి, ఉపాధ్యక్షులు ఎస్‌కే. దాదేమియా, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ బి.లలిత, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా కోశాధికారి శైలేజా, ఉపాధ్యక్షులు ప్రసాద, ఆశ వర్కర్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఇంద్రమాల, సరిత, జిల్లా సహాయ కార్యదర్శి కమల, మధ్యాహ్న భోజనం జిల్లా కార్యదర్శి కే.రాధ, ఉపాధ్యక్షులు లక్ష్మి పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో 24గంటలు వైద్య సేవలు

• డా. బాదావత్ శ్రీకాంత్, మెడికల్ ఆఫీసర్



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24గంటల పాటు వైద్య సేవలు అందిస్తున్నామని మెడికల్ ఆఫీసర్ డా.బాదావత్ శ్రీకాంత్ అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. మారుమూల ఆదివాసీ గ్రామాలకు 102 వాహనం ద్వారా ప్రసూతి కేసులను ఆస్పత్రి వరకు చెరవేస్తున్నారు. ప్రసూతి మహిళలకు 24 గంటలు అందుబాటులో ఉండి సేవలను అందిస్తున్నారు. ప్రజలు వర్షాకాలంలో అంటు వ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. తాగే నీటిని కాచి చల్లార్చిన తర్వాత తాగాలని అన్నారు. దోమలు కుట్టకుండా దోమ తెరలను వాడాలన్నారు. పీహెచ్‌సీ సేవలను గుర్తించిన కేంద్రం నాణ్యత ప్రమాణాల కమిటీ ధృవీకరించిందన్నారు. ఏజెన్సీలోని మహిళలు, బాలికలు అత్యధికంగా రక్త హీనతతో బాధపడుతున్నారని, వారు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు.

ఇంద్రవెల్లిలో మెరుగైన దంత వైద్య సేవలు



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

మండల కేంద్రంలో మెయిన్ రోడ్డు వద్ద ఉన్న బాలాజీ హాస్పటల్ జనరల్ సేవలతో పాటు డెంటల్ సేవలను అందిస్తున్నారు. వైద్య దంపతులు డా.సందీప్ రాథోడ్, డా.నీతల్ రాథోడ్‌లు. మారుమూల గ్రామాల ప్రజలకు తక్కువ ఫీజుతో మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, ఆర్థరైటిస్, డయేరియాతో పాటు డెంటల్ సేవలను సైతం అందజేస్తున్నారు. దంత సమస్యలు ఉన్నవారికి జిల్లా కేంద్రం వరకు వెళ్లకుండా, స్థానికంగానే సర్జరీతో పాటు అవసరమైన పేషెంట్‌లకు ఆపరేషన్ లేకుండా మందుల ద్వారానే చికిత్స చేయడం జరుగుతుందన్నారు.

రాథోడ్ రమేష్ సేవలు మరువలేనివి

• అంతిమ యాత్రలో ఉమ్మడి మండలం నుంచి ఆయా సంఘాల నాయకులు

నవతెలంగాణ-నార్నూర్

రాథోడ్ రమేష్ మండలం నుంచి జెడ్పీటీసీగా గెలిచి ఎమ్మెల్యేగా, జెడ్పీ చైర్మెన్‌గా, ఎంపీగా జిల్లా ప్రజలకు అందించిన సేవలు మరువలేనివని దళిత హక్కుల సాధన సమితి జిల్లా నాయకులు జాదవ్ శేఖర్, జిల్లా నాయకులు అనిల్ మోటేరావ్, సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బానోత్ గజానంద్ నాయక్ అన్నారు. ఆదివారం ఉట్నూర్ ఎక్స్‌రోడ్‌లో నిర్వహించిన అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నార్నూర్ మండలంలో జన్మించి, రాష్ట్ర, జాతీయ రాజకీయాల్లో గుర్తింపు పొందారని అన్నారు. మండలానికి అయన గర్వకారణం అన్నారు. బంజారా సమాజంలో అయన లేని లోటు పూడ్చలేనిదని, అయన స్థానాన్ని ఎవరు భర్తీ చేయలేరని అన్నారు. అయన ఆత్మకు శాంతి కలగాలని కోరారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అంతిమ యాత్రలో వారితో పాటు ఉమ్మడి మండలం నుంచి వివిధ పార్టీ నాయకులు, ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కుమురంభీం ఆసిఫాబాద్
సోమవారం | జులై 01, 2024 | www.navatelangana.com

లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-రెబ్బెన



లయన్స్ క్లబ్ ఆఫ్ గోలేటి స్పోర్ట్స్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పిండి సదానందం, కార్యదర్శిగా మారిన చందర్, కోశాధికారిగా అన్నం రమేష్, డైరెక్టర్స్‌గా వంగా మహేందర్, కలకోట్ల భాస్కర్ ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ రెక్కల నారాయణరెడ్డి ప్రకటించారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను సత్కరించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకొనబడిన క్లబ్ అధ్యక్షులు పిండి సదానందం మాట్లాడుతూ క్లబ్ సభ్యుల సహకారంతో గోలేటి పరిసర ప్రాంతాలలో క్లబ్ సేవలను విస్తరిస్తానని తెలిపారు. కార్యక్రమంలో రీజన్ చైర్‌పర్సన్ అరకిల్ల రాజయ్య, జోన్ చైర్‌పర్సన్ వెంకటేశం, ఉజ్వల్ బెహరా పాల్గొన్నారు.

ఎంపీపీ, జెడ్పీటీసీకి సన్మానం

నవతెలంగాణ-వాంకిడి



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ ముండె విమలాబాయి, జడ్పీటీసీ అజయ్‌కుమార్ కార్యాలయంలో పదవికాలం ముగియడంతో ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యురాలు కోవ లక్ష్మి, జడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణారావు ఘనంగా సన్మానించారు. ఎళ్లవేళల ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, కష్టకాలంలో అందుబాటులో ఉంటూ పార్టీ నియమ నిబంధనలు పాటిస్తూ, తనదైన శైలిలో వ్యవహరిస్తూ పార్టీని కాపాడుతూ వస్తున్నారన్నారు. అటు రాజకీయ రంగంలో ఇటు వైద్యరంగంలో పేద ప్రజలకు అనేక సేవలందించాలన్నారు. భవిష్యత్తులో కూడా ఉన్నత పదవులు చేపట్టి ప్రజాక్షేత్రంలో మరిన్ని సేవలు చేయాలని కోరారు.

తునికాకు బోనస్ చెల్లించాలి



నవతెలంగాణ-కాగజ్‌నగర్

పెండింగ్‌లో ఉన్న తునికాకు బోనస్‌ను కూలీలకు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆదివారం కాగజ్‌నగర్‌కు వచ్చిన జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సీతక్కకు సీపీఐ(ఎం) నాయకులు వినతిపత్రం ఇచ్చారు. జిల్లాలో ప్రతీ సీజన్‌లో తునికాకు సేకరణ ద్వారా 30 వేల మంది ఉపాధి పొందుతున్నారని, వీరికి కట్ట డబ్బులతో పాటు బోనస్ కూడా చెల్లించాల్సి ఉన్నా గత బీఆర్ఎస్ ప్రభుత్వం చెల్లించలేదని పార్టీ జిల్లా కార్యదర్శి కూశన రాజన్న మంత్రికి వివరించారు. 2016 నుండి 2021 వరకు 6,300 మంది కూలీలకు ఇంకా బోనస్ చెల్లించాల్సి ఉందని, 2022, 2023 సంవత్సరాలకు సంబంధించి మొత్తం కూలీలకు బోనస్ డబ్బులు రావాల్సి ఉందని వివరించారు. దీనికి స్పందించిన మంత్రి సీతక్క ఫారెస్ట్ చీఫ్ కన్జర్వేటర్‌ను వెంటనే బోనస్ చెలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో పార్టీ నాయకులు కోట శ్రీనివాస్, ముంజం ఆనంద్‌కుమార్, అంగల శ్రీనివాస్ ఉన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో..

కాగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లాలో సాంకేతిక విద్యాసంస్థలు ఏర్పాటు చేయాలని కోరుతూ మంత్రికి వినతిపత్రం అందించారు. జిల్లాలో సంక్షేమ వసతిగృహాలకు స్వంత భవనాలు నిర్మించాలని, ఉపాధ్యాయుల కొరత నివారించాలని, డీఎస్సీ ప్రక్రియ పూర్తయ్యేంత వరకు విద్యావాలంటీర్లను నియమించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వసాకె సాయికుమార్, చాపిలె సాయికృష్ణ పాల్గొన్నారు.

మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో..

తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మంత్రి సీతక్కకు వినతిపత్రం ఇచ్చారు. మున్సిపల్‌లో పని చేస్తున్న కార్మికులకు బకాయి ఉన్న పీఎఫ్ సుమారు రూ. 2 కోట్లను కార్మికుల ఖాతాలో జమ చేయాలని, ఎన్ఎంఆర్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న మూడు నెలల వేతనాలు, కాంట్రాక్టు పారిశుద్ధ్య కార్మికులకు రెండు నెలల వేతనాలను చెల్లించాలని, ప్రతీ నెలా సక్రమంగా జీతాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలనే తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు జి.సంజీవ్, మల్లేష్, రమేష్, కార్మికులు పాల్గొన్నారు.

జిల్లా ప్రధాన ఆస్పత్రిలో వైద్యులను నియమించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు దినకర్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా ప్రధాన ఆస్పత్రిలో వైద్యులను నియమించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు దుర్గం దినకర్ అన్నారు. జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రి సీతక్కకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ప్రధాన ఆస్పత్రిలో వైద్యులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి జిల్లా కేంద్రానికి వచ్చే ప్రజలకు వైద్య సేవలు లేక నిరాశ మిగులుతుందన్నారు. డయాగ్నస్టిక్ సెంటర్‌లో అన్ని రకాల పరికరాలు ఉన్నప్పటికీ వాటికి సంబంధించిన టెక్నీషియన్స్ లేకపోవడంతో అవి నిరుపయోగంగా మారాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు స్పందించి వైద్య అధికారులను నియమించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు రాజేందర్ పాల్గొన్నారు.

నూతన సెక్యూరిటీ గార్డ్స్ నియామకాలు ఆపాలి



నవతెలంగాణ-రెబ్బెన

కొత్తగా సెక్యూరిటీ గార్డ్స్ నియామకాలను ఆపాలని, లేని పక్షంలో ఆందోళనలు చేపడుతామని ప్రయివేట్ సెక్యూరిటీ గార్డ్స్ సంఘం అధ్యక్షుడు మేకల జాక్సన్ అన్నారు. ఆదివారం సంఘ సమావేశాన్ని నిర్వహించి పలు అంశాలపై చర్చించారు. గతంలో ఉన్న124 పోస్టులను తగ్గించి 118 చేశారన్నారు. 164కు పైగా ఉన్న సెక్యూరిటీ గార్డ్స్‌కు నెలలో 20 రోజులు కూడా మాస్టర్ దొరకడం లేదని, చాలీచాలని వేతనంతో కుటుంబం పోషణ భారంగా మారుతుందన్నారు. ఇదే క్రమంలో కొత్త రిక్రూట్మెంట్ చేపట్టాలని చూస్తున్నారని దాన్ని వెంటనే ఆపివేయాలని డిమాండ్ చేశారు. పని స్థలాలలో కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. లేని పక్షంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ బి.రాజశేఖర్ యూసుఫ్, నరేష్, దామోదర్, మోహన్, సిహెచ్ శంకర్ పాల్గొన్నారు.

అద్దె వాహనాల కోసం దరఖాస్తులు

నవతెలంగాణ-రెబ్బెన

బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రి, మాదారం, గోలేటి డిస్పెన్సరీలలో యూనిట్ రేట్ సిస్టం ప్రకారం అద్దె ప్రాతిపదికన 5 సంవత్సరాల పాటు వినియోగించుకునేందుకు 3 ఏసీ అంబులెన్స్ కోసం దరఖాస్తులు చేసుకోవాలని సింగరేణి యాజమాన్యం పేర్కొంది. సింగరేణి ప్రాజెక్టుల కోసం భూ నిర్వాసితుల కుటుంబాలకు మొదటి ప్రాధాన్యత ఉంటుందన్నారు. దరఖాస్తులు జులై 17లోపు పర్చేస్ డిపార్ట్‌మెంట్‌లో సమర్పించాలన్నారు.

కొత్తగా పోడు సాగు చేయొద్దు

- రాష్ట్ర మంత్రి సీతక్క

నవతెలంగాణ-ఆసిఫాబాద్

గిరిజన రైతులు కొత్తగా భూములను పోడుసాగు చేయవద్దని రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ(సీతక్క) అన్నారు. జిల్లా కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల, రూ.నాలుగు కోట్ల వ్యయంతో నిర్మించిన డైట్ కళాశాలను కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు, డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్‌లతో ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం సాగులో ఉన్న భూముల జోలికి అటవీ అధికారులు రాకుండా వారికి ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. అదే సందర్భంలో కొత్తగా అటవీ భూములు సాగు చేయకూడదన్నారు. అలా చేసినట్లయితే ఇప్పటి వరకు సాగు చేసుకుంటున్న భూములకు కూడా ఇబ్బంది ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. అడవులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుందన్నారు. తాను గతంలో ప్రతిపక్షంలో ఉండగా రైతులకు ఏదైతే చెప్పానో ప్రస్తుతం కూడా అదే విషయం చెబుతున్నట్లు వివరించారు. గిరిజన రైతులు సహకరించాలని కోరారు. డైట్ కళాశాలలో ప్రస్తుత విద్యా సంవత్సరం తరగతుల ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. దీనికోసం జులై 7న ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ప్రత్యేకమైన సమీక్ష ఉంటుందని తెలిపారు. ప్రస్తుత విద్యా సంవత్సరం డైట్ కళాశాల ప్రారంభోత్సవంపై సమీక్షలో చర్చించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. అంతకు ముందు కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అధికారులతో మాట్లాడుతూ డైట్ కళాశాలకు మెయిన్ రోడ్డు నుండి రావడానికి అవసరమైన రహదారి వెంటనే నిర్మించాలని సూచించారు. అధికారులు సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ నాగేశ్వరరావు, ఎంపీపీ మల్లికార్జున్, కాంగ్రెస్ నాయకులు ఆత్రం సుగుణ, నియోజకవర్గ ఇన్‌చార్జి శ్యాం నాయక్, జిల్లా విద్యాధికారి అశోక్, జిల్లా పరీక్షల సహాయ సంచాలకుడు ఉదయ బాబు, జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి సీతక్క, అధికారులు, ప్రజాప్రతినిధులు

అంకితభావంతో అభివృద్ధి చేసుకుందాం

- జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సీతక్క
- సిర్పూరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభం



నల్లా ఆన్ చేసి నీటిని విడుదల చేస్తున్న మంత్రి, ఎమ్మెల్యే

నవతెలంగాణ-కాగజ్‌నగర్

రాజకీయాలను పక్కన పెట్టి జిల్లాను అన్ని రంగాలలో అంకితభావంతో అభివృద్ధి చేసుకుందామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. ఆదివారం జిల్లాలోని సిర్పూరు నియోజకవర్గంలో ఆమె సుడిగాలి పర్యటన చేపట్టి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమాలకు జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, అదనపు కలెక్టర్లు దీపక్‌తివారి, దాసరి వేణు, జెడ్పీ ఇన్‌ఛార్జి చైర్మన్ కోనేరు కృష్ణారావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కాగజ్‌నగర్‌లోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. అధికారంలో లేని సమయంలో కూడా తాను ఈ ప్రాంతంలో పర్యటించి నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేశానన్నారు. ఇపుడు ప్రజల ఆశీర్వాదంలో అధికారంలోకి వచ్చామని, ఈ అధికారాన్ని ప్రజల సమస్యల పరిష్కారానికి ఉపయోగిస్తానని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకుపోయి అమలు చేసే బాధ్యత అధికారులపై ఉందన్నారు. అభివృద్ధి పనులు కూడా సక్రమంగా నిర్వహించేలా అధికారయంత్రాంగానికి పూర్తి స్వేచ్ఛనిచ్చినట్లు తెలిపారు. అధికారుల బదిలీలలో కూడా రాజకీయ జోక్యం ఉండదని అన్నారు. ప్రస్తుతం నూతనంగా ఎన్నికైన కాగజ్‌నగర్ మార్కెట్ కమిటీ కార్యవర్గం రైతుల సంక్షేమం కోసం పాటుపడాలని సూచించారు. ఈ ప్రాంతంలో పోడు భూముల సమస్య అధికంగా ఉందని, ఈ సమస్యను పరిష్కరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతోందన్నారు. ఇదివరకే సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలిచ్చే దిశగా చర్యలు తీసుకుంటామని, కొత్తగా పోడు వ్యవసాయం చేపట్టరాదని సూచించారు.

ములుగు రీతిలో అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి : డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు

అనంతరం సిర్పూరు ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు మాట్లాడుతూ మంత్రి సీతక్క ప్రాతినిధ్యం వహిస్తున్న ములుగు నియోజకవర్గాన్ని ఇటీవల తాను సందర్శించానని, ఆ నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందన్నారు. అలాగే మా నియోజకవర్గానికి కూడా అధిక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. పోడు రైతులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రాణహితపై ప్రాజెక్టును నిర్మించి ఈ ప్రాంత రైతులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్‌రావు, సిర్పూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి రావి శ్రీనివాస్, ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులు ప్రారంభం

కాగజ్‌నగర్‌లో ఆదర్శనగర్, కాపువాడ, మండలంలోని ఈజ్‌గాం నజ్రుల్‌నగర్-12లలో ఒక్కొక్కటి రూ. 20 లక్షలతో నిర్మించిన ఆయుష్మాన్ ఆరోగ్య ఉప కేంద్రాలను మంత్రి సీతక్క కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, అదనపు కలెక్టర్లు దీపక్‌తివారి, దాసరి వేణు, ఎమ్మెల్యే హరీష్‌బాబు, జడ్పీ ఇన్‌ఛార్జి చైర్మన్ కోనేరు కృష్ణారావులతో కలిసి ప్రారంభించారు. అదేవిధంగా కాగజ్‌నగర్‌లో రూ.44 కోట్లతో చేపట్టిన మిషన్ భగీరథ (అర్బన్) పథకాన్ని ప్రారంభించి మంచినీటిని విడుదల చేశారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా మంత్రి సూచించారు.

మంత్రి పర్యటనలో ఫ్లెక్సీల లొల్లి

- పర్యటనను బహిష్కరించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా పర్యటనలో భాగంగా ఆదివారం ఆసిఫాబాద్ నియోజకవర్గానికి వచ్చిన మంత్రి కార్యక్రమంలో ఫ్లెక్సీల లొల్లి కొనసాగింది. రెబ్బెన మండల కేంద్రంలోని పల్లె దవఖాన ప్రారంభోత్సవంలో భాగంగా ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి అక్కడికి చేరుకోగా అక్కడ ఉన్న ఫ్లెక్సీలన్ని కాంగ్రెస్ పార్టీకి చెందినవి కావడంతో ఇది పార్టీ కార్యక్రమమా లేదా ప్రభుత్వ కార్యక్రమమా..? అని జిల్లా వైద్యాధికారి తుకారం బట్‌తో పాటు ఇతర అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు కనీసం ప్రోటోకాల్ పాటించడం లేదని ఇది సరైన విధానం కాదన్నారు. పార్టీ కార్యక్రమానికి తనను పిలవడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేసి కార్యక్రమాన్ని బహిష్కరించి తిరిగి జిల్లా కేంద్రానికి చేరుకున్నారు. జిల్లా కేంద్రంలో డైట్ కళాశాల ప్రారంభోత్సవంలో కూడా ఎమ్మెల్యే పాల్గొనలేదు.



డీఎంహెచ్ఓను నిలదీస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

భవనం ఒకటి...ప్రారంభోత్సవాలు రెండు

- ముందు ఎమ్మెల్యే... తర్వాత జడ్పీ చైర్మన్
- పీహెచ్‌సీ భవన ప్రారంభోత్సవంలో ఆసక్తికర ఘటన



భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు

నవతెలంగాణ-దహెగాం

మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం ప్రారంభోత్సవం ఆదివారం జరుగగా ఒకే భవనాన్ని ఇద్దరు నేతలు వేర్వేరుగా రెండుసార్లు ప్రారంభించడం ఆసక్తికరంగా మారింది. మండల కేంద్రంలో ఆస్పత్రి భవనం శిథిలావస్థకు చేరగా సుమారు రూ.1.56 కోట్లతో నూతన భవనం నిర్మించారు. కాగా ఈ భవనాన్ని ఆదివారం మధ్యహ్నాం 3లకు ఇన్‌చార్జి మంత్రి సీతక్క ప్రారంభించాల్సి ఉండగా అనివార్య కారణాల రీత్యా మంత్రి పర్యటన మండలంలో వాయిదా పడింది. దీంతో ముందుగా ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు వచ్చి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం మధ్యాహ్నం సమయంలో జడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణ సైతం భవనాన్ని ప్రారంభిచడంతో అసలు ఏం జరుగుతోందని స్థానికులు చర్చలు ప్రారంభించారు. సంబంధిత అధికారుల సమన్వయ లోపమా..? లేక ఇద్దరు నాయకులు వేర్వేరు పార్టీలకు చెందిన వారు కావడం వల్ల ఇలా చేశారా..? అని చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా వచ్చిన ఇద్దరు నాయకులు సైతం ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఇదిలా ఉంటే ఈ విషయంపై అధికారులకు ఎమ్మెల్యే, అధికార పార్టీ నుంచి ఒత్తిడి వస్తుందేమోనని గుబులు పట్టుకుంది. ఈ ఘటనతో అధికారులతో పాటు ప్రజల్లో తీవ్ర చర్చాలు జరిగాయి. తమ ఉనికి కోసం రెండు పార్టీలకు ప్రజాప్రతినిధులు ఇలా ఒకే భవనాన్ని రెండు సార్లు ప్రారంభించడం పట్ల జనాలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ కంభగొని సులోచన, జడ్పీటీసీ శ్రీరామరావు, ఎంపీటీసీ జయలక్ష్మి, డిప్యూటీ డీఎంహెచ్ఓ సీతారాం, వైద్యులు క్రాంతి, అశ్విని, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



రెండవ సారి భవనాన్ని ప్రారంభిస్తున్న జడ్పీ చైర్మెన్ కోనేరు కృష్ణ

మంత్రికి వినతుల వెల్లువ



నవతెలంగాణ-కాగజ్‌నగర్

సిర్పూరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమాలలో పాల్గొనేందుకు కాగజ్‌నగర్‌కు వచ్చిన జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సీతక్కకు పలువురు వినతిపత్రాలు ఇచ్చారు. టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో మంత్రిని కలిసి వినతిపత్రం అందించారు. దశాబ్దకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్లు, బదిలీల ప్రక్రియ పూర్తి చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. 317 జీఓ ద్వారా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులను డీఎస్సీ నియామకాలకు ముందే వారివారి స్వంత జిల్లాలకు పంపించాలని, పెండింగ్‌లో ఉన్న ఆశ్రమ పాఠశాలల్లో బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను పూర్తి చేయాలనే డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు వి శాంతికుమారి మంత్రికి అందించారు. పీఆర్‌టీయూ టీఎస్ ఆధ్వర్యంలో బెంగాలీ మీడియంలో ఉద్యోగ నియామకాలు చేపట్టాలని మంత్రి సీతక్కకు వినతిపత్రం ఇచ్చారు. 20 ఏండ్లుగా బెంగాలీ మీడియం బోధించే ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టకపోవడంతో బెంగాలీ విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతోందని పేర్కొన్నారు. సమగ్ర శిక్షలో, ఐటీడీఏలో పని చేసే సిబ్బందికి మినిమం టైం స్కేలు ప్రకటించాలని, 317 జీఓ ద్వారా ఇతర జిల్లాల నుండి ఈ జిల్లాకు వచ్చిన 600 మంది ఉపాధ్యాయులను వారివారి స్వంత జిల్లాలకు పంపించాలనే తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని పీఆర్‌టీయూటీఎస్ జిల్లా అధ్యక్షులు ఏటుకూరి శ్రీనివాస్‌రావు, నాయకులు రతన్‌గైన్, జి.రవిశంకర్‌లు అందించారు. జిల్లాలో సాంకేతిక విద్యాసంస్థలను ఏర్పాటు చేయాలని కోరుతూ నిరుద్యోగ జేఏసీ జిల్లా కన్వీనర్ పొన్న రమేష్, నాయకులు ఎన్నం శ్రీకాంత్, ముజామిలుద్దీన్ అహ్మద్ మంత్రికి వినతిపత్రం ఇచ్చారు. జిల్లాలో ఐటీఐ, పాలిటెక్నిక్, అగ్రికల్చర్ డిప్లోమా కళాశాలలు లేకపోవడంతో విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని, జిల్లాలోనే వీటి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు.

ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి విరమణ సహజం

- అదనపు ఎస్పీ ప్రభాకర్ రావు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ సహజమని అదనపు ఎస్పీ(అడ్మిన్) ప్రభాకర్ రావు అన్నారు. జిల్లాలో 42 సంవత్సరాలు కానిస్టేబుల్‌గా హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించి ఎస్సైగా పదవీ విరమణ పొందుతున్న రాజబాబును సన్మానించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ సహజమని, అయితే ఉద్యోగంలో ఉన్నప్పుడు చేసిన పనులు గుర్తింపు తీసుకువస్తాయన్నారు. 42 సంవత్సరాలు పోలీస్ శాఖలో సేవలు అందించిన రాజబాబు శేష జీవితం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. కార్యక్రమంలో పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.విజయ శంకర్ రెడ్డి, స్వామి పాల్గొన్నారు.

3న వారసంత వేలం

నవతెలంగాణ-బెజ్జూరు

మండల కేంద్రంలో ప్రతి ఆదివారం నిర్వహించే వారసంత వేలాన్ని ఈనెల 3న నిర్వహించనున్నట్లు గ్రామపంచాయతీ కార్యదర్శి పేదం తుకారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వేలంపాటలో పాల్గొనేవారు రూపాయలు రూ.ఐదువేలు ధరావత్ చెల్లించాలని, వేలంపాట దక్కించుకున్న వారు వెంటనే వేలంపాట నిర్ణయించిన ధరలో సగం డబ్బులు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. మిగతా డబ్బులు అక్టోబర్ నాటికి పూర్తిస్థాయిలో చెల్లించాల్సి ఉంటుందన్నారు. అదేవిధంగా వేలం పాటలో పాల్గొనేవారు గ్రామపంచాయతీ ఇంటి టాక్స్ పూర్తిగా చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని ప్రారంభించిన మంత్రి



నవతెలంగాణ - కాగజ్‌నగర్ రూరల్

మండలంలోని నజ్రూల్ నగర్ విలేజ్ నెంబర్ 12లో రూ.1.50 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని ఆదివారం జిల్లా ఇన్‌చార్జీ మంత్రి సీతక్క ప్రారంభించారు. పల్లె ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండాలనే ఆశయంతో పక్కా భవనాలు నిర్మించడంతో పాటూ వైద్య సిబ్బంది, మందుల కొరత లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి అన్నారు. వైద్యులు, సిబ్బంది తమ విధులను సక్రమంగా నిర్వర్తించి ప్రజలకు సేవలందించాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించే వైద్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. వార్ష కాలం ప్రారంభమైన నేపథ్యంలో ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలన్నారు. ఇందులో జడ్పీ చైర్మెన్ కోనేరు కృష్ణారావు, సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, అదనపు కలెక్టర్ దీపక్ తివారి పాల్గొన్నారు.

నవతెలంగాణ 20
సమగ్ర తెలుగు దినపత్రిక
మంచిర్యాల
సోమవారం | జులై 01, 2024 | www.navatelangana.com

నేడు జిల్లాలో మంత్రి సీతక్క పర్యటన

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

తెలంగాణ రాష్ట్ర పంచాయితి రాజ్, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క నేడు జిల్లాకు రానున్నారు. ఆదివారం ఉట్నూర్ మండల కేంద్రానికి వచ్చిన ఆమె కేబీ కాంప్లెక్స్‌లో బస చేశారు. సోమవారం ఉదయం 9 గంటలకు అక్కడి నుండి బయలుదేరి ఉదయం 9.15కు ఉట్నూర్ మండలంలోని రామలింగంపేట్ నుండి శ్యాంపూర్ నాయక్ తండా వరకు బీటీ రోడ్ పనులను ప్రారంభిస్తారు. అనంతరం 9.30కు అక్కడి నుండి బయలుదేరి ఉదయం 10.30కు మావల చేరుకుంటారు. ఇక్కడి అర్బన్ పార్క్‌లో వన మహోత్సవ కార్యక్రమంలో మొక్కలు నాటుతారు. అక్కడి నుంచి 10.45కు కలెక్టర్ సమావేశ మందిరానికి చేరుకుని ఉదయం 10.55కు దివ్యాంగులకు 3 మోటరైజ్డ్ వెహికిల్స్ మరో 3 బ్యాటరీ వీల్ చెయిర్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్నారు. అనంతరం ఉదయం 11 నుండి మధ్యాహ్నం 1.30 వరకు జిల్లాలోని వివిధ అంశాలపై అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించనున్నారు. అనంతరం మధ్యాహ్నం 1.30 భోజనం చేసి 2 గంటలకు హైదరాబాద్‌కు తిరుగు పయనమవుతారని అధికారిక ప్రకటనలో పేర్కొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-లక్షెట్టిపేట



పట్టణంలోని రవీంద్ర భారతి హై స్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం స్థానిక ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. 2007-2008 సంవత్సరం పదో తరగతికి చెందివిన విద్యార్థులు కలుసుకున్నారు. పాఠశాలలోని జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఫోటోలు దిగుతూ సందడి చేశారు. నాడు తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. బడి కలిపిన బంధం పేరుతో వాట్సాప్ గ్రూప్‌ను క్రియేట్ చేసుకుని నిత్యం అందరం అందుబాటులో ఉంటున్నామని విద్యార్థులు తెలిపారు.

సహా ఉద్యోగులు ఆధరణ మరువలేనిది



నవతెలంగాణ-జైపూర్

సబ్ ఇంజనీర్‌గా ఎనిమిది సంవత్సరాలు ఈపగా 24 సంవత్సరాల్లో ఉన్నతాధికారులు, సహ ఉద్యోగులు, సిబ్బంది అందించిన సహాయ సహకారాలు మరువలేనని భీమారం ఏఈ కుమారస్వామి అన్నారు. 1992లో సబ్ ఇంజనీర్‌గా విద్యుత్ శాఖలో చేరిన కుమార స్వామి ఆదివారం పదవీ విరమణ పొందిన సందర్భంగా భీమారం డివిజన్ ఉద్యోగులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఏఈని వ్యక్తిగతంగా ప్రతి ఒక్కరు శాలువాలతో సన్మానించడంతో పాటు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మద్దికల్ లైన్‌మెన్ లక్ష్మీనారాయణ, బూర్గుపల్లి లైన్‌మెన్ రమేశ్, భీమారం టౌన్ జూనియర్ లైన్‌మెన్ రమేష్, మద్దికల్ జూనియర్ లైన్‌మెన్ రవి, భూర్గుపల్లి జూనియర్ లైన్ మెన్ వెంకటేశ్, ఎన్ఎమ్మార్ లింగస్వామి, సబ్ స్టేషన్ ఆపరేటర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఛలో రాజ్ భవన్‌ను విజయవంతం చేయండి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

నీట్‌లో జరిగిన అవకతవకలపై విచారణ జరిపించి న్యాయం చేసే వరకు పోరాటం సాగుతుందని, జులై 1న నిర్వహించే ఛలో రాజ్ భవకు పెద్దఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కపిల్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నీట్ విద్యార్థులకు న్యాయం జరిగేంతవరకు విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని పేర్కొన్నారు.

నేటి ప్రజావాణి రద్దు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రాష్ట్ర పంచాయితీ రాజ్, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించనున్నందున ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి రద్దు చేయడం జరిగిందని కలెక్టర్ రాజర్షిషా ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. తదుపరి వారం ప్రజావాణి యధాతథంగా కొనసాగుతుందని పేర్కొన్నారు.

స్వచ్ఛందంగా దుకాణాల బంద్

నవతెలంగాణ-ఖానాపూర్

మాజీ ఎంపీ రమేష్ రాథోడ్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఆదివారం ఖానాపూర్ పట్టణంలో స్వర్ణకారులు స్వచ్ఛందంగా దుకాణాలను మూసివేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రమేష్ రాథోడ్ లాంటి గొప్ప నాయకున్ని ప్రజలు కోల్పోయారని అన్నారు. కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద శనివారం రాత్రి గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. రాత్రి సమయంలో అటుగా వెళ్తున్న స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని రిమ్స్ మార్చురీలో భద్రపరిచి గుర్తు తెలియని మృతదేహం కింద కేసు నమోదు చేసినట్లు టూ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ అశోక్ కుమార్ ఆదివారం తెలిపారు. అయితే ఈ కేసును పోలీసులు ఛేదించారు. సీసీ ఫుటేజ్ ఆధారంగా నిర్మల్ ఆర్టీసీ డిపోకు చెందిన బస్సు రాత్రి 8 గంటల ప్రాంతంలో బయలుదేరి వెళ్ళేటప్పుడు ఆ వ్యక్తిపై నుంచి వెళ్లడంతోనే దుర్మరణం చెందినట్లు నిర్ధారించారు. ఈ మేరకు బస్ డ్రైవర్‌పై ఆదివారం కేసు నమోదు చేసినట్లు సీఐ పేర్కొన్నారు. కాగా మృతి చెందిన వ్యక్తి వివరాలు మాత్రం తెలియరాలేదని తెలిపారు. వృద్ధుడి వయసు సుమారు 50 నుండి 55 మధ్యలో ఉంటుందని, వైలెట్ కలర్ షర్ట్, బ్లాక్ కలర్ ప్యాంటు వేసుకున్నాడన్నారు. మృతదేహాన్ని గుర్తించిన వారు 8712659920, 8712659914 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా బాపురెడ్డి

నవతెలంగాణ-తాండూర్

లయన్స్ క్లబ్ మండల నూతన అధ్యక్షునిగా బొమ్మ బాపురెడ్డి ఎన్నికయ్యారు. ఆదివారం సుమంగళి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన వార్షిక సమావేశంలో పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఇన్స్టాలేషన్ ఆఫీసర్ రెక్కల నారాయణరెడ్డి చేతుల మీదగా ప్రమాణ స్వీకారం చేశారు. తాండూర్ తెలంగాణ లైన్స్ క్లబ్ నూతన సెక్రెటరీగా లయన్ ఠాకూర్ ఉమ్రావ్ సింగ్, ట్రెజరర్ లయన్ మద్దికుంట రామచందర్, ఫాస్ట్ ప్రెసిడెంట్స్ లయన్ సాల్వాజీ మహేందర్ రావు, లయన్ సంగీతరావు, సిరంగి శంకర్. కోడి ప్యాక శ్రీనివాస్, జోన్ చైర్మన్ రౌతు వెంకటేశం, రీజియన్ చైర్మన్ అరికెల రాజయ్య, కట్కుకూరి సత్యనారాయణ, దుద్దిల్ల నారాయణరావు, తిరుపతిరెడ్డి, తాండూర్ తెలంగాణ లైన్స్ క్లబ్ సభ్యులు రామ్ టెంకి శేఖర్, దేవరకొండ రాజన్న, తాటిపాముల సాంబమూర్తి, తాళ్ళపల్లి దిలీప్ గౌడ్, ఎలుక రామచందర్, కేశెట్టి సంతోష్, ఆకుల తిరుపతి బాల ప్రసాద్ పాల్గొన్నారు.

డ్రైనేజీ లీకేజీతో దుర్గంధం



నవతెలంగాణ-తాండూర్

బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సంఘమిత్ర ధ్యాన కేంద్రం వద్ద డ్రైనేజీ లీకేజీ కావడంతో పరిసర ప్రాంత ప్రజలు, సంఘమిత్ర ధ్యాన కేంద్రం సభ్యులు ఇబ్బందులు పడుతున్నారు. సంఘమిత్ర ధ్యాన కేంద్రం వద్ద ఉన్న డ్రైనేజ్ పైప్ లైన్ నుంచి మురుగునీరు ఉబికి వచ్చి దుర్గందాన్ని వెదజల్లడంతోంని స్థానికులు తెలిపారు. ఊబికి వచ్చిన మురికి నీరు బ్రహ్మకుమారి ఆశ్రమం మీదుగా పాత మున్సిపాలిటీ ఆఫీసు వరకు ప్రవహిస్తుండడంతో ఆయా ప్రాంత వాసులు దుర్గందాన్ని భరించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి డ్రైనేజీని మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

సింగరేణి సీఎండీకి ట్రీ మ్యాన్ ఆఫ్ తెలంగాణ అవార్డు

- 6 జిల్లాల్లో 18 వేల మొక్కలు నాటినందుకు గుర్తింపు



నవతెలంగాణ-జైపూర్

సింగరేణి సీఎండీ బలరామ్‌నాయక్‌కు ట్రీ మ్యాన్ ఆఫ్ తెలంగాణ అవార్డు వరించింది.సింగరేణి సంస్థను పర్యావరణ హిత సంస్థగా మార్చడమే కాకుండా అందరిలోనూ పర్యావరణ స్ఫూర్తిని నింపేందుకు స్వయంగా సింగరేణి పరిధిలోని 6 జిల్లాల్లో 18 వేలకు పైగా మొక్కలు నాటి చిట్టడువులు స్థాపించిన సింగరేణి సీఎండీ అవార్డును అందుకున్నారు. శనివారం రాత్రి హైదరాబాద్‌లో నిర్వహించిన గ్రీన్ మ్యాపుల్ ఫౌండేషన్-2024 అవార్డుల ప్రదానోత్సవంలో ఆ సంస్థ ఎండీ ఆశుతోష్ వర్మ, ఎన్టీపీసీ ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ఉన్నతాధికారులు సింగరేణి సీఎండీ బలరామ్‌కు ఈ అవార్డును అందజేశారు. దేశంలో పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న ప్రభుత్వ, ప్రయివేటు రంగ సంస్థలు అందులోని ప్రభావశీల వ్యక్తులకు గ్రీన్ మ్యాపుల్ వారు ప్రతి సంవత్సరం ఇటువంటి ప్రోత్సాహక అవార్డులు అందజేస్తున్నారు. సివిల్ సర్వీసెస్ అధికారిగా ఉన్నత స్థాయిలో తీరిక లేకుండా ఉన్నప్పటికీ పర్యావణ పరిరక్షణ కోసం ఒక్కడే 18 వేల మొక్కలు నాటి మినీ ఫారెస్ట్‌ను సృష్టించడం దేశంలోనే అత్యంత అరుదని ఈ సందర్భంగా వక్తలు కొనియాడారు. బొగ్గు ఉత్పత్తి చేస్తున్న తమ సంస్థ నిబంధనల ప్రకారం పచ్చదనాన్ని కాపాడటంతో పాటు స్వచందంగా పర్యావరణ పరిరక్షణకు అనేక కార్యక్రమాలు చేపడుతుందని, సింగరేణి వ్యాప్తంగా 6 కోట్లకు పైగా మొక్కలు నాటినట్లు సీఎండీ బలరామ్ ఈ సందర్భంగా వెల్లడించారు. సింగరేణి సంస్థ చేస్తున్న పర్యావరణ హిత చర్యలకు గుర్తింపుగా 2021-22 సంవత్సరంలో కార్బన్ న్యూట్రాలిటీ కంపెనీగా సీఎం పీడీఐ గుర్తించిందని తెలిపారు.

గంజాయి నియంత్రణకు చర్యలు చేపట్టాలి



- మంచిర్యాల డీసీపీ భాస్కర్

నవతెలంగాణ-జైపూర్

మండల పరిధిలో నమోదవుతున్న కేసుల వివరాలు అడిగి తెల్సుకున్న మంచిర్యాల డీసీపీ భాస్కర్ గంజాయి నియంత్రణకు చర్యలు చేపట్టాలని సూచించారు. జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లుతో కలిసి ఆదివారం జైపూర్ పోలీస్‌స్టేషన్ సంధర్శించిన ఆయన స్టేషన్ ఆవరణ, పరిసరాలను పరిశీలించారు. అదేవిధంగా స్టేషన్ పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న పోలీసు అధికారుల వివరాలను జైపూర్ ఎస్ఐ శ్రీధర్ వివరించారు. మండల పరిధిలో ఎలాంటి నేరాలు అధికంగా నమోదవతున్నాయని ఎస్ఐని అడిగి తెల్సుకున్నారు. అదేవిదంగా భీమారం పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ సీఐ మోహన్, భీమారం ఎస్ఐ రాములు ఉన్నారు.

మైనింగ్ స్టాఫ్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని సోమగూడెం కమ్యూనిటీ హాల్‌లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మైనింగ్ స్టాఫ్ సబ్ కమిటీ సమావేశం నిర్వహించారు. సభాధ్యక్షుడిగా చొప్పరి శ్రీహరి వ్యవహరించగా ముఖ్య అతిధులుగా ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బియ్యాల వెంకటస్వామి హాజరయ్యారు. కాసిపేట-1వ గని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మైనింగ్ స్టాఫ్ సబ్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా చొప్పరి శ్రీహరి, కార్యదర్శిగా శఘ్యం శంకరయ్య, సహాయ కార్యదర్శిగా జెట్టి ప్రశాంత్, ఏ రిలే ఇన్‌చార్జిగా బల్లెం శ్రీనివాస్, బీ రీలే ఇన్‌చార్జిగా దినేష్, సీ రిలే ఇన్‌చార్జిగా ఉదయ్ మహేందర్, జనరల్ షిఫ్ట్ ఇన్‌చార్జిగా రాజు, వర్క్ మెన్ ఇన్స్‌పెక్టర్‌గా రంజిత్ కుమార్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పిట్ కార్యదర్శి మీనుగు లక్ష్మీనారాయణ, సహాయ కార్యదర్శి రాజేందర్, పార్వతి సురేష్, కమిటీ సభ్యులు లింగయ్య, మహేష్ పాల్గొన్నారు.



రైతులతో సమావేశమైన జిల్లా వ్యవసాయ అధికారి



నవతెలంగాణ-జైపూర్

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు బందు పథకం పొందుతున్న రైతులతో జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ సమావేశమయ్యారు. జైపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రాథమిక వ్యవసాయ సహకర సంఘం సభ్యులతో కలిసి రైతుల అభిప్రాయాలు అడిగి తెల్సుకున్నారు. రైతు బందు పథకం అమలులో మార్పులు, చేర్పులకు సంబంధించి రైతుల నుంచి సలహాలు, సూచనలు సేకరించిన అధికారులు నివేధికలు ప్రభుత్వానికి నివేదించనున్నట్లు తెలిపారు. రైతులతో పాటు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు గుండు తిరుపతి, సభ్యులు పలువురు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మార్క్‌గ్లాడ్సన్, పీఏసీఎస్ ఉపాధ్యక్షుడు సంతోషం చంద్రశేఖర్, ఏఈఓ కొమురయ్య, ఇన్స్‌పెక్టర్ శృతి, సంఘం కార్యదర్శి అర్జున్, రైతులు లక్ష్మీనారాయణ, పాలమాకుల శ్రీనివాస్‌రెడ్డి, లింగారావు, పాలమాకుల లింగారెడ్డి, సంతోష్, జాడీ ఏసయ్య పాల్గొన్నారు.

జోరుగా అక్రమ మొరం తవ్వకాలు

నవతెలంగాణ-కుభీర్

ఆదివారం వచ్చిందంటే చాలు మొరం తవ్వకాల వ్యాపారులకు పండుగే పండుగ. మండల శివారులోని గుట్టల నుండి అక్రమంగా మొరం తవ్వకాలు జరుపుతూ సొమ్ము చేసుకుంటున్నారు. దర్జాగా పట్టపగలు తవ్వకాలు జరుపుతున్న అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారులకు సమాచారం అందించిన మొరం తవ్వకాలను నియంత్రించడంలో విఫలం అవుతున్నారన్న ఆరోపణాలున్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఉన్నత అధికారులు స్పందించి అక్రమా మొరం తవ్వకాలపై నిఘా పెంచాలని మండల వాసులుకోరుతున్నారు.

అక్రమ మొరం తవ్వకాలు జరిపితే కఠిన చర్యలు

అక్రమంగా ఎవరైనా మొరం తవ్వకాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రవీందర్ అన్నారు. ఆదివారం కుభీర్ శివారులో అక్రమంగా మొరం తవ్వకాలు జరుగుతున్నాయన్న సమాచారంతో ఎస్సై సిబ్బందితో దాడి చేశారు. 2 జేబీసీలతో పాటు 3 ట్రాక్టర్లను పట్టుకున్నట్లు తెలిపారు.



డీఎస్ అంత్యక్రియల్లో ఎమ్మెల్యే వివేక్



నవతెలంగాణ-జైపూర్

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డి శ్రీనివాస్ మృతి పార్టీకి రాష్ట్రానికి తీరని లోటని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. ఆదివారం డీఎస్ అంత్యక్రియల్లో ఆయన పాల్గొన్నారు. డీఎస్‌తో ఆయనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసకున్నారు. డీఎస్‌తో కలిసి యూత్ కాంగ్రెస్‌లో పని చేశానని, డీఎస్ కుటుంబానికి తన కుటుంబానికి మధ్య సత్స సంబంధాలు కలిగి ఉన్నట్లు తెలిపారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటులో ఆయన పాత్ర కీలకమని, రాష్ట్ర ఏర్పాటుకు సోనియాగాంధీని డీఎస్ ఒప్పించారని గుర్తు చేశారు. పీసీసీ అధ్యక్షునిగా రెండు పర్యాయాలు పనిచేసిన డీఎస్ రాష్ట్రంలో కాంగ్రెస్‌కి అధికారాన్ని కట్టబెట్టారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టాలని ఆశించిన డీఎస్ తన కుమారుడు అరవింద్‌ను కేంద్ర మంత్రి పదవిలో చూడాలని అనుకున్నారని గుర్తు చేశారు.

ప్రమాదకరంగా సొనాల బైపాస్ రోడ్డు



నవతెలంగాణ-బోథ్

మండలంలోని సొనాల బైపాస్‌కు వెళ్లే రోడ్డు ఇటీవల కురిసిన వర్షానికి తెగిపోయి, ప్రమాదకరంగా మారింది. వాహనదారులు, లారీలు, బస్సులు, వెళ్లలేని స్థితిలో ప్రమాదకరంగా తయారైంది. ఈ రోడ్డు గుండా నిత్యం గుర్రాల తండా, బజార్‌హత్నూర్, ఇచ్చోడకు వాహనాలు, ప్రజలు పంట పొలాలకు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. దీంతో వాహనదారులకు భయంకరమైన గుంతలతో ప్రమాదపుటంచున ప్రయాణిస్తున్నారు. రాత్రి సమయాల్లో ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయించాలని గ్రామస్తులు కోరారు. కొన్ని రోజుల కింద సొనాల గ్రామానికి చెందిన కొన్ని స్వచ్ఛత సేవా కార్యక్రమాల్లో భాగంగా సభ్యులు ప్రమాద హెచ్చరికలు జారీ చేస్తూ, రోడ్డుపై ప్రమాదం జరుగకుండా పెయింటింగ్ వేశారు. గ్రామస్తులు అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోవడంలేదని అన్నారు.

టీయూటీఎఫ్‌లో ఐచ్ఛికాల ఎంపిక ప్రక్రియ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఎన్నో రోజుల నుంచి ఎదురుచూస్తున్న సెకండరీ గ్రేడు ఉపాధ్యాయుల బదిలీల వెబ్ ఆప్షన్స్ ప్రక్రియ శనివారం రాత్రి 11 గంటల నుంచి ప్రారంభమైంది. మధ్యాహ్న 12 గంటల నుంచి 1: 30 నిమిషాల వరకు వెబ్ ఆప్షన్ ప్రక్రియ అంతరాయం కలిగింది. తిరిగి ప్రారంభమైన వెబ్‌ఆప్షన్ ప్రక్రియను తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా సంఘ భవనంలో సెకండరీ గ్రేడు ఉపాధ్యాయులకు ఉచితంగా నమోదు చేసి, ఒక సెట్ వారు ఎంచుకున్న కాపీని అధ్యక్షులు శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో అందజేశారు. రాత్రింబవళ్లు సంఘ సభ్యులకు అందుబాటులో ఉంటున్న సంఘ అధ్యక్ష, కార్యదర్శులను, సభ్యులు అభినందించారు. ఈ వెబ్ ఆప్షన్ ప్రక్రియ ఆదివారం రాత్రి 10 గంటల వరకు సమయం ఉంది. కొందరు సభ్యులు తాము కొన్ని ఆప్షన్ మాత్రమే ఇచ్చి ఫ్రిజ్ చేశామని, ఎడిట్ ఆప్షన్ ఇవ్వాలని అధ్యక్ష, కార్యదర్శులను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు.

అనుమానస్పదంగా వివాహిత ఆత్మహత్య

నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

అనుమానస్పదంగా వివాహిత ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని భీంసరి గ్రామంలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్సై ముజాహిద్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆదిలాబాద్ పట్టణంలోని దుర్గానగర్‌కు చెందిన సరస్వతి(20)కి భీంసరి గ్రామానికి చెందిన లింగాల నరేష్‌తో గతేడాది ప్రేమ వివాహం అయింది. కొన్ని రోజులు బాగున్నారు. ఇదే క్రమంలో నరేష్ పని లేకపోవడంతో తాగుడికి బానిసయ్యాడు. ఈ క్రమంలోనే ఇద్దరి మధ్య గొడవలు జరిగేవి. శనివారం రాత్రి ఇంట్లో ఉరేసుకుంది. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడి చేరుకొని సరస్వతిని రిమ్స్‌కు తరలించారు. అప్పటికే ఆమె మృతి చెందినట్టు వైద్యులు చెప్పారు. వేధింపులు పెరడగంతోనే తన కూతురు ఆత్మహత్యకు పాల్పడిందని తల్లి అరుణ ఆరోపించింది. సరస్వతి అత్త, భర్త, మరిదిపై అనుమానలున్నాయనితల్లి అరుణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

మండలంలోని చాందా(టి) వద్ద బైపాస్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో విజయనగరం జిల్లా వాసి వి.బాలకృష్ణ(36) మృతి చెందినట్టు రూరల్ ఎస్సై ముజాహిద్ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం.. విజయనగరం నుంచి పొట్టకూటి కోసం మహారాష్ట్రలోని కిన్వట్, ఆదిలాబాద్ బొంతలు అమ్ముతూ జీవిస్తున్నాడు. శనివారం రూరల్ మండలంలోని చాందా(టి) బంధువుల ఇంటికి వచ్చాడు. ఆదివారం ఉదయం తిరిగి కిన్వట్ వేళ్లే క్రమం బైపాస్ సూచిక బోర్డుకు ద్విచక్రవాహనం ఢీ కొని పడటంతో తలకు తీవ్ర గాయలై అక్కడిక్కడే మృతి చెందడాని ఎస్సై తెలిపారు. భార్య శారద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడికి పరామర్శ

నవతెలంగాణ-కాసిపేట

కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు సిద్ధం తిరుపతిని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు పరామర్శించారు. తిరుపతి తండ్రి ఇటీవలే మృతి చెందడంతో విషయం తెలుసుకున్న దివాకర్ రావు తిరుపతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం చిత్రాపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.

దేవాపూర్‌లో సీసీ కెమెరాల ఏర్పాటు

నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీలోని కూలీలు నివాసం ఉండే ప్రాంతాల్లో 8 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ కెమెరాలను మందమర్రి సీఐ శశిధర్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో స్వీయ రక్షణ ఉంటుందని, ఎలాంటి నేరం చేయడానికి ఎవరైనా భయపడతారని, నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడుతాయని సీఐ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాపూర్ ఎస్ఐ ఆంజనేయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రైతులు లేకుండానే అభిప్రాయాల సేకరణ

నవతెలంగాణ-నేరడిగొండ

మండల కేంద్రంలో ఆదివారం రైతు భరోసా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రైతులు హజరు కాలేదు. దీంతో పీఏసీఎస్ చైర్మెన్ సాబ్లె కిషోర్ సింగ్‌ను వివరణ కోరగా పేపర్‌లో సమావేశం ఉంటుందని ప్రకటన ఇచ్చామని తెలిపారు. కానీ వ్యవసాయ పనుల దృష్ట్యా రైతులు హాజరు కాలేకపోయారని అన్నారు. రైతు భరోసా కార్యక్రమాన్ని ఖాళీ కుర్చీలతో ముగించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి మోహన్, కలాలి వెంకటరమణ, సీఈఓ నాగభూషణ్, అనుపట్ల సంజీవ్, ఏఈఓ సౌజన్య పాల్గొన్నారు.